తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
WWW.VAARTHA.COM epaper.vaartha.com
: fb.com/vaartha
విజయవాడ
24-10-2022 సోమవారం సంపుటి : 28
సంచిక : 264, పేజీలు : 10+4 వెల : 6.50
PUBLISHED FROM VIJAYAWADA, HYDERABAD, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM


## శుభాకాంక్షలు




**దీపావళి పర్వదినం సందర్భంగా మా పాఠకులు, ప్రకటనకర్తలు, ఏజెంట్లు, శ్రేయోభిలాషులకు శుభాకాంక్షలు**

**-డాక్టర్ గిరీష్ కుమార్ సంఘీ**
'వార్త' చైర్మన్ & మేనేజింగ్ డైరెక్టర్

**నేడు సెలవు**
పండుగ సందర్భంగా సోమవారం 'వార్త' కార్యాలయానికి సెలవు. మంగళవారం సంచిక వెలువడదు. పునర్దర్శనం 26వ తేదీ బుధవారం.

# రేపు పాక్షిక సూర్య గ్రహణం
## తెలుగు రాష్ట్రాల్లో గంటపైగా కనిపించే అవకాశం



**హైదరాబాద్, అక్టోబరు 23, ప్రభాతవార్త:** ఈ నెల 25వ తేదీన అంటే మంగళవారం నాడు సూర్య గ్రహణం సంభవించనుంది. ఈ ఏడాది ఇదే చివరి సూర్యగ్రహణం. భూమికి సూర్యుడికి మధ్య చంద్రుడు వచ్చినపుడు భూమి మీద కొంత భాగానికి కానీ పూర్తిగా కానీ సూర్యుడు కొంతసేపు కనబడకుండా పోవడాన్నే సూర్య గ్రహణం అ ంటారనేది తెలిసిందే. ఇదే భూమికి చంద్రుడికి మధ్య సూర్యుడు వస్తే దీనిని చంద్ర గ్రహణంగా పిలుస్తారు. ఈ ఏడాది ఇది చివరి సూర్య గ్రహణంగా చెప్పాలి. ఈ ఏడాది ఆశ్వయుజ మాసంలో అమావాస్య సోమవారంతో పాటు మంగళవారం కూడా వస్తుండడం విశేషం. సాధారణంగా అమావాస్య రెండు రోజుల పాటు రావడం, అదికూడా దీపావళి పండగ పర్వదినాన రావడం అరుదైనదిగా ఆగమన పండితులు చెబుతున్నారు. అయితే సోమవారం నాటి అమావాస్య నాడు కాకుండా మంగళ వారం నాటి అమావాస్యనాడు సూర్య గ్రహణం ఏర్పడుతోంది. ఈ క్రమంలోనే ఈ ఏడాది దీపావళి పండగ ఒక్క రోజు ముందుగా సోమవారం నాడు జరుపుకుంటుండడం విదితమే. భారతదేశంలో సూర్యాస్తమయ సమయంలో ఈ గ్రహణం కనిపించనుంది. ఇదే సమయంలో యూరప్ సహా పలు దేశాల్లో ఈ గ్రహణం పూర్తిగా కనిపించనుంది. ≫2



### హై ఓల్టేజి మ్యాచ్‌లో
# పాక్‌పై భారత్ గెలుపు
## ఒంటిచేత్తో మ్యాచ్ గెలిపించిన విరాట్‌కోహ్లీ

**మెల్‌బోర్న్:** *నరాలు తెగే ఉత్కంఠతో నువ్వానేనా అనే రీతిన సాగిన మ్యాచ్‌లో చిట్టచివరి బంతితో భారత్ పాకిస్థాన్‌పై విజయం సాధించింది. మెల్‌బోర్న్‌క్రికెట్‌స్టేడియంలో జరిగిన ఈమ్యాచ్‌లో భారత్ నాలుగు వికెట్ల తేడాతో అద్భుత విక్టరీ నమోదుచేసింది. నువ్వానేనా అన్నట్లుసాగినమ్యాచ్‌లో టీమిండియాదే పైచేయిగా నిలిచింది. ముఖ్యంగా మాజీ సారథి విరాట్‌కోహ్లీ సంచలన ఇన్నింగ్స్ ఆడాడు.కోహ్లీ 53 బంతుల్లో 82 పరుగులుచేసి అజేయంగా నిలిచాడు. 160 పరుగుల లక్ష్యఛేదనలో భారత్‌కు 31 పరుగులకే నాలుగు వికెట్లుకోల్పోయినా క్రీజులోకి కోహ్లీ, హార్దిక్ పాండ్యా జోడీ భారత్‌ను ఆదుకుంది. సిక్సర్ల మోత మోగించి రన్‌రేట్ తగ్గించారు. ఏదైమయినా కోహ్లీ వీరోచిత ఇన్నింగ్స్ చిట్టచివరి బంతిలో అశ్విన్ తీసిన సింగిల్‌తో భారత్ విజయం నమోదుచేసింది.*

- వివరాలు 'ఆట'లో

### టిడిపి ఆశావహుల్లో
# టెన్షన్ టెన్షన్

### అభ్యర్థుల వడపోతలో టిడిపి అధినేత చంద్రబాబు
### 6 నుంచి 8 మంది ఇన్‌చార్జ్‌లకు టికెట్లు గల్లంతు
### సర్వేల్లో విజేతలకే అవకాశం



**అనంతపురం, అక్టోబరు 23 ప్రభాతవార్త బ్యూరో :** ఉమ్మడి అనంతపురం జిల్లాలో అసెంబ్లీ స్థానాలకు పోటీ చేయాలని ఉత్సాహం చూపే అభ్యర్థుల్లో టెన్షన్ వాతావరణం నెలకొంది. ఎవరికి టికెట్లు దక్కుతాయనే ఆందోళనకు గురవుతున్నారు. తమకే టికెట్టు దక్కుతుందని కొంతమందినాయకులు బహి రంగంగా చెబుతున్నప్పటికీ లోలోపల భయాందో ళనలు నెలకొంది. దీనికి కారణం ఉమ్మడి అనంతపురం జిల్లాలో ఆరునుంచి 8 మంది నియో జకవర్గ ఇన్‌చార్జ్‌లకు టికెట్లు గల్లంతు అవుతాయని పార్టీలో చర్చ బలంగా జరుగుతోంది. ఎలాంటి మొహమాటాలకు పోకుండా వివిధ సర్వేల్లో ఎక్కువ సార్లు పేరు వచ్చిన అభ్యర్థికే టికెట్టు ఇవ్వాలన్న ఆలోచనలో టిడిపి అధినేత చంద్రబాబునాయుడు ఉన్నారు. ఆ దిశలో వరుస సర్వేలు నిర్వహిస్తూ అభ్యర్థుల ఎంపికలో భాగంగా కీలకంగా చర్యలు తీసుకుంటున్నట్లు తెలియవచ్చింది. రాబోయే ఆరు నెలల్లో రాష్ట్రంలోని 175 స్థానాల్లో 100 అసెంబ్లీ స్థానాలకు అభ్యర్థులను ప్రకటించాలనే యోచనలో పార్టీ అధినేత చంద్రబాబు ఉన్నట్లు సమాచారం. ఇప్పటికే కొంతమంది నాయకులకు ఎన్నికల బరిలో దిగేందుకు సిద్ధంకావాలని, ఇప్పటి నుంచే ప్రచారం ముమ్మరం చేసుకోవాలని మౌకిక ఆదేశాలు కూడా చంద్రబాబు నాయుడు ఇచ్చినట్లు తెలియవచ్చింది. ఇప్పటికే అందిన సర్వేల ద్వారా ఎక్కువ నెగిటివ్ పాయింట్లు వచ్చిన సీనియర్ నేతలకు ఈ ఎన్నికల్లో మీకు టికెట్టు ఇవ్వం.. తమ ప్రభుత్వం వస్తే ఎమ్మెల్సీ ఇస్తామంటూ టిడిపి అధినేత చంద్రబాబు సర్దిచెబుతున్నట్లు తెలియవచ్చింది.

అందులో భాగంగా మాజీ మంత్రి దేవినేని ఉమా మహేశ్వరనాయుడుకు ఈ దఫా టికెట్టు ఇవ్వమని, మన ప్రభుత్వం అధికారంలోకి వస్తే మంచి పదవి ఇస్తామని టిడిపి అధినేత చెప్పినట్లు తెలిసింది. మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వర నాయుడుకే టికెట్టు ఇవ్వమని చెబుతున్నారంటే ఉమ్మడి అనంతపురం జిల్లాలో బడా నాయకుల్ని పక్కన పెట్టారని గ్యారెంటీ ఏమిటని టిడిపి వర్గీయులు ప్రశ్నిస్తున్నారు. ఇదిలా ఉండగా.. ఉమ్మడి అనంత పురం జిల్లాలో ఆరు నుంచి 8 మంది నియోజకవర్గ ఇన్‌చార్జ్‌లకు టికెట్టు గల్లంతయ్యే అవకాశం ఉన్నం దున ఆ స్థానాలు ఏవై ఉంటాయని చర్చ బలంగా నడుస్తోంది. హిందూపురం ≫2



### బాణాసంచా షాపులు
# అగ్నికి ఆహుతి
### విజయవాడలో దుర్ఘటన ఇద్దరు వ్యక్తులు మృతి

**విజయవాడ క్రైం,అక్టోబరు 23,ప్రభాతవార్త:** బెజవాడలో ఘోర అగ్ని ప్రమాదం చోటు చేసుకుంది. విజయవాడ, గాంధీనగర్‌లో ఉన్న జింఖానా మైదానంలో దీపావళి నిమిత్తం ఏర్పాటు చేసిన మందుగుండు సామాగ్రి షాపుల్లో ఒక్కసారిగా ఆదివారం ఉదయం మంటలు చెలరేగాయి. ఈ ప్రమాదంలో 15, 16, 17 షాపులు అగ్నికి ఆహుతయ్యాయి. ఉదయం షాపుల్లోకి టపాసులు దిగుమతి చేస్తుండగా ఈ ప్రమాదం సంభవించినట్లు తెలియవచ్చింది. ఈ ప్రమాదంలో బెజవాడకు చెందిన కాశి,పిడుగురాళ్ళకు చెందిన సాంబలు అగ్నికీలలకు ఆహుతయ్యారు. వీరిద్దరు 15వ నెంబరు షాపులో పనిచేస్తూ ప్రమాదం బారిన పడ్డారని పోలీసులు భావిస్తున్నారు. తొలుత మూడు స్టాళ్లలో ప్రమాదం చోటు చేసుకోగా అనంతరం అగ్ని కీలలు 18 షాపుల వరకు వ్యాపించాయి. అగ్నిమాపక సిబ్బంది మూడు ఫైర్ ఇంజన్లతో మంటలను ఎట్టకేలకు అదుపు లోకి తెచ్చారు. సంఘటనా స్థలాన్ని విజయవాడ పోలీస్ కమీషనర్ ≫2

### మాదక ద్రవ్యాల నియంత్రణకు
# ఇక కఠిన చట్టాలు



● గంజాయి రవాణాదారులను అణచివేస్తాం ● వర్సిటీలు, సాంకేతిక కళాశాలల వద్ద ప్రత్యేక నిఘా ● మద్యవిమోచన కేంద్రాలు కచ్చితంగా పనిచేయాలి : సిఎం జగన్

**విజయవాడ, నవంబరు23, ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్రంలో మత్తు పదార్థాలు, మాదక ద్రవ్యాల నియంత్రణ దిశలో ప్రభుత్వం కఠినమైన చర్యలు తీసుకుంటుంది. ఇందు కోసం ప్రత్యేక చట్టాలను చేపట్టేందుకు చర్యలు చేపట్టింది. గంజాయి పెంపక ప్రదేశాల్లో మెరుపుదాడులను నిర్వహించి వాటిని తొలిగిస్తోంది. అంతే కాకుండా లిక్విడ్ గంజాయి తయారీ కేంద్రాలను తొలిగించేందుకు చర్యలు చేపట్టింది. ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి కీలకాదేశాలను అనుసరించి విశ్వవిద్యాలయాలు, ఇంజినీరింగ్, ఇతర సాంకేతిక కళాశాలల దగ్గర ప్రత్యేకంగా నిఘాను పెట్టారు. మత్తు, మాదక ద్రవ్యా లకు యువత బానిసలు కాకుండా ఉండేందుకు ఏర్పాటు చేసిన విమోచన కేంద్రాలను కచ్చితంగా పనిచేసే దిశలో చర్యలు తీసుకోవాలని సిఎం జగన్మోహనరెడ్డి అధికారులను ఆదేశించారు. రాష్ట్రాన్ని మత్తు పదార్థాల ఉత్పాదక, రవాణా కేంద్రంగా విపక్షాలు చేస్తున్న విషప్రచారాలను తిప్పికొట్టండి సమాచారశాఖ అధికారుల నుంచి లభించిన సమాచారాన్ని అనుసరించి పలు మార్గదర్శకాలు జారీ చేసారు. రాష్ట్రంలోని శ్రీ కాకుళం, విజయనగరం, విశాఖపట్టణం, పాడేరు, రాజమండ్రి, కాకినాడ, ఏలూరు, విజయవాడ, గుంటూరు, ఒంగోలు, నెల్లూరు, కడప, కర్నూలు, అనంతపురం, తిరుపతిల్లోని జీజీహెచ్‌లో వీటిని ఏర్పాటు చేసారు. ప్రజలకు ప్రభుత్వం విద్యా, వైద్యాలను ఉచితంగా అందించడం ద్వారా మంచి వ్యవస్థను నిర్మాణం చేయగలుగుతుందని అధికా రులతో సిఎం జగన్ వ్యాఖ్యానించారు. మాదక ద్రవ్యాలకు అలవాటుపడిన వారిని సాధారణ జీవన విధానంలోకి తీసుకునిరావాలన్నారు. ఈ క్రమంలో ప్రభుత్వం చేపట్టిన కార్యక్రమాలను క్రియాశీలకంగా అమలు చేయాలని అధికారులకు సిఎం జగన్ మార్గదర్శనం చేసారు. ప్రభుత్వం ఏర్పాటు చేసిన 15 మాదక ద్రవ్య విమోచనా కేంద్రాలు సాధి స్తున్న ఫలితాలపై సంబంధింత అధికారుల నుంచి ఆయన కీలక సమాచారాన్ని తీసుకున్నారు. రాష్ట్రంలో మాదక ద్రవ్యాల రవాణను నియంత్రించ డంతో పాటు, వీటికి ఆకర్షితులైన యువతను సామాన్యజీవితంలోకి తీసుకుని రావాలన్నారు. అందుకు అనుగుణంగా వారికి తగిన వైద్యం, అవగాహన కల్పించడం అవసరమన్నారు.

మత్తు పదార్దాలు, మాదక ద్రవ్యాల విమోచకచర్యల విషయంలో అత్యంత బాధ్యతాయుతంగా వ్యవహ రించాలన్నారు. మత్తు పద్దార్దాల ఉత్పత్తి, రవాణా తదితరంశాలను తీవ్రంగా పరిగణించాలన్నారు. మాదక ద్రవ్యాల అక్రమ రవాణా. విక్రయంపై పోలీ సులు, ఎక్సైజ్‌శాఖ పూర్తిస్థాయిలో నిఘాను అమలు చేయాలన్నారు. యువత మత్తు పదా ర్ధాలు, మాదక ద్రవ్యాలకు బారిన పడుతున్న పరిస్దితులపై అప్రమత్తంగా వ్యవహరించాలని సిఎం వైఎస్ జగన్మోహనరెడ్డి ఆయా శాఖల ఆదేశించారు. మాదక ద్రవ్యాలకు సంబం ≫2



శ్రీహరికోటలో ప్రయోగ విజయం తర్వాత రాకెట్ నమూనాను మీడియాకు చూపుతున్న ఇస్రో చైర్మన్ తదితరులు

### మార్క్ -3 రాకెట్ ప్రయోగాల్లో
# 5 విజయాలు
### ఇది భారత క్రయోజనిక్ పరిజ్ఞానం సత్తా
### ఇస్రో చైర్మన్ ఎస్.సోమనాథ్

**శ్రీహరికోట (తడ), అక్టోబరు 23 ప్రభాతవార్త:** భారత అంతరిక్ష పరిశోధనా సంస్థ వరుసగా ఐదు జీఎస్ఎల్‌వీ మార్క్3 రాకెట్లను విజయవంతంగా ప్రయోగించి మన క్రయోజనిక్ సత్తాని ప్రపంచానికి చాటిందని ఇస్రో చైర్మన్ ఎస్.సోమనాథ్ పేర్కొన్నారు. ఆదివారం తెల్లవారుజామున శ్రీహరికోటలోని మీడియా సెంటర్‌లో ఆయన మాట్లాడారు. ఎల్‌వీఎం3 ఎం3 పేరుతో నిర్మించిన 5వ మార్క్3 రాకెట్ ప్రయోగ విజయం తర్వాత సోమనాథ్ ఎంతో హుషారుగా ప్రసంగించారు. ఒకవైపు అంతరిక్షంలో 36 ఉపగ్రహాలు ఒక్కొక్కటిగా కక్ష్యకు చేరుతుంటే ఆ దృశ్యాలను ఇస్రో శాస్త్రవేత్తలు, యూకే శాస్త్రవేత్తలు, ఎన్ఎస్ఐఎల్ అధికారులు, వన్‌వెబ్ ఇండియా ప్రతినిధులు ఉత్కంఠగా వీక్షించారు. మొత్తం 36లో తొలి దశలో నాలుగు సెట్ల చొప్పున 16 ఉపగ్రహాలు రాకెట్ శీర్షభాగం నుంచి వేరుపడిన దృశ్యాలు తెరలపై కనిపించాయి. ఒక్కోవైపు రెండు చొప్పున ఈ ఉపగ్రహాలు కక్ష్యకు క్షేమంగా చేరుకున్న తర్వాత మిగిలిన 20 ఉపగ్రహాలు కొంత ఆలస్యంగా సంకేతాలను అందించాయి. ఈ మధ్యలో ఇటు మీడియా సెంటర్‌లోనూ అటు మిషన్ కంట్రోల్ సెంటర్‌లోనూ కొంత ఉత్కంఠ తప్పలేదు. అయితే 20 ఉపగ్రహాలు ఐదు సెట్లుగా నాలుగేసి చొప్పున క్రమంగా అంతరిక్షంలోకి చేరినట్లు ఇక్కడికి దూరంగా సముద్రంలో ఏర్పాటు చేసిన గ్రౌండ్ స్టేషన్ల ద్వారా సంకేతాలు అందడంతో శాస్త్రవేత్తలు ఆనందంగా చప్పట్లు చరుచుకొని ఒకరినొకరు అభినందించుకున్నారు. ఆ సమయంలో ఇస్రో చైర్మన్ మీడియా సెంటర్‌లో మాట్లాడుతుండటం విశేషం. 16 ఉపగ్రహాలు కక్ష్యలో చేరిన తర్వాత మిగిలినవి కూడా అదేవిధంగా చేరుతాయన్న గట్టి నమ్మకంతో మీముందుకు వచ్చానని ముందుగానే ఆయన ప్రకటిం చారు. చైర్మన్ మాట్లాడుతున్నప్పుడు ఒక శాస్త్రవేత్తలకు సెల్‌ఫోన్‌లో సమాచారం రావడంతో ఆయన షార్ డైరెక్టర్ ఎ.రాజరాజన్‌కు తెలియజేశారు. రాజరాజన్ దీన్ని చైర్మన్‌కు చేరవేశారు. దీంతో ప్రయోగం పూర్తిగా విజయవంతమైనట్లు ప్రకటించారు. ఇదిలావుంటే ఇస్రో చైర్మన్ మాట్లాడుతూ మన క్రయోజనిక్ పరిజ్ఞానానికి ఈ రాకెట్ ప్రయోగం నిదర్శనంగా నిలిచిందని పేర్కొన్నారు. ఇదే ≫6

### టిడిపి, జనసేన, బిజెపి
# పొత్తు అవశ్యం
### 95 శాతం ప్రజలు కోరుకుంటున్నారు
### బిజెపి నేత విష్ణుకుమార్‌రాజు సంచలన వ్యాఖ్యలు

**ప్రభాతవార్త, విశాఖపట్నం:** 2024 ఎన్నికల్లో రాష్ట్రంలోని అరాచకపాలనకు చమరగీతం పాడాలంటే తెలుగుదేశం, జనసేన, బిజెపి పార్టీలు కలిసి పోటీ చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని, దీన్ని రాష్ట్రంలోని 95 శాతం మంత్రి ప్రజలు కోరుకుంటున్నారని భారతీయ జనతాపార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే పి.విష్ణుకుమార్‌రాజు సంచలన వ్యాఖ్యలు చేశారు. ఆదివారం విశాఖలో పాత్రికేయులతో మాట్లాడుతూ ఏ రాజకీయ పార్టీ అయినా రాష్ట్ర ప్రయోజనాలు, ప్రజా ప్రయోజనాల కోసం పనిచేయాల్సిన అవసరం ఉంద న్నారు. దీన్ని గుర్తించకుండా కొందరు స్వప్రయోజనాల కోసం పాకులాడుతున్నారని ప్రజలు ఏం అనుకుంటున్నారు? ఏ కోరుకుంటున్నారన్న విషయం గుర్తించాలని వ్యాఖ్యానించారు. పొత్తుల విషయంపై పార్టీ అధిష్టానం నిర్ణయం తీసుకుంటుందని, రాష్ట్ర పార్టీ ఆ నిర్ణయాన్ని శిరసావహించాల్సి ఉందన్నారు. ఏపీలో భారతీయ జనతాపార్టీ, జనసేన పార్టీల మధ్య మాత్రమే పొత్తు ఉంటుందని, తెలుగుదేశం పార్టీతో పొత్తు ఉండబోదని భారతీయ జనతాపార్టీ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌చార్జి సునీల్ దేవధర్ చేసిన వ్యాఖ్యలపై విష్ణుకుమార్ రాజు తనదైన శైలిలో వ్యాఖ్యానించారు. రాష్ట్రంలో వైఎస్సార్సీ ప్రభుత్వ వ్యతిరేక విధానాలపై 90 నుంచి 95శాతం మంది ప్రజలు తీవ్ర వ్యతిరేకతతో ఉన్నారని అరాచక ప్రభుత్వాన్ని అంతమొందించాలంటే బిజెపి, జనసేన, టిడిపి పార్టీలు ఏకమైతేనే అది సాధ్యమవుతుందన్న భావన ప్రజలు వ్యక్తం చేస్తున్నారన్నారు. ఎవరైనా ఈ విష యాన్ని గుర్తించాలని, గుర్తించాల్సి ఉందన్నారు. సొంత ఎజెండాలను పక్కన ≫2

### వ్యవసాయశాఖలో ఖాళీల
# భర్తీకి చర్యలు
### -మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి

**నెల్లూరు కలెక్టరేట్, అక్టోబరు 23 ప్రభాతవార్త:** వ్యవసాయశాఖలో ఖాళీల భర్తీకి చర్యలు తీసుకుంటున్నామని..ప్రతి రైతుభరోసాకేంద్రంలో ప్రస్తుతం వున్న సిబ్బందికి అదనంగా మరొకరిని నియమించనున్నామని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖామంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి పేర్కొన్నారు. జిల్లా వ్యవసాయ సలహామండలి సమావేశం ఆదివారం నెల్లూరులోని జిల్లాపరిషత్ కార్యాలయ సమావేశ మందిరంలో జిల్లా వ్యవసాయ సలహామండలి చైర్మన్ దొడ్డంరెడ్డి నిరంజన్‌రెడ్డి అధ్యక్షతన జరిగింది. సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరయిన మంత్రి కాకాణి ఈ సందర్భంగా మాట్లా ≫2

# దేశ రాజధానిలో 'నిశ్శబ్ద' దీపావళి

**న్యూఢిల్లీ:** దేశ ప్రజలు దీపావళి పండుగను ఈసారి ఘనంగా జరుపుకునేందుకు సిద్ధమవుతున్నారు. దేశంలోని చాలా ప్రాంతాల్లో దీపావళి పండుగను సోమవారం జరుపుకోనున్నారు. తెలంగాణలోని ప్రభుత్వ, ప్రైవేట్ సంస్థలు ఇదే రోజును తమ సిబ్బందికి సెలవుగా ప్రకటించాయి. కానీ, దేశ రాజధాని ఢిల్లీ పరిస్థితి ఇందుకు పూర్తిగా భిన్నంగా ఉండనున్నది.. గత కొన్నేళ్లుగా ఢిల్లీని వాయు కాలుష్యం వెంటాడుతోంది. దాంతో, ఢిల్లీ ప్రజలు దీపావళి సంబరాలకు దూరంగా ఉండాల్సి వస్తోంది. ఎవరైనా స్వచ్ఛందంగా జరుపుకుందామని భావించినా ప్రభుత్వం విధించిన నిషేధాజ్ఞల మధ్య అది సాధ్యంకాని పరిస్థితే.. 40 రోజులు ముందుగానే(సెప్టెంబర్ 14న) బాణాసంచా తయారీ,అమ్మకాలు, వినియోగంపై ఢిల్లీ కాలుష్య నియంత్రణ కమిటీ(డిపిసిసి) గంపగుత్తగా నిషేధం విధించింది. నిషేధం కఠినంగా అమలు జరిగేలా చూడటం కోసం 408 బృందాలతో పటిష్ఠ నిఘాను ఏర్పాటు చేసింది. నిబంధనలు ఉల్లంఘించినవారిపై ఇప్పటికే పలు కేసులు నమోదయ్యాయి.





అయోధ్యలోని రామ్‌లాలా మందిర్‌లో ఆదివారం ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్న ప్రధాని మోడీ

# ఇక కఠిన చట్టాలు

>> ధించిన అంశాలపై పోలీసులు అత్యంత అప్రమత్తంగా ఉండాలన్నారు. ఏదైనా విద్యాసంస్థలో డ్రగ్స్ వాడకం సమాచారం వస్తే స్పందించాలన్నారు. వెంటనే ఆ కాలేజి, విశ్వవిద్యాలయాన్ని మ్యాపింగ్ చేయాలన్నారు. విద్యాసంస్థల్లో మాదక ద్రవ్యాల ఆనవాళ్లు ఉండకూడదన్నారు. పోలీసులు ఈ విషయాన్ని సవాల్‌గా స్వీకరించాలన్నారు. రాష్ట్రంలో డ్రగ్స్‌కు వ్యతిరేకంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని తెలిపారు. విశ్వవిద్యాలయాలు, కాలేజీల్లో అవగాహన కార్యక్రమాలను నిర్వహించాలన్నారు. ఏ కాలేజీలోనైనా డ్రగ్స్‌కు సంబంధించిన ఉదంతాలు కన్పిస్తే. అక్కడ ప్రత్యేక దృష్టిపెట్టాలన్నారు. అనుమానమున్న ప్రాంతాల్లో నిఘా పెంచి అక్రమరవాణాకు అడ్డుకట్ట వేస్తోంది. ఎక్కడికక్కడ మత్తుపద్దారాలను నియంత్రించే దశలో చర్యలను చేపట్టింది. క్రమం తప్పకుండా విశ్వవిద్యాలయాలు, కాలేజీలపైన పర్యవేక్షణ ఉండాలన్నారు. కార్యచరణ తయారు చేసి రాష్ట్ర వ్యాప్తంగా అమలు చేయాలన్నారు.

ఎలాంటి చర్యలు తీసుకోబోతున్నామో వచ్చే సమావేశంలో తెలియజేయాలన్నారు. ఆరోగ్యానికి అత్యంత హానికరంగా మారిన గుట్కా విక్రయాలు, రవాణాపైన దృష్టి పెట్టాలన్నారు. గుట్కా అక్రమ రవాణాకు, విక్రయాలకు సంబంధిం చిన చర్యలు కఠినంగా ఉండాలన్నారు. ఈ విష యంలో తరచుపడుతున్న వారి విషయంలో అధికారులు కఠినంగా ఉండాలన్నారు. ప్రతి నాలుగు వారాలకు ఒకసారి ఈ అంశంపై పోలీసు కమీష నర్లు. జిల్లా ఎస్పీలు సమీక్షను నిర్వహించాలన్నారు. అక్రమంగా రవాణా అవుతున్న మద్యాన్ని. మద్యం తయారీని అడ్డుకోవాలన్నారు. బాధ్యులపై కఠినమైన చర్యలను తీసుకోవాలన్నారు. ఇసుక విషయంలో అత్యంత పారదర్శకంగా అమ్మకాలు జరగాలన్నారు. ఇసుకను అధిక ధరలకు విక్రయిస్తే తీసుకునే చర్యలు కఠినంగా ఉండాలన్నారు, వర్షాలు తగ్గు ముఖం పట్టగానే మరిన్నీ ఇసుక రీచ్‌లు, డీపోలు సంఖ్యను పెంచాలన్నారు. ఎస్ఈబీ కాల్‌సెంటర్ నంబరుపై బాగా ప్రచారం చేయాలన్నారు. వైద్య, విద్యా వ్యవస్థలను పటిష్టం చేసేందుకు ఎంత ఖర్చుకైనా ప్రభుత్వం వెనుకంజవేయదనే విష యాన్ని గమనించాలన్నారు. యువత, విద్యార్థులు ఉపాధి, ఉద్యోగవకాశాలు లేక నిర్వీర్యంగా మారకుండా వారికి చదువులు పూర్తయిన వెంటనే వ్యాపకాలు కల్పిస్తున్నామన్నారు. ఉపాధి, ఉద్యోగ అవకాశాలు కల్పించే క్రమంలో భాగంగా నైపుణ్యా భివృద్ధి కళాశాలలను అందుబాటులోకి తీసుకుని రావాలని ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి అధికారులకు ఆదేశాలు జారీ చేసారు. ఇందుకు ఒక కార్యచరణ ప్రణాళికను రూపొందించినందున ఆ దిశలో అడుగులు ముందుకు వేయాలన్నారు. ఆ మేరకు సంబంధిత అధికారులకు మార్గదర్శకాలు జారీ చేసారు. ఇప్పటికే ఆయా ప్రముఖ కంపెనీలు, వ్యాపార, వాణిజ్య రంగాల్లో సృజనాత్మకంగా వ్యవహరిస్తున్న సంస్థల సహకారంతో పాఠ్యప్రణాళికలను రూపొందించే కార్యక్రమం ఆరంభమైందన్నారు.

# అగ్నికి ఆహుతి

>> క్రాంతి రాణా టాటా సందర్శించారు.

**ఘటనపై కేసు నమోదు చేసాం : సిపి**

జింఖానా గ్రౌండ్‌లో జరిగిన అగ్ని ప్రమాద ఘటనపై కేసు నమోదు చేసామని విజయవాడ పోలీస్ కమీషనర్ క్రాంతి రాణా టాటా పేర్కొన్నారు. ప్రమాదం జరిగిన వెంటనే ఆయన హుటాహుటిన సంఘటనా స్థలాన్ని సందర్శించారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ ఈ అగ్ని ప్రమాదంలో ఇద్దరు మృతి చెందారన్నారు. ప్రమాదం జరిగిన వెంటనే అదిచూసిన ఒక వ్యాపారికి గుండె పోటు రాగా చికిత్స నిమిత్తం ఆస్పత్రికి తరలించామన్నారు. ఉదయం షాపుల్లోకి టపాసులు దిగుమతి చేస్తుండగా ఈ ప్రమాదం సంభవించిందని పేర్కొన్నారు. ఫైర్ నిబంధనలు పాటించిన వారికే అనుమతులిచ్చామన్నారు. ప్రమాదంలో మృతి చెందిన ఇద్దరు బెజవాడకు చెందిన కాశి, పిడుగురాళ్ళకుచెందిన సాంబగాగుర్తించామన్నారు. ప్రమాదానికి సంబంధించి ఇంకా పూర్తి వివరాలు తెలియాల్సి ఉందన్నారు. దర్యాప్తులో మిగిలిన విషయాలు తేటతెల్లమవుతాయని ఆయన పేర్కొన్నారు.

**సంఘటనా స్థలాన్ని సందర్శించిన మేయర్ భాగ్యలక్ష్మి**

సంఘటనా స్థలాన్ని విజయవాడ మేయర్ రాయన భాగ్యలక్ష్మి సందర్శించారు. ప్రమాదంపై ఆమె విచారం వ్యక్తం చేశారు. భాధితులకు వైఎస్సార్సీ ప్రభుత్వం అండగా ఉంటుందన్నారు.

**బాణాసంచా ప్రమాదంపై విచారణ జరిపించాలి : బాబూరావు**

ఆదివారం ఉదయం గాంధీనగర్ లోని జింఖానా గ్రౌండ్స్‌లో ఏర్పాటు చేసిన బాణసంచా దుకాణాల సముదాయంలో జరిగిన అగ్ని ప్రమాదంలో ఇద్దరు మృతి చెందడం పట్ల సిపిఎం పార్టీ దిగ్భ్రాంతిని వ్యక్తం చేసింది. ఆ పార్టీ తరపున సిపిఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు సిహెచ్ బాబూరావు, ఎన్టీఆర్ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు డి.కాశీనాథ్, విజయవాడ సెంట్రల్ నియోజక వర్గ కార్యదర్శి రమణారావు తదితరులు సందర్శించారు. ఈ సందర్భంగా బాబూరావు మాట్లాడుతూ జింఖానా గ్రౌండ్స్‌లో సాంస్కృతిక కార్యక్రమాలకు అనేక నిబంధనలు పెట్టిన ప్రభుత్వం పెద్ద సంఖ్యలో బాణ సంచా దుకాణాలకు ఎలా అనుమతిచ్చిందో సమాధానం చెప్పాలన్నారు. అంతేకాక పెట్రోలు బంకు సమీపంలో టపాసుల షాపులకు ఎలా అనుమతించారని ఆయన ప్రశ్నించారు. ఈ ఘటనకు ప్రభుత్వమే భాధ్యత వహించాలని, దీనిపై విచారణ జరిపించాలని ఆయన డిమాండ్ చేశారు. మరణించిన కుటుంబాలను ప్రభుత్వం ఆదుకొని రూ. 25లక్షల చొప్పున నష్టపరిహారాన్నివ్వాలని డిమాండ్ చేశారు.

# భర్తీకి చర్యలు

>> డుతూ వ్యవసాయ సలహామండలి సమావేశాలు మొక్కుబడిగా నిర్వహించకుండా రైతులకు మేలు చేసేలా జరపాలన్నారు. వ్యవసాయ యాంత్రీకరణలో భాగంగా జిల్లాలో వ్యవసాయ పనిముట్ల మంజూరుకు సంబందించిన సబ్సిడీ విషయం పెండింగ్‌లో వుందన్న ఆయన త్వరలోనే ఈ సబ్సిడీని విడుదల చేస్తామన్నారు. ఇక వ్యవసాయశాఖలో ఖాళీగా వున్న పోస్టుల భర్తీకి చర్యలు తీసుకుంటున్నామన్న ఆయన ప్రతి రైతుభరోసాకేంద్రంలో అదనంగా ఒక వ్యవసాయశాఖ సిబ్బందిని నియమించనున్నా మన్నారు. సమావేశానికి అధ్యక్షతవహించిన జిల్లా వ్యవసాయ సలహామండలి ఛైర్మన్ దొడ్డంరెడ్డి నిరంజన్ బాబురెడ్డి మాట్లాడుతూ 2022-23 ఖరీఫ్ సాగుకు వ్యవసాయశాఖ సమాయత్తం కావాలన్నారు. రైతులకు అవసరమైన విత్తనాలు, ఎరువులను రైతుభరోసాకేంద్రాలలో సిద్దంగా వుంచాలన్న ఆయన ఈ-క్రాప్ ప్రక్రియ నూటికి నూరుశాతం పూర్తిచేసి రైతులు నష్టపోకుండా చూడాలన్నారు. ఇక జిల్లా పౌరసరఫరాలసంస్థలో జరిగిన అవినీతిపై సమగ్రంగా విచారణ జరిపించాలన్న ఆయన రైతులకు రావాల్సిన ధాన్యం బకాయిలు, రవాణాఛార్జీలు, హమాలీలు కూలీలు ఇప్పించాలన్నారు. సమావేశంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్ కేవీఎన్‌చక్రధర్‌బాబు ఈ సందర్భంగా మాట్లాడుతూ జిల్లాలో ఈ-క్రాప్ నమోదు ప్రక్రియ పటిష్టంగా జరుగుతోందన్నారు. కాగా రైతుభరోసాకేంద్రం స్ధాయిలో జరిగే జిల్లా వ్యవసాయ సలహామండలి సమావేశాలలో చర్చకువచ్చే సలహాలు, సూచనలు, సమస్యలపై వ్యవసాయశాఖ అధికారులు ప్రత్యేకదృష్టి సారించాలన్నారు.

**వ్యక్తిగతంగా పనిముట్లు మంజూరు : కందుకూరు ఎమ్మెల్యే**

సమావేశంలో పాల్గొన్న కందుకూరు ఎమ్మెల్యే మానుగుంట మహీధర్‌రెడ్డి మాట్లాడుతూ సబ్సిడీపై అందజేసే వ్యవసాయ యాంత్రీకరణ పనిముట్లను వ్యక్తిగతంగా అందజేయాలన్నారు. ఇక సీహెచ్‌సీ గ్రూపులకు అందజేసే యంత్రపరికరాలకు సంబంధించి సబ్సిడీని విడుదలచేయాలన్న ఆయన రైతులకు అవసరమైన ఎరువులు, విత్తనాలు రైతుభరోసాకేంద్రాలలో సిద్దంగా వుంచాలన్నారు. కాగా ఈ సమావేశంలో ఉదయగిరి ఎమ్మెల్యే మేకపాటి చంద్రశేఖర్‌రెడ్డి, జాయింట్ కలెక్టర్ రోణంకి కూర్మనాథ్, డిఆర్వో వెంకటనారాయణమ్మ, జలవనరులశాఖ సీఈ హరినారాయణరెడ్డి, ఎస్ఈ కృష్ణమోహన్, సోమశిల ప్రాజెక్ట్ ఎస్ఈ రమణారెడ్డి, నుడా వైస్‌చైర్మన్ బాపిరెడ్డి, టీజీపీ స్పెషల్ కలెక్టర్ ఎంవీసుధాకర్, డిపిఓ ధనలక్ష్మి, జిల్లా ఉద్యానశాఖాధికారి సుబ్బారెడ్డి, డ్వామా పీడీ వెంకట్రావ్, శీనానాయక్ (కావలి), కరుణకుమారి (ఆత్మకూరు) తదితరులు పాల్గొన్నారు.

# పొత్తు అవశ్యం

>> పెట్టాలని, పార్టీ ప్రయోజనాలు, రాష్ట్ర ప్రయోజనాలకోసమైనా పొత్తులతోనే 2024 ఎన్నికలకు వెళ్ళాలని ఆయన వ్యాఖ్యానించారు.

**వైఎస్సార్సీ అరాచకాలపై గవర్నర్ జోక్యం చేసుకోవాలి**

రాష్ట్రంలో వైఎస్సార్సీ ప్రభుత్వ అరాచకాలు మితిమీరిపోతున్నాయని గవర్నర్ తక్షణమే జోక్యం చేసుకుని, కేంద్రానికి నివేదిక అందించాలని విష్ణుకుమార్‌రాజు డిమాండ్ చేశారు. తాడేపల్లి ప్యాలెస్ నుంచి వచ్చే డైరెక్షన్ మేరకు రాష్ట్ర మహిళా కమిషనర్ నడుచుకుంటోందని ఎద్దేవా చేశారు. ఇందులో భాగంగానే పవన్ కళ్యాణ్‌కు నోటీసులు జారీ అయ్యాయన్నారు. మహిళలను కించపరిచే విధంగా నిత్యం బూతులు మాట్లాడే మంత్రులకు, నగ్న వీడియోల్లో అడ్డంగా బుక్కయిన ఎంపి గోరంట్ల మాధవ్‌కు ఇంతవరకూ ఎందుకు నోటీసులు జారీ చేయలేదని ఆయన మహిళా కమిషన్‌న్ను నిలదీశారు. టిడ్కో ఇళ్ళకు నియామక పత్రాలు ఇచ్చి వారి జీవితాల్లో దీపావళి వెలుగులు తెచ్చామని మంత్రి సురేష్ గొప్పలు చెప్పారని కాని కొంతమంది జీవితాల్లో చీకట్లు నింపారని ఆరోపించారు. అర్హులైన వారికి అలాట్‌మెంట్లు ఇచ్చిన తరువాత వాటిని రాజకీయ దురుద్ధేశ్యంతో రద్దు చేయడం దారుణమన్నారు. ఇళ్లు ఇవ్వలేదని, అయితే వారి బ్యాంకు ఎకౌంట్ల నుంచి నెల నెలా ఈఎంఐలు వాయిదాలు కట్ అవుతున్నాయని ఆందోళన వ్యక్తంచేశారు. ఈ విషయంపై తాను జీవీఎంసీకి లేఖలు రాసినా పట్టించుకునే నాథుడే లేడన్నారు. సమావేశంలో జిల్లా పార్టీ అధ్యక్షులు మేడపాటి రవీంద్ర తదితరులు పాల్గొన్నారు.

# సూర్య గ్రహణం

>> తెలుగు రాష్ట్రాల్లో సాయంత్రం 4.29 గంటల నుంచి 5.42 గంటల వరకు అంటే దాదాపు గంటా 15 నిమిషాలపాటు ఈ గ్రహణం వుంటుంది. తెలుగురాష్ట్రాల్లో ఈగ్రహణం పాక్షికంగానే కనిపించనుంది. దేశంలోని అండమాన్ నికోబార్ దీవులతో పాటు ఈశాన్య రాష్ట్రాలలోని కొన్ని ప్రాంతాలు మినహా దేశ వ్యాప్తంగా ఈ పాక్షిక సూర్య గ్రహణం కాస్త అటుఇటుగా గంటా 15 నిమిషాల నుంచి గంటా 20 నిమిషాల వరకు కనిపించనుంది. సూర్యగ్రహణం సందర్భంగా దేశ వ్యాప్తంగా అన్ని దేవాలయాలను మూసివేయనున్నారు. అయితే ఏపిలోని ప్రసిద్ధ శైవ పుణ్యక్షేత్రం శ్రీకాళహస్తి మాత్రం యధావిధిగా తెరిచే వుంటుంది. పార్వతి అమ్మవారితో కలిసి లయకారుడు మహాశివుడు కొలువు తీరిన ఈ పుణ్యక్షేత్రంలో రాహు, కేతువులకు పూజలు నిర్వహించడం ఆనవాయితీగా వుండడంతో అన్ని గ్రహణాల సందర్భంగా ఈ క్షేత్రాన్ని తెరిచే వుంచుతారు.


మృతదేహాలను అంబులెన్స్‌లో తరలిస్తున్న దృశ్యం

# గవర్నర్, సిఎం దీపావళి శుభాకాంక్షలు

**విజయవాడ. అక్టోబరు23., ప్రభాతవార్తప్రతినిధి:** దీపావళి పర్వదినం సందర్భంగా ఆంధ్ర ప్రదేశ్ గవర్నర్ బిశ్వభూషణ్ హరిచందన్ రాష్ట్ర ప్రజలందరికి శుభాకాంక్షలు తెలిపారు. రాజ్‌భవన్ నుంచి ఆదివారం మీడియాకు విడుదల చేసిన ఒక ప్రకటనలో దీపావళి పండుగ అంటే చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీకగా ఆయన అభివర్ణించారు. శాంతికి, మత సామరస్యానికి, నవసమాజ నిర్మాణానికి దీపావళి ఆదర్శంగా నిలుస్తుందన్నారు. దీపావళి యొక్క దైవిక కాంతి మనందరికి శాంతి అన్నారు. విపత్తులను జయించడానికి, మత సామరస్యాన్ని నింపిన సమాజం కోసం మనం కృషి చేయాలన్నారు. మాస్కు ధరించడం, చేతులు కడుక్కోవడం, భౌతిక దూరాన్ని పాటించడం ద్వారా ప్రమాదాల నియంత్రణకు కృషి చేయాలన్నారు. ఈ పండుగ అందరికి జగన్నాధుని, వెంకటేశ్వరుని ఆశీర్వాదాలు లభించాలని ఆకాంక్షించారు.

**సిఎం జగన్ శుభాకాంక్షలు**

రాష్ట్ర ప్రజలకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన రెడ్డి దీపావళి శుభాకాంక్షలు తెలిపారు. శుక్రవారం ఆయన ఒక ప్రకటన విడుదల చేస్తూ దుష్టశక్తులపై దైవం, చీకటిపై వెలుగు, చెడు మీద మంచి సాధించిన విజయానికి ప్రతిబింబం దీపావళి పర్వదినమన్నారు. ఈ శుభదినం సందర్భంగా ప్రజలందరికి సకలశుభాలు, సంపదలు, సౌభాగ్యాలు కలగాలన్నారు. ప్రతి ఇంటా కోటి ఆనందాల దీపాలు వెలగాలని జగన్ ఆకాంక్షించారు. దీపావళికి పలు సంక్షేమ కార్యక్రమాలను ప్రజల మందుకు తీసుకుని వస్తోందన్నారు. ప్రజావసరాలను తీర్చేదిశలో ఈ కార్యక్రమాలుంటాయన్నారు.

# టెన్షన్ టెన్షన్

>> సిట్టింగ్ ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణకు, ఉరవకొండ సిట్టింగ్ ఎమ్మెల్యే పయ్యావుల కేశవ్‌కు మళ్లీ టికెట్లు దక్కే అవకాశం స్పష్టంగా కనిపిస్తోంది. తాడిపత్రిలో జెసి బ్రదర్స్‌కు, రాప్తాడులో పరిటాల సునీత, శ్రీరామ్‌లకు, పుట్టపర్తిలో పల్లె రఘునాథరెడ్డి, లేదా సింధూరకు టికెట్లు దక్కే అవకాశం కనిపిస్తోంది. రాయదుర్గంలో కాలవ శ్రీనివాసులు, పెనుకొండలో బికె. పార్థసారధి లేదా సవితమ్మకు టికెట్టు దక్కే అవకాశాలు మెండుగా ఉన్నాయి. ఇదే సమయంలో కాలవ శ్రీనివాసులు, బికె. పార్థసారధిలను లోక్ సభ స్థానాలకు బరిలో దింపితే అసెంబ్లీ అభ్యర్థులు మారే అవకాశం ఉంది. కాలవ శ్రీనివాసులు, మాజీ ఎమ్మెల్యే బికె. పార్థసారధిలు ఇద్దరూ మళ్లీ అసెంబ్లీకే పోటీ చేయాలని ఉవ్విళ్లూరు తున్నారు. పార్టీ అధినేత చంద్రబాబునాయుడు వీరిద్దరికి ఏ టికెట్టు ఇస్తారన్నది చర్చనీయాంశంగా ఉంది. తాడిపత్రి నుంచి మాజీ మంత్రి జెసి దివాకర్‌రెడ్డి లేదా మున్సిపల్ చైర్మన్ జెసి ప్రభాకర్‌రెడ్డి బరిలో దిగే అవకాశం కనిపిస్తోంది. ఈ ఎన్నికల్లో తండ్రులనే బరిలో దిగాలని కుమారులు చెప్పినట్లు జెసి వర్గీయుల్లో చర్చ నడుస్తోంది. జెసి కుటుంబం నిర్ణయాన్ని బట్టి అక్కడ టికెట్లు ఖరారయ్యే అవకాశం ఉంది. గుంతకల్లు స్థానం నుంచి జితేంద్రగౌడ్, వెంకట శివుడు యాదవ్, పెరుమాళ్ల జీవానందరెడ్డి, టికెట్లు ఆశిస్తున్నారు. కళ్యాణదుర్గం స్థానం నుంచి ఉమా మహేశ్వరనాయుడు, హనుమంతరాయ చౌదరి టికెట్లు ఆశిస్తున్నారు.

## కరోనా సమాచారం

**ప్రపంచంలో**

మొత్తం బాధితులు 63.27కోట్లు

మరణాలు-65.82 లక్షలు

**దేశంలో**

తాజా కేసులు - 1994

మరణాలు - 4

**తెలంగాణలో**

తాజా కేసులు- 69

మృతులు -0

## వారం - వర్జ్యం

**25-10-2022 మంగళవారం**

శ్రీ శుభకృత్ నామ సంవత్సరం, దక్షిణాయనం
ఆశ్వయుజ మాసం, కృష్ణ పక్షం, కార్తి స్వాతి
అమావాస్య మ.03-55; చిత్త మ.02-50
వర్జ్యం సా.05-34 ల 06-20
రా.కా. మ.3-00 ల 4-30 వ
యమగండం ఉ.9-00 ల 10-30 వ
దుర్ముహూర్తం ఉ.8-24 ల 9-12 వ
రా.10-48 - 11-36

## వారం - వర్జ్యం

**24-10-2022 సోమవారం**

శ్రీ శుభకృత్ నామ సంవత్సరం, దక్షిణాయనం
ఆశ్వయుజ మాసం, కృష్ణ పక్షం, కార్తి స్వాతి
చతుర్దశి సా.04-22; హస్త మ.02-37
వర్జ్యం రా.10-41 ల 12-17
రా.కా.ఉ.7-30 - 9-00 వ
యమగండం ఉ.10-30 ల 12-00 వ
దుర్ముహూర్తం మ.12-24 ల 1-12;
మ.2-48 ల 3-36 వ

## వార్తాఫలం

**మేషం:** సామాన్యంగా ఉంటుంది. ఆకస్మిక సంఘటనలు జరుగుతాయి. వాహన ప్రాప్తి.

**వృషభం:** వ్యాపారులకు లాభదాయకం. కుటుంబంలో ఐకమత్యం ఏర్పడుతుంది.

**మిథునం:** అకారణంగా మనోవేదనకు లోనవుతారు. చిరు వ్యాపారులకు బాగుంటుంది.

**కర్కాటకం:** విలువైన వస్తువులు సమకూర్చుకుంటారు. శుభ వార్తలు వింటారు.

**సింహం:** వృథా ఖర్చులను నియంత్రిస్తారు. ఉద్యోగులకు శుభ యోగం. వాహన ప్రాప్తి.

**కన్య:** విద్యార్థులకు బాగుంటుంది. ఆరోగ్య సమస్యలుంటాయి. ప్రయాణం వాయిదా.

**తుల:** వాక్చాతుర్యంతో అన్ని పనులు చక్కబెట్టుకుంటారు. స్త్రీలకు శుభ యోగం.

**వృశ్చికం:** ఉద్యోగాభివృద్ధి సంతృప్తినిస్తుంది. ధార్మిక కార్యక్రమాల్లో పాల్గొంటారు.

**ధనుస్సు:** దేవాలయాలు సందర్శిస్తారు. చిరు వ్యాపారులకు పోటీ ఏర్పడుతుంది.

**మకరం:** శ్రమకు తగిన ప్రతిఫలం పొందుతారు. సాహితీ మిత్రులను కలుసుకుంటారు.

**కుంభం:** కుటుంబంలో ఐకమత్యం ఏర్పడుతుంది. పేరు ప్రతిష్ఠలు లభిస్తాయి.

**మీనం:** వివాదాలకు దూరంగా ఉండండి. అనాథాశ్రమాలకు ఆర్థిక చేయూతనిస్తారు.

- పాలకుర్తి సంతోష శర్మ, విజయపురి కాలనీ, హైదరాబాద్

## వార్తాఫలం

**మేషం:** దేవాలయాలు సందర్శిస్తారు. చర్చలు వాయిదా వేయడం మంచిది.

**వృషభం:** ఆకస్మిక సంఘటనలు జరుగుతాయి. క్రయ-విక్రయాలు సామాన్యం.

**మిథునం:** కుటుంబంలో ఐకమత్యం ఏర్పడుతుంది. దేవాలయం సందర్శిస్తారు.

**కర్కాటకం:** స్త్రీలకు ఆరోగ్య సమస్యలుంటాయి. సమయస్ఫూర్తితో వ్యవహరిస్తారు.

**సింహం:** ఉత్సాహంగా గడుస్తుంది. బంధు, మిత్రులను కలుసుకుంటారు.

**కన్య:** శుభ వార్తలు వింటారు. విందు-వినోదాల్లో పాల్గొంటారు. ధన యోగం.

**తుల:** కుటుంబ సభ్యులతో ఉత్సాహంగా గడుపుతారు. విలువైన వస్తువులు కొనుగోలు.

**వృశ్చికం:** ఊహించని ధన లాభ సూచనలున్నాయి. అన్ని వ్యవహారాల్లో మీదే పై చేయి.

**ధనుస్సు:** మొండి బకాయిలు వసూలు. వ్యాపారులకు ఆశించిన లాభాలుంటాయి.

**మకరం:** శ్రమకు తగిన ప్రతిఫలం లభిస్తుంది. విశేష వస్తువులు కొనుగోలు.

**కుంభం:** శుభ వార్తలు వింటారు. ఉద్యోగులకు అదనపు ఆదాయం లభిస్తుంది.

**మీనం:** వృత్తి రంగాల్లో వున్నవారికి లాభం. కుటుంబ ఖర్చులు అధికంగా ఉంటాయి.

- పాలకుర్తి సంతోష శర్మ, విజయపురి కాలనీ, హైదరాబాద్

### SINGAM KUIL BLUE SUNDAY
DrawDate on:23/10/22

DAY - SINGAM SERIES Dr No:157
1st Prize Rs.100000/- 869934
2nd Prize Rs.7000/- 61082
3rd Prize Rs.3500/-
04431 07386 15033 16250 16640
26265 27418 44811 77655 95546
4th Prize Rs.200/-
0706 0864 2483 3282 3435 5886 5903
6962 8330 8697
5th Prize Rs.100/-
1487 1715 2182 2789 4853 5098 5286
6205 6280 9438
6th Prize Rs.50/-
0034 1197 2897 4500 6379 7652 9071
0138 1248 3020 4689 6432 7668 9383
0191 1319 3213 4710 6488 7821 9575
0229 1374 3234 5019 6533 8184 9759
0279 1459 3361 5161 6589 8274 9760
0285 1506 3431 5343 6759 8299 9794
0290 1594 3451 5542 6796 8417 9850
0563 1716 3526 5635 6968 8474 9877
0583 1761 3667 5636 7029 8597 9879
0627 1866 3699 5703 7050 8598 9961
0691 2027 3939 5785 7082 8804
0794 2115 3987 5991 7238 8829
0827 2147 4120 6115 7268 8881
1004 2588 4302 6177 7331 8893
1129 2774 4376 6262 7483 9027

DAY - KUIL SERIES Dr No:157
1st Prize Rs.100000/- 452317
2nd Prize Rs.7000/- 59868
3rd Prize Rs.3500/-
00641 32154 35570 43089 46189
56061 60283 68260 78969 91730
4th Prize Rs.200/-
1375 5447 5707 6133 6216 6224 6867
7381 8133 9577
5th Prize Rs.100/-
0012 0123 0475 0564 1419 1613 1652
2982 5772 7585
6th Prize Rs.50/-
0026 1278 2201 3730 4795 7212 8532
0100 1285 2210 3815 4821 7273 8986
0201 1367 2789 3844 5000 7874 9279
0212 1373 2827 3971 5076 7932 9481
0284 1426 2908 4079 5090 7956 9549
0340 1434 3023 4100 5656 8022 9595
0342 1436 3052 4120 5802 8075 9656
0435 1464 3134 4194 6187 8137 9726
0447 1547 3188 4200 6236 8178 9781
0795 1768 3239 4220 6237 8195 9932
0813 1866 3297 4405 6238 8205
0915 1923 3400 4581 6482 8209
1063 1969 3405 4609 6561 8358
1087 2108 3441 4678 6952 8432
1139 2178 3507 4703 7000 8446

### ROSA DEER SILVER SUNDAY
DrawDate on:23/10/22

DAY - ROSA SERIES Dr No:157
1st Prize Rs.100000/- 625149
2nd Prize Rs.7000/- 25177
3rd Prize Rs.3500/-
04918 07458 10708 21163 25977
32520 59878 63927 81452 99789
4th Prize Rs.200/-
0585 0800 1047 1431 1537 3016 3851
6834 7425 9907
5th Prize Rs.100/-
0041 0470 0560 2061 2181 3144 3940
5236 8922 9893
6th Prize Rs.50/-
0038 1498 3120 5589 7025 7983 8754
0270 1598 3206 5665 7060 8094 8778
0279 1707 3368 5685 7097 8161 8985
0392 1729 3384 5745 7150 8177 9148
0488 1846 3503 5798 7181 8192 9150
0612 1916 3618 5969 7218 8256 9402
0621 1932 3637 6175 7257 8321 9527
0634 1995 3856 6349 7290 8375 9569
0745 2063 3857 6449 7334 8505 9581
0979 2203 3904 6458 7395 8539 9680
1275 2381 3947 6597 7534 8607
1278 2584 4411 6633 7543 8620
1288 2682 5139 6912 7813 8639
1398 2778 5468 6919 7875 8663
1474 2951 5532 7015 7958 8734

DAY - DEER SERIES Dr No:157
1st Prize Rs.100000/- 743692
2nd Prize Rs.7000/- 14652
3rd Prize Rs.3500/-
12073 12299 26069 27546 33651
36507 36661 84209 88716 88856
4th Prize Rs.200/-
0256 0516 1693 1797 2179 2365 2566
3309 5065 5928
5th Prize Rs.100/-
1875 2732 3233 3314 4782 6335 6406
8812 9022 9116
6th Prize Rs.50/-
0095 1806 3239 4365 5677 6820 8713
0195 1896 3251 4382 5681 6841 8935
0207 1916 3445 4462 5700 6858 9407
0263 1931 3482 4484 5741 7038 9427
0431 2048 3511 4485 5890 7175 9460
0497 2105 3518 4641 5891 7234 9486
0834 2330 3578 4868 6108 7334 9503
0916 2421 3602 4921 6128 7373 9669
1085 2586 3616 4928 6200 7487 9684
1105 2777 3640 4979 6210 7625 9943
1115 2943 3897 5155 6238 7842
1221 2967 4148 5178 6242 7917
1437 3033 4150 5280 6411 8100
1445 3065 4289 5365 6672 8553
1751 3210 4337 5521 6725 8684

### THANGAM VAIRAM EFFORT SUNDAY
DrawDate on:23/10/22

DAY - THANGAM SERIES Dr No:157
1st Prize Rs.100000/- 234758
2nd Prize Rs.7000/- 61592
3rd Prize Rs.3500/-
00399 13073 21083 24780 26178
62785 67539 73866 80242 85329
4th Prize Rs.200/-
0267 0380 0740 1050 2531 2610 2643
4092 4378 7183
5th Prize Rs.100/-
0827 1625 2031 5202 5660 6341 6475
7801 8016 9511
6th Prize Rs.50/-
0493 2495 3568 5084 6471 7625 9232
0614 2497 3823 5126 6694 7683 9269
0770 2544 3925 5145 6728 7740 9364
0984 2673 4105 5209 6743 7941 9484
1138 2731 4222 5312 6842 7950 9632
1287 2780 4249 5356 6848 8007 9695
1631 2877 4420 5499 6868 8178 9709
1754 2889 4551 5608 6987 8410 9776
1780 2916 4603 5811 7038 8499 9819
1818 2992 4663 6043 7054 8507 9914
1918 3080 4672 6198 7269 8617
2006 3092 4678 6213 7271 8638
2093 3097 4687 6448 7302 8877
2099 3103 4717 6464 7419 9001
2207 3538 5059 6469 7587 9019

DAY - VAIRAM SERIES Dr No:16
1st Prize Rs.50000/- 561273
2nd Prize Rs.7000/- 01377
3rd Prize Rs.3500/-
22476 33967 35839 43489 58910
63041 71865 75653 81201 93901
4th Prize Rs.200/-
0614 1272 1872 3278 4076 4199 4250
4260 7524 9962
5th Prize Rs.100/-
0912 2349 4012 5505 5836 6071 7161
8179 8652 9932
6th Prize Rs.50/-
0001 1576 3383 4809 6457 7638 9297
0048 1599 3391 5054 6473 7733 9343
0240 2165 3504 5222 6654 7806 9358
0298 2234 3647 5268 6765 7807 9443
0299 2253 3699 5347 6939 7907 9542
0458 2341 3770 5449 6944 8001 9577
0484 2358 4121 5474 6970 8190 9684
0716 2373 4128 5476 7053 8536 9845
1032 2500 4141 5560 7148 8538 9967
1040 2517 4150 5574 7187 8607 9979
1094 2533 4222 5959 7225 8627
1103 2743 4328 6086 7253 8630
1287 2983 4443 6130 7265 8750
1337 3188 4594 6176 7422 8882
1392 3239 4632 6179 7461 8972

### NALLANERAM MANI EFFORT SUNDAY
DrawDate on:23/10/22

DAY - NALLANERAM SERIES Dr No:157
1st Prize Rs.50000/- 897447
2nd Prize Rs.7000/- 75582
3rd Prize Rs.3500/-
00025 03789 08786 12160 15724
33303 37473 40519 84562 98397
4th Prize Rs.200/-
0001 0859 1826 3866 5019 6125 6500
6955 8451 9739
5th Prize Rs.100/-
0365 0868 2536 6294 8173 8688 8908
9033 9639 9983
6th Prize Rs.50/-
0205 2380 3742 5209 6428 7723 8912
0420 2412 3790 5265 6546 7812 8961
0713 2515 3818 5374 6622 7864 8971
0782 2805 3822 5474 6725 7940 9070
0934 2923 4108 5520 6759 7975 9091
1341 2982 4137 5790 6826 8011 9180
1585 3006 4156 5838 6858 8023 9264
1611 3190 4160 5842 6914 8177 9279
1797 3210 4170 5979 6995 8237 9322
1808 3307 4282 6090 7196 8263 9627
1870 3356 4419 6134 7258 8421
1882 3581 4463 6311 7443 8544
2115 3660 4619 6318 7498 8577
2238 3661 5052 6331 7580 8681
2287 3708 5133 6377 7587 8734

DAY - MANI SERIES Dr No:16
1st Prize Rs.50000/- 593222
2nd Prize Rs.7000/- 07627
3rd Prize Rs.3500/-
13907 24227 25408 39637 45559
55913 58120 79755 82104 84836
4th Prize Rs.200/-
0476 0637 2528 2626 3495 4491 5435
5850 7217 9230
5th Prize Rs.100/-
0019 0420 0461 6500 6812 7363 7395
9305 9453 9555
6th Prize Rs.50/-
0141 1815 3317 4875 6036 7857 8889
0167 1885 3432 4910 6298 7915 8957
0582 2062 3588 5368 6388 8046 9076
0672 2271 3814 5379 6474 8061 9119
0697 2287 3825 5548 6493 8115 9363
0872 2379 3913 5595 6676 8143 9553
1165 2430 4046 5721 6745 8252 9603
1430 2438 4081 5749 6756 8282 9756
1451 2448 4256 5779 6766 8375 9770
1455 2555 4264 5793 6871 8463 9957
1538 2633 4283 5807 6951 8467
1581 2730 4343 5817 6952 8584
1682 2883 4356 5914 7215 8654
1765 3008 4407 5916 7228 8808
1805 3287 4482 6026 7795 8830

### KUMARAN VISHNU THUNDER SUNDAY
DrawDate on:23/10/22

DAY - KUMARAN SERIES Dr No:157
1st Prize Rs.50000/- 124521
2nd Prize Rs.7000/- 45620
3rd Prize Rs.3500/-
17176 20128 23629 25445 25829
38446 68217 69284 77984 96943
4th Prize Rs.200/-
0249 0952 1895 3369 7026 8014 8076
8325 8703 9312
5th Prize Rs.100/-
0106 1301 1768 2202 3536 4417 5713
7899 8028 8686
6th Prize Rs.50/-
0070 1902 3468 4924 6019 7608 8991
0105 2060 3666 4949 6038 7611 9124
0163 2105 3682 5185 6069 7807 9433
0198 2292 3712 5190 6084 7821 9620
0243 2390 3757 5302 6230 7864 9779
0423 2460 3788 5304 6497 7944 9821
0433 2545 3833 5656 6916 8073 9858
0456 2824 3877 5668 6982 8186 9911
0498 2974 3985 5716 7028 8336 9940
0566 3001 4035 5722 7044 8477 9945
0790 3023 4175 5767 7204 8603
0828 3059 4490 5797 7237 8646
1423 3117 4613 5949 7279 8658
1544 3134 4634 5976 7483 8835
1858 3308 4782 5994 7607 8986

DAY - VISHNU SERIES Dr No:157
1st Prize Rs.50000/- 836439
2nd Prize Rs.7000/- 57850
3rd Prize Rs.3500/-
05856 15835 33651 42300 58997
63920 74671 76501 90257 98842
4th Prize Rs.200/-
1562 2101 2587 2982 4953 5419 5857
9143 9374 9469
5th Prize Rs.100/-
0097 0958 1043 1602 2515 5964 6596
8413 8996 9702
6th Prize Rs.50/-
0000 1414 3192 5414 6574 7797 9320
0053 1612 3267 5686 6727 7801 9360
0274 1620 3409 5775 6777 7823 9398
0282 1705 3435 5777 6860 8245 9410
0300 1969 3599 5885 6879 8374 9538
0333 2145 3661 5886 6889 8394 9711
0349 2178 4074 5887 7050 8583 9726
0407 2511 4186 5977 7111 8610 9772
0682 2559 4437 5993 7157 8862 9878
0839 2592 4684 6097 7195 8904 9940
1196 2644 4811 6135 7202 9090
1206 2802 4997 6292 7394 9128
1260 2827 5091 6328 7516 9144
1323 3094 5119 6357 7675 9178
1401 3129 5375 6415 7687 9249

### SWARNALAXMI LION RUBY SUNDAY
DrawDate on:23/10/22

SWARNALAXMI SERIES Dr No:157
1st Prize Rs.50000/- 625798
2nd Prize Rs.7000/- 36692
3rd Prize Rs.3500/-
14336 25498 36109 47329 58414
58901 69821 71606 82407 93629
4th Prize Rs.200/-
0900 1037 1150 5164 5908 6103 6233
6920 7682 9975
5th Prize Rs.100/-
0655 2888 3469 3491 3694 5201 6147
6293 7068 8226
6th Prize Rs.50/-
0020 1707 3552 5215 6322 8088 8960
0107 1766 3711 5270 6323 8194 9001
0155 1888 3796 5362 6340 8335 9280
0305 1902 4085 5548 6428 8365 9319
0384 1921 4088 5614 6532 8409 9379
0455 1953 4107 5759 6555 8424 9481
0550 2030 4144 5947 6637 8479 9544
0683 2496 4274 5957 7057 8502 9601
0916 2529 4530 6187 7075 8590 9662
0979 2846 4549 6217 7174 8630 9754
1173 3025 4639 6269 7236 8729
1280 3038 4714 6301 7283 8732
1323 3281 4881 6302 7409 8796
1563 3503 5066 6303 7771 8838
1648 3524 5081 6321 8070 8915

DAY - LION SERIES Dr No:16
1st Prize Rs.50000/- 357477
2nd Prize Rs.7000/- 24875
3rd Prize Rs.3500/-
13946 24606 35134 46680 57287
57907 68565 79820 81718 92205
4th Prize Rs.200/-
0501 3632 4137 5266 5689 5714 6663
6707 7026 7871
5th Prize Rs.100/-
0367 0629 0823 1073 2579 3761 4505
6692 7031 9675
6th Prize Rs.50/-
0396 1610 3578 4527 6269 7441 8739
0401 1666 3601 4727 6436 7494 8764
0531 1894 3689 4772 6454 7531 8949
0554 1973 3735 5168 6584 7734 8957
0607 2043 3753 5287 6642 7809 9023
0635 2109 3835 5408 6776 7961 9076
0661 2360 3857 5579 6785 8075 9159
0893 2553 3887 5586 6914 8144 9330
1008 2761 3899 5587 6933 8325 9384
1036 3059 3930 5595 7016 8375 9693
1068 3087 4033 5630 7091 8512
1160 3299 4091 5659 7164 8532
1217 3379 4257 6057 7386 8534
1328 3406 4389 6152 7390 8582
1365 3564 4403 6185 7419 8697

# లోన్ యాప్‌లో రుణం తీసుకోవడమే పాపమా!

## రూ.6 వేలు రుణం పొంది రూ.20 వేలు చెల్లించినా తప్పని వేధింపులు

### పోలీసులను ఆశ్రయించిన బాధిత మహిళ

### నలుగురు నిందితులను అరెస్టు చేసిన టుటౌన్ పోలీసులు



వివరాలను వెల్లడిస్తున్న డిఎస్పీ సుధాకర్‌రెడ్డి, ఇన్స్‌పెక్టర్ యతీంద్రలు

**చిత్తూరు, అక్టోబరు 23 ప్రభాతవార్త:** లోన్ యాప్స్ ద్వారా రుణం తీసుకోవడమే ఓ మహిళ చేసిన తప్పుగా మారింది. 6 వేల రూపాయల రుణం తీసుకొని వడ్డీతో కలిపి 20 వేల రూపాయలు తిరిగి చెల్లించినా లోన్ యాప్స్‌కు చెందిన నలుగురు వ్యక్తులు ఆమె నుండి మరింత డబ్బులు వసూలు చేయాలని వేధించడం ప్రారంభించారు. తమకు డబ్బులు చెల్లించకుంటే మార్ఫింగ్ నగ్న ఫోటోలను బంధుమిత్రులకు పంపుతామని బెదిరించడంతో ఆ మహిళ చిత్తూరు టుటౌన్ పోలీసులను ఆశ్రయించి ఫిర్యాదు చేసింది. ఈ ఫిర్యాదు స్వీకరించి కేసు దర్యాప్తు చేపట్టిన టుటౌన్ పోలీసులు మహిళలు లోన్‌యాప్స్ పేరుతో వేధిస్తున్న నలురుగు వ్యక్తులను ఆదివారం అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు. చిత్తూరు నగర డిఎస్పీ సుధాకర్‌రెడ్డి ఆదివారం చిత్తూరు టుటౌన్‌లో ఇన్స్‌పెక్టర్ యతీంద్రతో కలిసి ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఈ లోన్ యాప్స్ వేధింపుల వ్యవహారంను వివరించారు. చిత్తూరు నగరం గిరింపేటకు చెందిన ఓ మహిళ క్లియర్ లోన్ యాప్ ద్వారా ఈ ఏడాది మార్చి 22న పొందింది. ఈ మొత్తంకు వడ్డీతో కలిపి ఆమె మార్చి 29వ తేదీ నాటికి 10,170 రూపాయలు చెల్లించింది.

అయినప్పటికీ కొంతమంది క్లియర్ లోన్ యాప్‌లో పని చేసే సిబ్బంది లోన్ మొత్తం తమకు చేరలేదని ఆమెను పదే పదే వేధిస్తూ అసభ్యకరమైన పదజాలంతో దూషిస్తూ అసభ్య కరమైన మెసేజ్‌లు పంపుతూ ఆమె ఫోటోను మార్ఫింగ్ చేసి నగ్న చిత్రాలుగా మార్చి ఆ ఫోటోలను ఆమె బంధుమిత్రులకు పంపి ఆమె నుండి 20,840 రూపాయలను వసూలు చేశారు. ఈ వేధింపులు తట్టుకోలేక ఆమె చిత్తూరు టుటౌన్ పోలీసులకు ఫిర్యాదు చేసింది. ఈ కేసు సీరియస్‌నెస్ గుర్తించిన ఎస్పీ రిశాంత్‌రెడ్డి సత్వరం కేసు చేధించి బాధిత మహిళకు న్యాయం చేయాలని చిత్తూరు నగర డిఎస్పీ సుధాకర్‌రెడ్డిని ఆదేశించడంతో టుటౌన్ ఇన్స్‌పెక్టర్ యతీంద్రలతో పాటు ఎస్ఐలు మల్లికార్జున్, లోకేష్, సిబ్బంది సాంకేతిక పరిజ్ఞానం ఉపయోగించి నలుగురు నిందితులను పట్టుకొని వారినుండి 20 వేల రూపాయలు, ఒక లాప్‌టాప్‌ను స్వాధీనం చేసుకొన్నారు. ఈ కేసులో నిందితులుగా వున్న ఉత్తరప్రదేశ్ రాష్ట్రంకు చెందిన దేవేంద్రకుమార్(25), ధర్మేంధర్ సింగ్ (26). ప్రశాంత్‌గౌతమ్ (23), హర్యానాకు చెందిన లిలూశర్మ(27)ల కదలికలనుఫోన్ నెంబర్లు, వాట్సాప్ నెంబర్లు, బ్యాంకు అకౌంట్ల ఆధారంగా ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం ఉపయోగించి గుర్తించారు. ఈ క్రమంలో బాధిత మహిళ నుండి మరింత ఎక్కువ డబ్బులు వసూలు చేయాలని నిర్ణయించిన ఈ నలుగురు నిందితులు శనివారం మధ్యాహ్నం చిత్తూరు రైల్వే స్టేషన్‌కు వచ్చారని పోలీసులు గుర్తించారు.

పోలీసులు రంగంలోకి దిగి నలుగురు నిందితులను అరెస్టు చేసి విచారించగా ఆసక్తికర విషయాలు వెలుగుచూశాయి. ఈ కేసులో వున్న నలుగురు నిందితులు వివిధ లోన్ యాప్స్ కంపెనీలో పని చేసి ఆ అనుభవంతో ఒక గ్రూప్‌గా ఏర్పడి సదరు కంపెనీల్లో రుణాలు పొందిన వారి జాబితాను దొంగలించారు. వీరు క్లియర్ లోన్, ఇసీ క్రెడిట్, రూపీవే, పేమీ లోన్, ఏఎలోన్, గోల్డెన్ రూపీ, జితూలోన్, పిర్మమెంట్ కాయిన్‌లోన్ అనే తప్పుడు యాప్స్ నుండి రుణాలు తీసుకొన్న వ్యక్తులు రుణం చెల్లించలేదని, దూషిస్తూ అసభ్య పదజాలంలో వేధిస్తూ, అసభ్యకరమైన మెసేజ్‌లు పంపి రుణం తిరిగి చెల్లించకుంటే రుణం పొందిన వారి ఫోటోలను మార్ఫింగ్ చేసి నగ్న చిత్రాలుగా మార్చి బంధుమిత్రులకు వారి నగ్న చిత్రాలను వాట్సాప్ ద్వారా పంపుతామని రుణం పొందిన వారి నుండి భారీగా డబ్బులు వసూలు చేసేవారు. పోలీసులు ముద్దాయిల సెల్‌ఫోన్లు పరిశీలించగా వారి వద్ద లోన్ తీసుకొన్న సుమారు 3 వేల మంది కస్టమర్ల జాబితా వెలుగు చూసింది.

ఈ సెల్ ఫోన్లలో పలు కస్టమర్లకు సంబంధించి నిందితులు మాట్లాడిన అసభ్య పదజాలంతో పాటు అసభ్యకరమైన మెసేజ్‌లను పోలీసులు గుర్తించారు. ఈ మేరకు చిత్తూరు టుటౌన్ ఇన్స్‌పెక్టర్ యతీంత్ర, ఎస్ఐలు మలికార్జున్, లోకేష్‌లు నలుగురు నిందితులను అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు. నిందితులను పట్టుకోవడంలో కీలకంగా వ్యవహరించిన టుటౌన్ ఇన్స్‌పెక్టర్ యతీంద్ర, ఎస్ఐలు లోకేష్, మల్లికార్జునలు, సిబ్బంది గోవిందరావు, జయచంద్ర, ధరణి కుమార్, సుధీర్, రాజేష్, శివకుమార్‌లను చిత్తూరు నగర డిఎస్పీ సుధాకర్‌రెడ్డి అభినందించారు.



# నేడు దీపావళి ఆస్థానం

### ఆర్జితసేవలు రద్దు, రేపు ఆలయం 12గంటలు మూసివేత

**తిరుమల,అక్టోబరు 23ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగప్రత్యక్షదైవమ్ శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయంలో నేడు సోమవారం "దీపావళి ఆస్థానం" శాస్త్రోక్తంగా నిర్వహించనుంది. దీపావళిరోజు ఉదయం 7గంటల నుంచి 9గంటల వరకు బంగారువాకిలిలోని ఘంటామండపంలో దీపావళి ఆస్థానం జరుగుతుంది. ఆస్థానంలో భాగంగా శ్రీదేవిభూదేవిలతో కలసి మలయప్ప స్వామి ఘంటామండపంలో ఏర్పాటుచేసిన సర్వభూపాలత వాహనంలో గరుడాళ్వార్‌కు అభిముఖంగా వేంచేపుచేస్తారు.

సేనాధిపతి విశ్వక్సేనులవారిని స్వామివారి ఎడమపక్కన మరొక పీఠంపై దక్షిణ అభిముఖంగా వేంచేపుచేస్తారు. అనంతరం స్వామివారికి ప్రత్యేక పూజ, హారతి, ప్రసాద నివేదనలను అర్చకులు ఆగమోక్తంగా నిర్వహిస్తారు. అదేరోజు సాయంత్రం 5గంటల నుంచి 7గంటల వరకు మలయప్పస్వామి ఉభయ నాంచారులతో కలసి సహస్రదీపాలంకరణ సేవలో పాల్గొని, ఆలయ నాలుగు మాఢ వీధుల్లో ఊరేగుతారు.

దీపావళి ఆస్థానంతో ఆలయంలో జరిగే కల్యాణోత్సవం, ఊంజల్‌సేవ, ఆర్జిత బ్రహ్మోత్సవం సేవలను టిటిడి రద్దుచేసింది. కాగా రేపు సూర్యగ్రహణం కారణంగా 12గంటలు ఆలయాన్ని మూసివేయనున్నారు. మంగళవారం ఉదయం 8.11గంటల నుంచి రాత్రి 7.30గంటల వరకు తిరుమల శ్రీవారి ఆలయ తలుపులు మూసివేస్తారు.

# 25న శివయ్యకు శాంతి అభిషేకం

**శ్రీకాళహస్తి,అక్టోబర్ 23 ప్రభాతవార్త:** శ్రీకాళహస్తీశ్వరాలయంలో గ్రహణ కాలాల్లో శాంతి అభిషేకాలు నిర్వహించటం ఆనవాయితి. ఈ నేపథ్యంలో ఈనెల 25న దక్షిణ కైలాసంగా ప్రఖ్యాతి గాంచిన శ్రీకాళహస్తీశ్వరాలయంలో వెలసిన స్వయంభువు వాయు లింగేశ్వరుని సన్నిధిలో 'శాంతి అభిషేకాలు' నిర్వహించుటకు సన్నాహాలు జరుగుతున్నాయి. ఈ మేరకు ఆదివారం ఆలయ కార్యనిర్వహణాధికారి వి కె సాగర్‌బాబు మాట్లాడుతూ శాంతి అభిషేకాల్లో పాల్గొని స్వామి అమ్మవార్లను దర్శించుకోవాలని దోషాలను పోగొట్టుకోవాలని సూచించారు. ఆలయ అర్చకులు, పౌరోహితులు, వేదపండితులతో చర్చించిన మీదట నిర్ణయం తీసుకున్నామని వివరించారు. సాధారణంగా ఏ ఆలయంలో అయినా గ్రహణం సందర్భంగా ఆలయాలను మూసివేసి గ్రహణం వీడిన తరువాత శుద్ధి చేసి పూజలు, అభిషేకాలు జరపటం ఆనవాయితి అని వివరించారు. కానీ శ్రీకాళహస్తీశ్వరాలయంలో మాత్రం గ్రహణ కాలంలో అభిషేకాలు జరిపి శాంతి చేకూర్చటం జరుగుతుందన్నారు. స్థానిక అర్చకులు అందించిన సమాచారం మేరకు గ్రహణం అంటే ఇబ్బంది అని అర్థం. సమస్య వచ్చినపుడు నివృతి అవసరం అని కాబట్టి గ్రహణం సమయంలో 'శాంతి అభిషేకాలు నిర్వహించటం ఆనవాయితి అని ఈ నేపథ్యంలో ఈనెల 25న మంగళవారం సాయంత్రం 5.11 గంటల నుంచి 6.27వరకు సూర్యగ్రహణం కాబట్టి స్పర్శ కాలంలో సాయంతం 5.11 గంటలకు దేవేరి జ్ఞాన ప్రసూనాంబ అమ్మవారికి, స్వామి వారికి అభిషేకం నిర్వహిస్తామన్నారు.

స్పర్శకాలం సాయంత్రం 5.11 గంటలని మధ్య కాలం సాయంత్రం 5.46 గంటలని, మోక్షకాలం సాయంత్రం 6.27 గంటలని వివరించారు. అయితే ఆలయంలో యథావిధిగా అభిషేకాలు, రాహుకేతు దోష నివారణ పూజలు యథావిధిగా నిర్వహించబడుతుందన్నారు. నాల్గవ కాలం అభిషేకం దేవస్థానం నిర్వహిస్తామన్నారు.



# శారదా పీఠాధిపతిని దర్శించిన మాజీమంత్రి శిద్దా

**విశాఖపట్నం (అల్లిపురం), అక్టోబరు 23, ప్రభాతవార్త :** హైదరాబాద్ చందానగర్ శ్రీ వెంకటేశ్వరస్వామి వారి ఆలయ సముదాయంలో విశాఖ శ్రీశారదా పీఠాధిపతులు స్వరూపానందేంద్ర సరస్వతి, మహాస్వామి, ఉత్తరాధికారి స్మాత్మనందేంద్ర స్వామి వారిని దర్శించుకొని వారినుంచి ఆశీస్సులు అందుకున్న రాష్ట్ర మాజీ మంత్రి వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు శిద్దా రాఘవరావు ఈ సందర్భంగా స్వరూపానందేంద్ర సరస్వతీ మహాస్వామి శిద్దా రాఘవరావును ఆశీర్వదించి స్వామి వారి శేషవస్త్రాలు బహుకరించి తీర్థప్రసాదాలు వారికి అందజేశారు.

# ఆధ్యాత్మిక నగరంలో పడకేసిన పర్యాటక కేంద్రం

## హరిత హోటల్స్ ప్రాధాన్యత ఏదీ?



**ప్రభాతవార్తప్రతినిధి-తిరుమల:** ప్రపంచయాత్రాస్థలంగా, ప్రసిద్ధ ఆధ్యాత్మిక క్షేత్రంగా అలరారుతున్న తిరుపతిలో పర్యాటకకేంద్రం పడకేసిందనే విమర్శలు బలంగా వినిపిస్తున్నాయి. అందుకు తగ్గట్లు పర్యాటకకేంద్రంగా తీర్చిదిద్దాల్సిన తిరుపతిని కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు వైఫల్యం చెందాయని ఆరోపణలు లేకపోలేదు. ఏడుకొండల శ్రీవేంకటేశ్వరస్వామి దర్శనార్థం ప్రతిరోజూ లక్షమంది వరకు భక్తులు తిరుమలకు వస్తున్నారు. తిరుపతిలో అందుకు తగ్గట్లు పర్యాటకశాఖ కూడా 10వేలమందికి సరిపడేలా హోటల్‌ను నిర్మించేందుకు కార్యాచరణ రూపొందించి ఐదంతస్థుల భవనాన్ని నిర్మించింది. తిరుపతి అలిపిరి సమీపంలో రుయా ఆస్పత్రి వద్ద సుమారు 14కోట్ల రూపాయలు వ్యయంతో పర్యాటకశాఖ హోటల్ భవనాలను నిర్మించింది. అయితే ఈ భవనాలు పూర్తికాకుండానే ఎక్కడ పనులు అక్కడ అర్థాంతరంగా ఆగిపోయాయి. సాక్షాత్తు జిల్లాకు చెందిన పర్యాటక శాఖామంత్రి, నగరి ఎమ్మెల్యే ఆర్‌కె రోజా ఉన్నా ఈ పర్యాటకశాఖ అభివృద్ధిపై. భక్తులకు, యాత్రికులకు సౌకర్యాల కల్పనపై దృష్టి పెట్టలేదని రాయలసీమ పోరాట సమితి కన్వీనర్, శ్రీవారి భక్తుడు పి.నవీన్‌కుమార్‌రెడ్డి విమర్శించారు.

తిరుపతి ఆధ్యాత్మిక క్షేత్రం కావడం..ఇక్కడకు 60వేలమంది వరకు భక్తులు,యాత్రికులు వస్తున్నారు. వీరికి తిరుమలలో వసతి సదుపాయాలు సరిపోవడం లేదు. తిరుపతిలోనే వసతి కల్పించేలా టిటిడి యోచన చేస్తోంది. ఇప్పుడు అందుకు తగ్గట్లు పర్యాటకశాఖ కూడా తమకు చెందిన సొంత స్థలాలు అలిపిరి జూపార్కు మార్గంలో ఖాళీస్థలం ఉంది. ఈ స్థలంలో "ఫంక్షన్‌హాల్, కన్వెన్షన్ సెంటర్"లు ఏర్పాటుచేసి తిరుమలలో వివాహాలు చేసుకోలేని వారు తిరుపతిలో శ్రీవారి పాదాలచెంత వివాహాలు జరిపించుకునే సదుపాయం కల్పించవచ్చు. దీనివల్ల పర్యాటకశాఖకు ఆదాయం కూడా చేకూరుతుంది. తిరుపతిలో పర్యాటకశాఖ అభివృద్ధి జరిగితే ప్రత్యక్షంగా, పరోక్షంగా 5వేలమందికి ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించే అవకాశం ఉంటుంది. తిరుపతి నగర శివార్లలో ప్రైవేటు హోటల్స్ పుట్టగొడుగుల్లా పుట్టుకొస్తున్నాయి. పర్యాటకశాఖ తమవంతుగా హోటళ్ళు, భవనాలను నిర్మించి యాత్రికులకు సదుపాయం కల్పించగలిగితే ఆదాయం కూడా రెట్టింపవుతుంది.

సంబంధిత శాఖామంత్రిగా ఆర్‌కె రోజా ఆ దిశగా చూడాల్సిన అవసరం ఉందని పలువురు యాత్రికులు కోరుతున్నారు. చిత్తూరు, తిరుపతి జిల్లాల్లో హరిత హోటళ్లు పనిచేయకపోయినా మంత్రి చర్యలు తీసుకోవడంలేదని నవీన్‌కుమార్ రెడ్డి ఆరోపించారు. తిరుపతి పరిసరాల్లో పర్యాటకశాఖ ఆధ్వర్యంలో హరిత హోటళ్లు నిర్మాణం, యాత్రికులకు వసతి సదుపాయాంపై ప్రభుత్వం దృష్టి పెట్టాలని పలువురు కోరుతూన్నారు.



# ఏడుకొండలు భక్తులతో కిటకిట

**తిరుమల,అక్టోబరు 23 ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగప్రత్యక్షదైవమ్ శ్రీవేంకటేశ్వరస్వామి దర్శనార్థం భక్తులు తిరుమలకు చేరుకోవడంతో ఆదివారం ఉదయానికి కొండ కిటకిటలాడుతోంది. ఉదయం 6గంటలకే తిరుమలలో భక్తులు పోటెత్తారు. ఉదయానికే తిరుమలలో వైకుంఠం-1,2 క్యూకాంప్లెక్స్‌లు నిండిపోయాయి. సాధారణ సర్వదర్శనం కోసం 12గంటలు సమయం పడుతోంది. సాయంత్రం వరకు 55వేలమంది భక్తులకు మహాలఘు దర్శనం చేయించారు.

# లంపీస్కిన్ నివారణకు 25 వేల వ్యాక్సిన్ డోసులు

### ఇన్‌చార్జి డిప్యూటీ డైరక్టర్ డి.యస్.ఎన్.ప్రసాద్



**రాజవొమ్మంగి, అక్టోబరు 23, ప్రభాతవార్త:** ఈనెల 20 తేదీన వార్త మెయిన్‌లో వచ్చిన " అల్లూరి జిల్లాలో లంపీస్కిన్" అంటూ వచ్చిన వార్తకు పశువైద్యశాఖ ఉన్నత స్థాయి అధికారులు స్పందించారు. వ్యాక్సిన్ లేకుండా తెల్లజాతి పశువుల శరీరంపై భాగంలో బొబ్బలు వచ్చిపుండ్లుగా మారుతున్నాయంటూ వార్తలో వెల్లడించడం జరిగింది. 22 తేదీన ఈవ్యాధి నివారణకు 25 వేల గోట్ పాక్స్ అనే వ్యాక్సిన్ వచ్చిందన్నారు. రంపచోడవరం, చింతూరు డివిజన్లలో ఒక లక్ష తెల్లజాతి పశువులు ఉండగా, 25 వేలు గోట్ పాక్స్ వ్యాక్సిన్ డోసులు మొదటవిడతగా వచ్చాయన్నారు. 11 మండలాల్లో 128 మంది సచివాలయ అగ్రికల్చర్ అసిస్టెంట్లు ఉన్నారన్నారు. 11 మండలాల్లో పశువైద్యులు కొరత ఉందన్నారు. 19 మంది వైద్యులకు ఏడుగురు మాత్రమే వైద్యులు ఉన్నారన్నారు. మిగతా వ్యాక్సిన్ కాకినాడ వస్తుందని, అక్కడకు వెళ్లి తీసుకుని వస్తామని డా.డి.యస్.యన్.ప్రసాద్ వెల్లడించారు. లంపీస్కిన్ వ్యాధి సోకిన పశువుల్లో జ్వరానికి గురై మేతను తినవని అన్నారు. 23 తేదీన రాజవొమ్మంగి మండలంలో గల గింజర్తి, తంటికొండ, సుబ్బంపాడు, చికిలింత, రాజవొమ్మంగి, దోనెలపాలెం గ్రామాల్లో సుమారు 250 తెల్లజాతి పశువులకు గోట్ పాక్స్ వాక్సిన్ వేసినట్లు రాజవొమ్మంగి పశువైద్యాధికారి డా.తరుణ్ తెలిపారు. ఈకార్యక్రమంలో సర్పంచులు ఆగూరి శుభలక్ష్మి, సవిరాల చంద్రుడు, చీడి శివ, ఆర్ఎల్‌యు అసిస్టెంట్ అనుసూరి లక్ష్మణరావు, సచివాలయ సహాయకులు సోముల కిషోర్, ప్రవీణ్, రవి, చిన్నయ్య పాల్గొన్నారు.

# కట్టలేరు వాగుపై త్వరలో నిర్మాణ పనులు ప్రారంభం

### ఎమ్మెల్యే కె.రక్షణనిధి వెల్లడి



**ఎ కొండూరు, అక్టోబరు 22, ప్రభాతవార్త :** ఎన్‌టిఆర్ జిల్లా తిరువూరు నియోజకవర్గం గంపలగూడెం మండలం వినగడప కట్టలేరు వాగుపై హైలెవెల్ బ్రిడ్జి నిర్మాణానికి రూ.26కోట్ల వ్యయంతో అతి త్వరలో పనులు ప్రారంభించనున్నట్లు తిరువూరు ఎమ్మెల్యే కొక్కిలిగడ్డ రక్షణనిధి ఆదివారం పార్టీ కార్యాలయంలో జరిగిన ప్రెస్‌మీట్‌లో తెలిపారు. ఈ కట్టలేరు వాగుపై హైలెవెల్ బ్రిడ్జి నిర్మాణం చేపట్టేది మేమే.. పూర్తి చేసేదికూడా మా ప్రభుత్వమేనని ఎమ్మెల్యే ఉద్ఘాటించారు. గత మూడేళ్ల నుండి ఎగువ ప్రాంతాల్లో కురుస్తున్న భారీ వర్షాలు వరదలకు వంతెన రహదారి ధ్వంసం కావడం, ప్రజల సౌకర్యార్థం తాత్కాలికంగా పునర్నిర్మించడం జరిగిందన్నారు. ఈ కట్టలేరు వాగుపై బ్రిడ్జి నిర్మాణం అంశంపై గత తెలుగుదేశం ప్రభుత్వం హామీలను గుర్తు చేస్తూ, ప్రతిపక్ష పార్టీలు చేస్తున్న విమర్శలను ఆరోపణలను ఎమ్మెల్యే రక్షణనిధి తీవ్రంగా ఖండించారు. నూజివీడు - గంపలగూడెం ఆర్ అండ్ బి రాష్ట్ర రహదారిపై ఉన్న ఈ కట్టలేరు ఏరుపై ఈ ప్రాంత ప్రజలు వ్యాపారులు, ఉద్యోగులు, విద్యార్థులు ఇబ్బందులు పడకుండా వారం రోజుల్లో రాకపోకలు సాగించే విధంగా వంతెనపై తాత్కాలిక రోడ్డు (అప్రోచ్) నిర్మాణం చేస్తామని ఎమ్మెల్యే రక్షణనిధి పేర్కొన్నారు.

# షార్‌లో అందరి చూపు మిట్టల్ పైనే

**శ్రీహరికోట (తడ), అక్టోబరు 23 ప్రభాతవార్త:** శ్రీహరికోట నుంచి రాకెట్ ప్రయోగాన్ని ఇస్రో శాస్త్రవేత్తలు విజయవంతంగా నిర్వహిస్తే అందరి కళ్లు మాత్రం వన్‌వెబ్ ఇండియా భాగస్వామి సునీల్ భరత్ మిట్టల్‌పై పడింది. భారతదేశానికి చెందిన భారతి ఎంటర్‌ప్రైజస్ ఫౌండర్ మరియు ఛైర్మన్ అయిన మిట్టల్ ఈ ప్రయోగంలో కీలకంగా మారారు. యూకేకి చెందిన వన్‌వెబ్ ఇండియా సంస్థ భాగస్వామి అయిన ఆయన శ్రీహరికోటకు కుటుంబ సమేతంగా వచ్చి రాకెట్ ప్రయోగాన్ని వీక్షించారు. ఈ సందర్భంగా ఇస్రో ఛైర్మన్‌తో పాటు మీడియా సమావేశంలో పాల్గొన్నారు. అర్ధరాత్రి దాటడంతో మీడియా ప్రతినిధులు ఆయనకు హ్యాపీ బర్త్‌డే చెప్పారు.

ఆదివారం ఆయన పుట్టిన రోజు. షార్‌లోనే ఒక గెస్ట్ హౌస్‌లో ఆదివారం కుటుంబ సన్నిహితుల సమక్షంలో పుట్టిన రోజు వేడుకలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఎల్‌వీఎం3 ఎం2 రాకెట్ నమూనాతో కూడిన కేకు ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. సునీల్‌మిట్టల్‌కు పలువురు శాస్త్రవేత్తలు కూడా శుభాకాంక్షలు తెలిపారు.



ఆదివారం పుట్టిన రోజు సందర్భంగా రాకెట్ నమూనాతో కూడిన కేకు వద్ద సునీల్ మిట్టల్

ఒక ప్రముఖ సంస్థ యజమాని అయిన సునీల్‌మిట్టల్ ఆధ్వర్యంలో దేశంలో 5జీ వంటి సేవలు మరింత అందుబాటులోకి వచ్చేందుకు ఈ ఉపగ్రహాల ప్రయోగం కారణమవుతుందని పలువురు ఆకాంక్షిస్తున్నారు.

# తిరుమల బస్సులకు ఏదీ ప్రత్యేకత!

## శంఖు చక్రనామాలు కనుమరుగు




**ప్రభాతవార్తప్రతినిధి-తిరుమల:** ప్రపంచప్రసిద్ధ పుణ్యక్షేత్రం తిరుమలకొండకు ప్రయాణీకులను చేరవేసేందుకు ప్రధాన మార్గాలైన ఆర్టీసి బస్సులు కీలకం. సాక్షాత్తు ఏడుకొండల వెంకన్న దర్శనానికి గతంలో దేశంలోని అనేకప్రాంతాల నుంచి తిరుమలకు వచ్చే సామాన్య భక్తులు సులభంగా కొండకు నడిచే ఆర్టీసి బస్సులను గుర్తించేలా ,బస్సు ముందుభాగంలో శంఖుచక్రనామాలు ఉండేవి. ఈ గుర్తులతోనే ఒకప్పుడు సామాన్య భక్తులు, గ్రామీణప్రాంత ప్రజలు తిరుమల బస్సు అంటూ ఠక్కున గుర్తుకొచ్చేలా ఉండేది. ఈ గుర్తులను ఆర్టీసి అధికారులు రానురాను చెరిపివేసేలా పనితీరు మారింది. ఇప్పుడు ఆపదమొక్కుల వాడు... అనాథరక్షకుడు ఏడుకొండల వేంకటేశ్వర స్వామి దర్శనానికి దేశవిదేశాల నుంచి తిరుమలకు వస్తున్న భక్తుల సంఖ్య అనూహ్యంగా పెరిగింది. వీరిలో దేశంలోని పలు రాష్ట్రాల నుంచి వస్తున్న వాళ్ళు కూడా ఉన్నారు.

గ్రామీణ ప్రాంతాల నుంచి తమ మొక్కులు తీర్చుకునేందుకు వస్తున్న భక్తుల్లో ఊరిపేర్లున్న బోర్డులు చదవలేనివారు ఉంటారు. అలాంటి వాళ్ళు సులభంగా తెలుసుకునేలా గతంలో ఆర్టీసి అధికారులు తిరుమల-తిరుపతి మధ్య నడిచే బస్సులకే గాక ఈ డిపోల పరిధిలో బయట ప్రాంతాలు, బయటి రాష్ట్రాలనుంచి తిరుమలకు వచ్చేవాటికి కూడా శంఖుచక్రనామాలు గుర్తు ఉండేవి. ఈ గుర్తులను బట్టి కొండ బస్సు అనే వారు. దీంతో కొండకు నడిచే ఆర్టీసి బస్సులను సులభంగా గుర్తించ వారు. అయితే ఆర్టీసి బస్సుల్లో మార్పులు, ఏడాదికేడాది కొత్త బస్సులు వస్తున్నా ఆచారం మాత్రం పాటించడంలేదు. పూర్తిగా భక్తి భావం మరచిపోయి భక్తులకు తిరుమల బస్సులు తెలిసేలా చూడాల్సిన వాళ్ల ఏదో మొక్కుబడిగా ఆదాయం వస్తే చాలని బస్సులను నడుపుతున్నారు. తిరుమల-తిరుపతి మధ్య ప్రస్తుతం 450వరకు ఆర్టీసి బస్సులు నడుస్తున్నాయి. ఇందులో తిరుమల డిపో, తిరుపతి, అలిపిరి, మంగళం డిపోలు స్థానికంగాఉన్నా పుత్తూరు, సత్యవేడు, శ్రీకాళహస్తి. చిత్తూరు 1,2, డిపోలు, పలమనేరు, కుప్పం, మదనపల్లి 1,2 డిపోలు, పుంగనూరు, వెంకటగిరి, గూడూరుడిపోల నుంచి సప్తగిరి ఎక్స్‌ప్రెస్ బస్సులు నేరుగా తిరుమలకు రాకపోకలు ఉన్నాయి. ఈ బస్సులను గ్రామీణప్రాంత ప్రజలు గుర్తించేలా శంఖుచక్రనామాలు ఉండాలి. అయితే ఇవన్నీ కనుమరుగయ్యాయి. ఇప్పటికైనా ఆర్టీసి అధికారులు తిరుమలకు నడిచే ఆర్టీసి బస్సులకు శంఖుచక్రనామాలు గుర్తులేసేలా చూడాలని భక్తులు కోరుతున్నారు.

# సిఎం జగన్‌కు ఆర్.నారాయణమూర్తి కృతజ్ఞతలు

**విజయవాడ,అక్టోబరు23,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా వివిధ రంగాల్లోని ద్రష్టలకు అందిస్తున్న డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి జీవన సాఫల్య పురస్కారం చలనచిత్రరంగంలో విఖ్యాతదర్శకులు, నటులు కె.విశ్వనాథ్, ఆర్.నారాయణ మూర్తిలకు లభించాయి. ఈ పురస్కారం తనకు రావడం పట్ల డైరెక్టర్, కథానాయకుడు, సంగీత దర్శకుడు, నిర్మాత ఆర్.నారాయణమూర్తి స్పందించారు. తనకు ఈ ప్రతిష్టాత్మక అవార్డుకు ఎంపిక చేయడం ఎంతో ఆనందంగా ఉందని ఆయన వ్యాఖ్యానించారు. ముఖ్యంగా తెలుగు చలనచిత్ర పరిశ్రమ గర్వించదగిన మహా దర్శకులు కళా తపస్వి కె.విశ్వనాథ్‌తో పాటుగా తనకు ఈ అవార్డు పట్ల సిఎం జగన్‌కు ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. భారతీయ సంప్రదాయకరీతి, సాహిత్య, సంగీత కళా విశిష్టతను వివరిస్తూ తనదైన రీతిలో సామాజిక అభ్యుదయ సందేశాన్ని అందించిన దిట్ట విశ్వనాథ్, అదే సందర్భంలో వర్తమాన సామాజికంశాలపై కథలను ఎంచుకుని చిత్రాలను నిర్మించడంలో ఆర్.నారాయణమూర్తి నేర్పరి. పెట్టుబడిదారీ విధానాలు, బహుళ జాతి సంస్థల పెత్తనం, రైతుల దీనత్వం, నిరుద్యోగం, విప్లవం తదితరంశాలను అంతర్లీనంగా తీసుకుని ఆర్.నారాయణమూర్తి 30దాకా చిత్రాలు నిర్మించారు. దాసరి నారాయణరావు ద్వారా వెండతెరకు పరిచయం చేసిన ఆర్,నారాయణమూర్తి ఆయన దర్శకత్వంలో వచ్చిన నీడద్వారా గుర్తింపు పొందారు. అనంతరం అర్థరాత్రి స్వాతంత్ర్యం చిత్రాన్ని తానే దర్శకుడుగా నిర్మించారు. దర్శకుడు టీ,కృష్ణ ఈ చిత్రంలో ప్రధాన పాత్రలో నటించారు. ఆయన పలు చిత్రాలు సామాజికంశాలుగానే నిర్మించారు. ఆయన చిత్రాలు స్టార్‌గా వెలుగొందుతున్న కథానాయకుల చిత్రాలకు మించి కలెక్షన్లు సాధించిన సందర్భంగా ఉన్నాయి, ఇటీవల కొంత కాలం నుంచి ఆయన చిత్రాలు ఆశించిన స్థాయిలో విజయం సాధించడంలేదు. ఆయన తనదైన శైలిలో సినిమాలు నిర్మిస్తున్నారు. తన కంటూ సొంత ఇళ్లులేకుండా అద్దె ఇంట్లో సామాన్యజీవితం గడుపుతున్నారు. ఆయన వివాహం చేసుకోలేదు. నారాయణమూర్తి చిత్రాల ద్వారా తెలంగాణా, శ్రీకాకుళం సాయుధ పోరాటాల సందర్భంలో విరివిగా ఆనాటి ఉద్యమ కళాకారులు పాడిన పాటలు విశేష ప్రచారం లభించింది. సుబ్బారావు పాణిగ్రాహి రచించిన విప్లవ కమ్యూనిస్టు ప్రజా కళాకారులు ఆలపించే "ఓ అరుణ పతకామా" నారాయణమూర్తి చిత్రాల ద్వారా సైద్ధాంతికంశాలకు భిన్నంగా ప్రజాగీతంగా మారింది పీపుల్‌స్టార్‌గా పిలువబడే నారాయణ మూర్తికి డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి జీవన సాఫల్య పురస్కారం లభించింది. ఈ సందర్భంగా ఆయన ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలిపారు.

పేదరికం, అసమానత్వాల మధ్య ఏ ప్రజాస్వామ్యమైనా ఎక్కువ కాలం మనజాలదు.

–నెహ్రూ

# బ్రిటన్ అస్థిరతకు 'బ్రెగ్జిట్' బీజం


ఆర్థికవ్యవస్థను పునరుజ్జీవింప చేస్తానని,బ్రిటన్ ఆర్థికవృద్ధికి బాటలు వేస్తామని, ద్రవ్యోల్బణాన్ని అరికట్టి ప్రజల జీవన వ్యయాలను తగ్గించేదిశగా ప్రణాళికలు వేస్తామని హామీలు కుమ్మరించి పదవిలోకి వచ్చిన లిజ్‌ట్రస్ ఆచరణలో విఫలం కావడం ఇపుడు మళ్లీ కొత్తనేత ఎన్నికకు మూలం అయింది. 45రోజులకే రాజీనామా చేసిన, ప్రపంచ రికార్డు మాత్రం సొంతం చేసుకోగలిగిన లిజ్‌ట్రస్ తన సొంత కన్సర్వేటివ్ పార్టీనుంచే తీవ్ర వ్యతిరేకత ఎదుర్కొనడం, అవిశ్వాసం ఎదుర్కొనేందుకు చేరువకాబోతున్న తరుణంలో రాజీనామా చేసి ఒకవిధంగా తన ప్రతిష్టను కాపాడుకోగలిగింది. అయితే ఇపుడు బ్రిటన్ కొత్తప్రధాని ఎన్నిక మళ్లీ చిక్కుముడులతో కూడుకుని ఉంది. గత ప్రధాని బోరిస్ జాన్సన్‌పేరు మళ్లీ తెరపైకి వచ్చింది.ఆయన రాజీనామాకు కారణంగా బోరిస్ మద్దతుదారులు పేర్కొంటున్న భారతీయ మూలాలున్న ప్రజాప్రతినిధి మాజీ ఆర్థికమంత్రి రిషిసునక్‌తోపాటుగా మరికొందరి పేర్లువస్తున్నాయి. వాస్తవానికి బ్రెగ్జిట్‌తోనే బ్రిటన్‌లో రాజకీయ అస్థిరతకు బీజం పడింది. ఆరేళ్లలో ఐదుగురు ప్రధానులు మారినా అస్థిరత మాత్రం ఎక్కడా తెరమరుగు కాలేదు.నేతల తీరు మారలేదు. ప్రస్తుతం ఉన్న వారిలో రిషిసునక్‌పేరు వినిపిస్తున్నా బోరిస్ జాన్సన్ గద్దెదిగడానికి రిషి ఒక్కరే ప్రధాన కారకులని, అసమ్మతికి బీజం వేసి అస్థిరతకు కారణం అయ్యారన్న విమర్శలు ఆయనపై ఉన్నాయి. దీనితో ఎక్కువమంది పార్టీ ఎంపిలు సునక్ ప్రధానిగా స్వీకరించేందుకు సుముఖంగా లేరు. పార్టీగేట్ కుంభకోణంలో ఇరుక్కుని టోరీ ఎంపిల అసమ్మతికి కారణమై రాజీనామా చేసిన బోరిస్‌జాన్సన్‌తోపాటు పెన్నీ మోర్డాంట్ మరికొందరి పేర్లు ప్రముఖంగా వినిపించాయి. ఇపుడు మళ్లీ పార్లమెంటు ఎన్నికలకు సిద్ధం అవుతారా?లేక మరోసారి అభిప్రాయసేకరణతో టోరీ ఎంపిల సమ్మతితో మరొకరిని నామినేట్ చేస్తారా అన్నది సందిగ్ధంగా ఉంది. ఇపుడుప్రధానిగా ఎవరు పదవిని చేపట్టినా బ్రిటన్ ఆర్థిక వ్యవస్థను చక్కదిద్దడం, ద్రవ్యోల్బణం అరికట్టి ప్రజల సంక్షేమానికి బాటలువేసే ప్రతినిధి అవసరం. అలాగే బ్రెగ్జిట్ అనంతర పరిణామాలను సులువుగా అధిగమించే సత్తాశక్తి సామర్థ్యాలున్న నేతకావాలి.ఆర్థిక వ్యవస్థపై సంపూర్ణ అవగాహన, పరిపాలన అనుభవంతోపాటు దౌత్యబంధాలు, విదేశీ వాణిజ్యబంధాలు ఎక్కువ నెరపగలిగే నిపుణుడు ఇపుడు బ్రిటన్‌కు అవసరం. ఒకప్పుడు దేశాలను ఏలిన రాజ్యంగా ఉన్న బ్రిటన్‌లో ఇపుడు రాజకీయ అస్థిరత చోటుచేసుకుంది. ప్రధాని పదవిలోకి ఎవరు వచ్చినా మూణ్నాళ్ల ముచ్చటగానే మారిపోతోంది. కేవలం ఆరేళ్ల వ్యవధిలో ఐదుగురు ప్రధాన మంత్రులు గద్దెనెక్కారు. దిగిపోయారు. 2016లో బ్రెగ్జిట్ ఓటింగ్ జరిగిన తర్వాత నాలుగో ప్రధానిగా ఇపుడు లిజ్‌ట్రస్ రాజీనామాల జాబితాలో ఉన్నారు. లోపభూయిష్టంగా ఉన్న రాజకీయ వ్యవస్థకారణంగానే ఈ అస్థిరతకు కారణం అవుతున్నదని రాజకీయ పండితుల అంచనాలకు తగ్గట్లే బ్రిటన్‌రాజకీయాలు సాగుతున్నాయి. ఈ అనిశ్చితి మొత్తం బ్రెగ్జిట్ రిఫరెండమ్‌నుంచే ప్రారంభం అయింది. డేవిడ్ కేమరూన్ హయాంలో చెప్పుకోదగ్గ మార్జిన్‌తోనే యూరోపియన్ యూనియన్ నుంచి వైదొలిగేందుకు నిర్ణయించుకున్నా ఆ తర్వాత వచ్చిన ప్రధానమంత్రులెవ్వరూ కూడా స్థిరంగా లేరు. కేమరూన్ తర్వాత వచ్చిన థెరెస్సామే పరిస్థితి కూడా అంతే. పార్లమెంటులో బ్రెగ్జిట్‌డీల్ ఆమోదం పొందేలా చేసుకోవడంలో ఆమె విఫలం కావడంతోపాటు ఆమె సొంతపార్టీలోని యూరోప్ వ్యతిరేక వర్గం కూడా ఆమె గద్దెదిగడానికి కారణం అయింది. ఆ తర్వాత వచ్చిన బోరిస్‌జాన్సన్ బ్రెగ్జిట్‌పరంగా కొంతమేర సఫలీకృతం కాగలిగారు.పాలనపరంగా సమర్థవంతంగానే ఉన్నా కరోనా కాలంలో ప్రజలకు భృతి కల్పించలేకపోవడం, కరోనా నిబంధనలు ఉల్లంఘించి ప్రైవేటు పార్టీలు నిర్వహించడం, పాల్గొనడం వంటి వాటితో ఆయన తీవ్ర విమర్శలకుగురై గద్దెదిగారు. అదేదారిలో ఇపుడు లిజ్‌ట్రస్ బాధ్యతలు స్వీకరించి ఎన్నికయ్యే ముందు ఇచ్చిన హామీలను నెరవేర్చలేకపోయారు. అందువల్లనే టోరీ ఎంపిల విశ్వాసం కూడా కోల్పోయారు. తాము సరైన వ్యక్తికి ఆమోదం తెలపలేకపోయామన్న భావన వారిలో వ్యక్తం అవుతోంది. అయితే బోరిస్ గద్దెదిగడానికి పరోక్ష కారణం అయిన రిషిసునక్‌ను ఎన్నుకోవడానికి వారంత సుముఖంగా లేరు. భారతీయ మూలాలే ఆయనకు ఎసరుపెడుతున్నాయనిపిస్తోంది.అభిప్రాయ సేకరణతోపాటుమీడియా చర్చలు వంటివాటి తర్వాత టోరీఎంపిల ఓటు కూడా ఇపుడు ప్రధాని ఎన్నికకు కీలకం. ఆ దిశగా ఇపుడు మళ్లీ తెరపైకి వచ్చిన బోరిస్ ఎన్నికవుతారా? పెన్నీ మోర్డాంట్ లేదా రిషిసునక్ ఎవరికి బ్రిటన్ ప్రజలు మొగ్గుచూపిస్తారన్నదే ఇపుడు చర్చనీయాంశం అవుతోంది. మాజీ రక్షణ, వాణిజ్య శాఖల జూనియర్ మంత్రిగా ఉన్న మోర్డాంట్ బ్రెగ్జిట్‌కు వీరు మద్దతుదారుగా కొనసాగారు. బ్రిటన్ పార్లమెంటరీ పార్టీనేతగా ఉన్నప్పటికీ అనుభవరాహిత్యం ఎక్కువన్నది ఆమెపై వస్తున్న ప్రధాన విమర్శ. ప్రస్తుత ఆర్థిక మంత్రి జెరెమీ హంట్, మాజీ కేబినెట్ మంత్రి మిచేల్ గోవ్,రక్షణ మంత్రి బెన్ వాలెస్‌లు వంటివారిపేర్లుతెరపైకి వస్తున్నా కన్సర్వేటివ్‌పార్టీలో మాత్రం ఆర్థికవ్యవస్థను చక్కదిద్దగలిగే నైపుణ్యం ఉన్న నేతకే మొగ్గుచూపిస్తోంది. ఆ దిశగా చూస్తే రిషిసునక్ ఒక్కరే ప్రత్యామ్నాయంగా కనిపిస్తున్నారు.అయితే ఆయన ఎన్నిక కన్సర్వేటివ్ పార్టీలో ఒక వర్గం ఎంపిలు ఆమోదిస్తారా లేక ప్రత్యామ్నాయంగా పెన్నీమోర్డాంట్‌ను తెస్తారా లేక మళ్లీ బోరిస్‌కే పగ్గాలు అప్పగిస్తారా అన్నది అంతుబట్టకుండా ఉంది. మొత్తంగా చూస్తే బ్రెగ్జిట్ తర్వాత నుంచే బ్రిటన్‌లో రాజకీయ అనిశ్చితి మరింత పతాకస్థాయికి చేరిందనడంలో ఎలాంటి సందేహంలేదు.

పొదుపు చేయవలసిన చోట ఖర్చు చేయకు, ఖర్చు చేయవలసిన చోట పొదుపు చేయకు.



మహాత్మాగాంధీ

ఎవరైనా పొరపాటు చేయవచ్చు. అయితే ఒక్క అవివేకి తప్ప మరెవ్వరూ దానిని కొనసాగించలేరు.



సిసిరో

# ప్రజావాక్కు



## బ్యాంకుల రుణమాఫీ కుంభకోణాలు

సంస్కరణల పిమ్మట మన ప్రభుత్వాలు అభివృద్ధి పేరుతో ఆశ్రిత పారిశ్రామికవేత్తలకు చౌకగా వందల ఎకరాల ప్రభుత్వ భూములను, ప్రకృతి సంపదను అతి చౌకగా కట్టబెడుతుంటే, ప్రభుత్వ బ్యాంకులేమో ఆభూములు,వారిఆస్తులపై తగిన తనిఖీలుచేపట్టకుండా,వాటిని తనఖాపెట్టుకొని ఉదారంగా వందల, వేల కోట్ల రూపాయలు రుణాలు ఇస్తున్నాయి.ఈ రుణాల మంజూరులో తెరచాటున ఎంతోఅవినీతి,అక్రమాలు జరుగుతున్నాయి. ఇక బకాయిలు తీర్చగలిగే స్థాయిలోనున్న పెద్దలు కూడా పిల్లిగుడ్డిదైతే ఎలుక ఎకసెక్కాలాడిందన్న సామెతలా కొందరు బ్యాంకు అధికారుల సాయంతో ఆ సంస్థ ఆస్తులు, ఆదాయం మరో సూట్‌కేస్ సంస్థలకు బదలీ చేసి దివాలా తీసినట్టుచూపిరుణమాఫీలు చేయించుకోవడం ఎక్కువైంది. కోట్లాది రూపాయల అవినీతిముడుపుల మాయలో ఉన్న ఉద్యోగులపైకూడా సస్పెన్షన్‌లు,డిస్మిసులు మాత్రమేగాకక్రిమినల్ చర్యలు చేపడితేనే భవిష్యత్తులో ఈ మోసాలకు కళ్లెంపడుతుంది.

-తిరుమలశెట్టి సాంబశివరావు, నరసరావుపేట

## రైతులు కడుతున్న పన్నుల మాటేమిటి?

ఈ మూడున్నరేళ్లలో రైతులకు లక్ష33వేల కోట్ల రూపాయలు ఖర్చు చేసినట్లు ముఖ్యమంత్రి చెబుతున్నారు. రైతులు వ్యవసాయానికి వినియోగించే ప్రతి వస్తువుమీద ప్రభుత్వానికి పన్నుల రూపంలో ఆదాయం వస్తుంది. అలాగే వారి కుటుంబ అవసరాలకు ఖరీదుచేసే ప్రతివస్తువు మీదప్రభుత్వం పన్ను వసూలు చేస్తుంది.వారి వ్యవసాయ ఉత్పత్తుల మీద కూడా ప్రభుత్వానికి ప్రత్యక్షంగా, పరోక్షంగా ఎంతో ఆదాయం వస్తుంది. ప్రకృతి వైపరీత్యాల వలన రైతులు ఎంతో నష్టపోతున్నారు. ప్రభుత్వం వారికి చేస్తున్న సహాయం నామమాత్రమే.ప్రచారం మాత్రం ప్రభుత్వమే రైతు కుటుంబాలను పోషిస్తున్నట్లు చేసుకుంటున్నారు. రైతులకు ఇచ్చిన హామీలు తుంగలో తొక్కి మభ్యపెట్టే లెక్కల గారడీలు రైతులకు స్వాంతన చేకూర్చవు.

-జి.ఆర్.కృష్ణ, ముస్తాబాద, కృష్ణాజిల్లా

## రూపాయి ఎందుకు బలపడడం లేదు?

ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్ గారు రూపాయి విలువ తగ్గడం కాదు, డాలర్ బలపడుతోందని ఓ విచిత్రమైన విశ్లేషణ ఇచ్చారు. ఇప్పటివరకు ఏ ఆర్థిక మంత్రి ఇలాంటి గొప్ప విశ్లేషణలు ఇచ్చిన దాఖలాలు లేవు. అయితే సామాన్యులకు అర్థంకానిదేమంటే రూపాయి ఎందుకు బలపడడం లేదు అని. భక్తులు ఎవరైనా ఈ సందేహాన్ని తీర్చగలరు!

-జి.భారతి, కృష్ణాజిల్లా

## అమలు కాని వాగ్దానాలు

ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థుల సామర్థ్యాల పెంపు కోసం ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రత్యేక శిక్షణా కార్యక్రమం కాగితాలకే పరిమితమైపోయి ఎటువంటి సత్ఫలితాలనివ్వకపోవడం ఆందోళనకరం.కరోనానేపథ్యంలో వరుసగా రెండేళ్ల స్కూళ్లు మూత, ఆన్‌లైన్ బోధనలతో విద్యార్థుల శక్తి సామర్థ్యాలు బాగా తగ్గాయి. ప్రైమరీ విద్యార్థులు బేసిక్స్ కూడా మరిచిపోవడంతో వారిని గాడిన పెట్టేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేకశిక్షణా తరగతులు ప్రారంభించింది. టీచర్లకు శిక్షణ పూర్తి చేసినా అవి విద్యార్థులపై ఎలాంటి మంచి ప్రభావం కనబడడం లేదు. ఇప్పటివరకు వివిధ విద్యార్థుల అభ్యసన స్థాయిలను గుర్తించి వారి స్థాయి పెంపు కోసం బోధనా ప్రణాళిక సిద్ధం కావాల్సి ఉండగా ఈకార్యక్రమం ఎక్కడా అమలుకావడం లేదన్న నివేదికలు విద్యాశాఖ నిర్లక్ష్య వైఖరిని తెలియచేస్తున్నాయి.

-సి.హెచ్.ప్రతాప్, శ్రీకాకుళం

## రాష్ట్ర ప్రజలకు వెన్నుపోటు!

రాష్ట్రంలో పాలక పార్టీ ఎన్నికలకుముందు అమరావతే రాజధానిగా ఉంటుందని, శరవేగంగా అభివృద్ధి చేస్తామని నమ్మబలికి అధికారంలోకి వచ్చిన తర్వాత మాట మార్చి మూడు రాజధానుల పల్లవి ఎత్తుకున్నారు. అసెంబ్లీలో తీర్మానం చేసి మరల వెనక్కి తీసుకున్నారు. న్యాయస్థానంలో ఒకటి చెబుతారు, చట్టసభలో మరొకటి,బహిరంగ వేదికలపై అందుకు విరుద్ధంగా మాట్లాడుతారు.వాస్తవానికి రాష్ట్రానికి రాజధానే లేకుండా చేసి, ఆపైన రాజ్యాంగంలో రాజధానిలేదని సొల్లు కబుర్లు చెబుతారు. రాజధాని లేకుంటే రాజ్యసభలో శాసనసభకు అధికారం ఇవ్వమని ప్రైవేట్ బిల్లు ఎందుకు పెట్టారు? మూడు రాజధానులంటూ వికృతవిన్యాసాలెందుకు? ఈ దుష్ట పాలకులు ఓట్లేసిన ప్రజలకు వెన్నుపోటు పొడిచారు.

-కంభంపాటి కోటేశ్వరరావు, విశాఖపట్నం

## మేడిపండు ప్రచారం!

రాష్ట్రంలో ఆర్‌బికెల ద్వారా రైతులకు అమోఘమైన సేవలు అందిస్తున్నట్లు రాష్ట్ర పాలకులు మన రాష్ట్రానికి వచ్చే ఇతర రాష్ట్రాలు, దేశాలవారికి ప్రచారం కోసం అబద్దాలు చెప్పడం సిగ్గుచేటు. వాస్తవానికి పలు కేంద్రాలు భవనాల అద్దెలు కూడా చెల్లించలేక మూతపడుతున్నాయి. ఈ కేంద్రాల ద్వారా అందుతున్న సేవలు అంతంత మాత్రమే! చాలా చోట్ల అవకతవకలు, అక్రమాలుకూడాచోటు చేసుకుంటున్నాయి.కేంద్రనిధులతో నిర్వహించే ఆర్‌బికెలకు రాష్ట్రపాలకుల ప్రచారం విచిత్రంగా ఉంది.

-జి.రామకృష్ణ, ఏలూరు, ఏలూరుజిల్లా

# ముందు మునుగోడు.. తర్వాతే భారత్ జోడో

**పార్టీ మనుగడ కోసం రాహుల్‌గాంధీ చేపట్టిన భారత్ జోడో యాత్ర తెలంగాణలో ప్రవేశం, జాతీయ కాంగ్రెస్ అధ్యక్షుడిగా మల్లికార్జున్ ఖర్గే ఎన్నికల మునుగోడు ఉప ఎన్నిక సమయంలో కల్సి రాకపోయినా కనీసం పరువు నిలుస్తుందనేది కాంగ్రెస్ క్యేడర్ ఆశాభావం వ్యక్తం చేస్తోంది. అయితే రేవంత్‌రెడ్డిని వ్యతిరేకించే వర్గం, పాల్వాయి స్రవంతికి టిక్కెట్ ఇవ్వడంతో ఆమెకు సహ కరించని నేతల తీరు టెన్షన్ పుట్టిస్తుంది. అదే విధంగా కోమటిరెడ్డి బ్రదర్స్ హుజుర్‌నగర్, నాగార్జున సాగర్ ఉపఎన్నికల్లో ఇచ్చిన గిఫ్ట్ ఉత్తమ్, జానారెడ్డి జోడి ఎడ్లబండి మాదిరిలా పయనించి ఎలాంటి రిటర్న్ గిఫ్ట్ ఇస్తారో వేచిచూడాలి. మనిషి స్వభావం ఊహాతీతంగా, సామాజిక నియమాలకు అతీతంగా ఉండదని గ్రహించాలి. అది గ్రహించాక ఇతర అనుమానాలన్నీ దూదిపింజల్లా తేలిపోవలసిందే. ఇది చరిత్ర చెప్పిన నగ్నసత్యం.**



డా.సంగని మల్లేశ్వర్

దేశంలో ఓ వెలుగువెలిగిన కాంగ్రెస్ పార్టీ 'యుద్ధంలో అలసిపోయిన గ్రాండ్ ఓల్డ్ పార్టీ'గా అభివర్ణించక తప్పదు. దేశంలో ప్రధాన ప్రతిపక్షంగా తన పాత్రను నిర్వర్తించడంలో ఆ పార్టీ విఫలమైంది. కేంద్రప్రభుత్వంతెచ్చిన రైతు వ్యతిరేక నల్ల చట్టాలను, ప్రభుత్వరంగ సంస్థల అమ్మకాలను, ప్రజావ్యతిరేక విధానాలను ప్రతిఘటించడంలో రాహుల్ గాంధీ ప్రతిపక్ష పాత్రను సరిగ్గా పోషించలేదనే విమర్శ ఉంది. రాహుల్ పాత్రను కొద్దిరోజులుగా బాహాటంగానే విమర్శిస్తూ వస్తున్న మిత్రపక్షాలకు బిజెపితో పోరాడే శక్తిగాని, నిలదీసే యుక్తి గాని లేదనేది దేశ రైతాంగం నల్ల చట్టాలకు వ్యతిరేకంగా ఎముకలు కొరికే చలిలో నీళ్లు, నిప్పులు లేకుండా జాగరణ చేసినప్పుడే వాళ్ల చేతకాని తనం అర్థం అయింది. ఉత్తరాదిన పాగా వేసిన బిజెపి కొద్దో,గొప్పో కాంగ్రెస్ ఉన్న దక్షిణాదిన అడుగుపెట్టాలని, అందులో తెలంగాణ అడుగుపెట్టేందుకు ఉప ఎన్నికలు లక్ష్యంగా పావులు కదులుపుతుంది. దేశంలోనే కాదు బిజెపియేతర ప్రభుత్వాలకు ప్రత్యామ్నాయం మేమే అన్న సంకేతం గెలిచి ఇతర రాష్ట్రాలకు ఇస్తుంది.కేంద్రంలో ప్రధాన ప్రతిపక్షంగా ఉన్న కాంగ్రెస్ నిత్యం అంతర్గత కుమ్ములాటలతో ఆ పార్టీ నలిగిపోతుంది.అయితే కాలం ఎవరి కోసం ఎదురు చూడదు. బిజెపిని ఎదుర్కొనేందుకు సమర్థుడు ముందుకు రావాలి. ఎనిమిది ఏళ్లుగా పాతుకుపోయిన బిజెపిని ఎదిరించే వ్యక్తి, కాంగ్రెస్‌లో దేశం అంతా వెతికినా అగుపడడం లేదు. కాంగ్రెస్ పార్టీలో ఎక్కువ ప్రజాస్వామ్యం,అందులో అంతర్గత కుమ్ములాటలు, ఇప్పట్లో అధికారం వస్తుందనే ఆశ సన్నగిల్లడం, పార్టీ నేతల మధ్య సమన్వయం లేకపోవడం, సీనియర్స్ కుట్రల వల్ల జాతీయ అధ్యక్షుడుగా ఉన్న రాహుల్ నాయకత్వంలో మూటగట్టుకున్న పరాజయాలు ఆయనను కుంగదీసింది. ఎప్పుడు పదవులతో అంటకాగిన జి-23 కోవర్టుల ప్రభావంతో కాంగ్రెస్ జాతీయ అధ్యక్ష పదవి బాధ్యతలు తీసుకోవడానికి ఎవరు ముందుకు రాలేదంటే అతిశయోక్తికాదేమో. సమస్యలను ముందుకు తీసుకెళ్లే అంశంలో ప్రధాన ప్రతిపక్షంగా కాంగ్రెస్ పాత్ర అసమర్థంగా నిర్వహించిదనేది నిర్వివాదం. 2019 లోక్‌సభ ఎన్నికల తర్వాత రాహుల్ గాంధీ పదవీ విరమణ చేసినప్పటి నుండి కాంగ్రెస్ పార్టీ తాత్కాలిక అధ్యక్షురాలుగా ఉన్న సోనియాగాంధీ జాతీయ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులుగా గాంధేతర కుటుంబం నుండి బరిలో దించాలని జాతీయ అధ్యక్షురాలు సోనియాగాంధీకి నమ్మకబంటుగా ఉన్న అశోక్ గెహ్లాట్‌ను తెరపైకి తెచ్చారు.గెహ్లాట్ అధిష్టానాన్ని ధిక్కరించి రాజస్థాన్‌లో చాపకింద నీరులా అసమ్మతి కుంపటి రగిలించడం, అనూహ్యంగా దళిత నాయకుడు మల్లికార్జున ఖర్గే పేరు తెరపైకి తెచ్చింది. కొంతకాలంగా రాజస్థాన్‌లో ఉన్న అసంతృప్తులను బుజ్జగించడానికి చేసిన ప్రయత్నం వికటించింది. పిసిసి అధ్యక్షులుగా ఉండి అధికారంలోకి తెచ్చిన పైలట్‌ను ముఖ్యమంత్రి చేయాలనే



ఆలోచన ఆదిలోనే హంసపాదయింది. విచిత్రం ఏమిటంటే రాజస్థాన్ అసమ్మతిని బుజ్జగించి గెహ్లాట్ అధ్యక్షునిగా నిలుపెందుకు సయోధ్యకు వెళ్లిన ఖర్గే పెళ్లిపీటలు ఎక్కాల్సి వచ్చింది.అందరూ ఊహించినట్లే మల్లికార్జున ఖర్గే కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షుడుగా 6800 ఓట్లకుపైగా మెజార్టీతో విజయం సాధించారు. ఖర్గేకు 7897 ఓట్లు రాగా శశిథరూర్‌కు 1072 ఓట్లు వచ్చినట్లు ఎన్నికల అధికారులు ప్రకటించారు. దాదాపు 137 ఏళ్ల చరిత్రలో ప్రజాస్వామ్య బద్ధంగా ఎన్నికలు జరగడం ఇదిఆరోసారి.24 సంవత్సరాల తర్వాత గాంధేతర కుటుంబం నుండి మల్లికార్జున ఖర్గే అఖిల భారత కాంగ్రెస్ కమిటీ అధ్యక్ష పదవి చేపట్టడం ఒక ముళ్లకిరీటంలా విశ్లేషకులు అభిప్రాయపడ్డారు. అదే విధంగా రాష్ట్రాల పిసిసిలు కూడా ప్రజాస్వామ్య పద్ధతిలో ఎన్నికల ద్వారా నియమిస్తే సీనియర్, జూనియర్ అనే భావం కనుచూపుమేరకు అగుపించదు. రేవంత్‌రెడ్డి పిసిసి అధ్యక్షులుగా బాధ్యతలు తీసుకున్న తర్వాత ఇంటిపోరుతో సతమతం అవుతూ ఒక అడుగు ముందుకు నాలుగు అడుగులు వెనుకకు అన్న చందంగా ప్రయాణం సాగుతున్నది. జాతీయ కాంగ్రెస్ అధ్యక్షుల మాటలతో చీకటిని దగ్ధం చేసే దమ్మున్న నాయకులుగా, రాష్ట్రంలో రావణకాష్టంలా రగులుతున్న అసమ్మతి కుంపటిని సమన్వయం చేసి చతికిల పడ్డ కాంగ్రెస్ పార్టీకి జవసత్వాలు నింపాలి. మునుగోడు ఉప ఎన్నికలు జాతీయ అధ్యక్షులు ఖర్గేకు మొదటి ఎన్నికలు అయినా పిసిసి అధ్యక్షులు రేవంత్‌రెడ్డికి మాత్రం చివరి ఎన్నికలనే చెప్పాలి. హుజురాబాద్ ఓటమితో పోల్చుకుంటే మునుగోడు అగ్నిపరీక్ష లాంటిది. జాతీయ అధ్యక్షులుగా ఖర్గే విజయం సాధించడం గౌరవం, పెద్ద బాధ్యత అని శశిథరూర్ ట్వీట్ చేశారు. మునుగోడు ఉప ఎన్నికలో కాంగ్రెస్ పార్టీ విజయం సాధించి తీరుతుందని, కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డిని ఓడించి తీరుతామని శపథం చేసిన విషయం తెలిసిందే. ఈ క్రమంలో మునుగోడు ఉప ఎన్నిక అటు కాంగ్రెస్ పార్టీకి మాత్రమేకాకుండా రేవంత్‌రెడ్డి సామర్థ్యానికి కూడా పరీక్షగా మారింది. రేవంత్ పిసిసి అధ్యక్ష బాధ్యతలు తీసుకున్న తర్వాత హుజురాబాద్‌లో డిపాజిట్ రాలేదు మునుగోడు కాంగ్రెస్ సిట్టింగ్ స్థానం ఎలాగైనా గెలవాలని తాపత్రయపడుతుంది. సీనియర్స్‌ను కాదని ఒక సీటు ఇప్పించుకోలేని దౌర్భాగ్యం కాంగ్రెస్‌లో ఉంది. గెలవడం లేదా గౌరవప్రదమైన స్థానం దక్కనట్లయితే కాంగ్రెస్ పార్టీనే కాదు 2023లో పిసిసి అధ్యక్షులుగా ఎలిమినేట్ అవ్వడం ఖాయం. మునుగోడులో జరుగకూడనిది జరిగితే రేపురాష్ట్రంలో ఏమి ఉద్ధరిస్తారన్న విమర్శ అందరిలో దాపురించింది. అయితే పార్టీ మనుగడ కోసం రాహుల్ గాంధీ చేపట్టిన భారత్ జోడో యాత్ర తెలంగాణలో ప్రవేశం, జాతీయ కాంగ్రెస్ అధ్యక్షుడిగా మల్లికార్జున్ ఖర్గే ఎన్నికల మునుగోడు ఉప ఎన్నిక సమయంలో కల్సి రాకపోయినా కనీసం పరువు నిలుస్తుందనేది కాంగ్రెస్ క్యేడర్ ఆశాభావం వ్యక్తం చేస్తోంది. అయితే రేవంత్‌రెడ్డిని వ్యతిరేకించే వర్గం, పాల్వాయి స్రవంతికి టిక్కెట్ ఇవ్వడంతో ఆమెకు సహకరించని నేతల తీరు టెన్షన్ పుట్టిస్తుంది. అదే విధంగా కోమటిరెడ్డి బ్రదర్స్ హుజుర్‌నగర్, నాగార్జున సాగర్ ఉప ఎన్నికల్లో ఇచ్చిన గిఫ్ట్ ఉత్తమ్, జానారెడ్డి జోడి ఎడ్ల బండి మాదిరిలా పయనించి ఎలాంటి రిటర్న్ గిఫ్ట్ ఇస్తారో వేచిచూడాలి. మనిషి స్వభావం ఊహాతీతంగా, సామాజిక నియమాలకు అతీతంగా ఉండదని గ్రహించాలి. అది గ్రహించాక ఇతర అనుమానాలన్నీ దూదిపింజల్లా తేలిపోవలసిందే. ఇది చరిత్ర చెప్పిన నగ్నసత్యం. మునుగోడు ఉప ఎన్నిక వెంకి పెళ్లి సుబ్బిగాడి చావుకొచ్చినట్లుగా రేవంత్ రెడ్డి నాయకత్వానికి ఆఖరి పరీక్షగా విశ్లేషకుల అభిప్రాయం. ●


# మూఢవిశ్వాసాలను అరికట్టేదెలా?



నీలం సంపత్

ప్రపంచంలో అత్యంత ప్రాచీన నాగరికత వెల్లివిరిసిన ఈజిప్ట్ మెసపుటేమియా సంస్కృతి తర్వాత రెండవ అత్యంత ప్రాచీన నాగరికత నడయాడిన మనదేశంలో ఇటీవల మనదేశంలో కొంతమంది ప్రజల నడవడిలో కనపడుతున్న విపరీత ధోరణులు మానవత్వానికే మచ్చగా మారుతున్నవైనం ఆందోళన కలిగిస్తోంది. ప్రాచీన సాంస్కృతిక వారసత్వానికి శాస్త్రీయ విజ్ఞాన పునాదులున్నప్పుడు సదరు ఆచారాలూ, సాంప్రదాయాలు జాతి పునాదులను సుస్థిరం చేస్తూ జాతి అభివృద్ధికే కాదు దేశ ఔన్నత్యాన్ని విశ్వవేదికపై తిరుగులేని శక్తిగా నిలబెడతాయని చెప్పక తప్పదు. అలా కాకుండా ఏ శాస్త్రీయ ఆధారాలు లేకుండా పుక్కిటపురాణాలు, ఎలాంటి రుజువులు లేకుండా పురుషుల చెమటతో మానువుల పునరుత్పత్తి జరుగుతుందని,నేటికీ ఆధునిక వైద్యశాస్త్రంలో సైతం మందులేలేని కేన్సర్ లాంటి భయంకర రోగాలు సైతం ప్రార్థనలతో, పూజలతో మటుమాయమవుతాయని, మంత్రాలు, మాయలతో శతృవులను చంపొచ్చనే అభూత కల్పనలూ,అవాస్తవిక వాదనలు నేటి ఆధునిక సమాజంలో మూఢనమ్మకాలు, అంధవిశ్వాసాలకు ఊపిరిలూదుతున్నాయనే కఠోర సత్యాన్ని జీర్ణించుకోకతప్పదు. ఆధునిక సమాజంలో రోదసినధిగమిస్తున్న శాస్త్ర సాంకేతిక పరిజ్ఞానాన్ని ఆకళింపు చేసుకుంటూ ఈ పోటీ ప్రపంచంలో పరిపూర్ణమైన నాగరికులుగా జీవనాన్ని కొనసాగించే అద్భుతమైన అవకాశాన్ని ఈదేశ ప్రజలకు కల్పించడానికి అవసరమైనశాస్త్రీయ దృక్పథాన్ని పెంపొందించే విద్యావిధానాన్ని కొనసాగించాలనే మాటను రాజ్యాంగంలో పొందుపరిచిన వైనం బహిరంగ రహస్యమే. ఈ నేపథ్యంలోనే భారత ప్రభుత్వం మనదేశాన్ని తన నూతన విద్యావిధానంతో మరోసారి విశ్వగురుగా మార్చబోతుందని చెప్పడం అభినందనీయమే.కానీ ఆచరణలో నేటి పాలకులు మన వారసత్వం,సంస్కృతిని గౌరవించాలనే నెపంతోదేశంలోనే అత్యంత ప్రాచీనమైన అత్యున్నత విద్యాసంస్థగా స్వతంత్ర భారతావనికి తొలి విద్యావెలుగులని అందించిన బెనారస్‌హిందూ విశ్వవిద్యాలయంలో భూతవైద్యంపై ఆరునెలల కోర్స్‌ని ప్రవేశపెట్టడంద్వారా ఏరకమైన శాస్త్రీయ ఆధారాలు లేని,మూఢ విశ్వాసాలతో కూడిన విద్యావ్యాప్తికి పూనుకోవడం దురదృష్టకరమైనదిగా అభివర్ణించకతప్పదనే బుద్ధిజీవుల అభిప్రాయంతో ఏకీభవించకతప్పదు.సాహిత్యంతోపాటు సినిమాలు, సీరియల్‌లూ సైతం క్షుద్రపూజలకు ఆజ్యంపోస్తున్నాయి. వర్తమాన సమాజంలో మానవుల ప్రవర్తనను అత్యధిక స్థాయిలో ప్రభావితం చేస్తున్న సినిమాలు, సీరియల్‌లూ, క్షుద్రసాహిత్యాలే కాష్మోరాలు, కాపాళికులూ, పశుపతి లాంటి క్షుద్రశక్తులను సృష్టించి మానవ మస్తిష్కాలను మానవాతీత శక్తులవైపు మళ్లిస్తున్న వైనం ఆందోళన కలిగిస్తోంది.మరోవైపు విద్యాధికులైన మేధావులు సైతం క్షుద్ర దేవతలకు బలి ఇవ్వడం ద్వారా తమ కోరికలు నెరవేరతాయనే మూఢవిశ్వాసమే ప్రేరణగా కొంతకాలం క్రితం మదనపల్లెలో ఓ కళాశాల ప్రిన్సిపాల్, లెక్చరర్ దంపతులు తమకన్న కూతళ్లనే బలిచ్చిన వైనం వారి మూఢనమ్మకానికి, మూర్ఖత్వానికి పరాకాష్ఠగా చెప్పకతప్పదు.నిన్నటికి నిన్న దేశంలోనే అత్యధిక అక్షరాస్యతగల కేరళ రాష్ట్రంలో ఇద్దరు మహిళల నరబలి ఉదంతం ఉన్మాదులుగా మారిన మానవులను నరమాంస భక్షకులుగా మార్చిన తీరు మానవ జాతిచరిత్రలోనే అత్యంత హేయమైనదిగా నిలిచిపోతుంది. దీనికి కొనసాగింపుగా క్షుద్రపూజలతో తమకు లభిస్తాయనే సంపద,సౌఖ్యం లభించనందున ఆ క్షుద్ర పూజల సలహానిచ్చిన తాంత్రికులను హైదరాబాద్ మహానగరంలో అత్యంత కిరాతకంగా హతమార్చినవైనం మూఢనమ్మకాలతో చేసిన మూర్ఖపు హత్యల కోవకే చెందుతుందని చెప్పకతప్పదు. పట్టణాల్లో పరిస్థితులిలా వుంటే పల్లెల్లో బాణామతి,చేతబడులు, క్షుద్రపూజల నెపంతో మనుషులే మనుషులను అత్యంత కిరాతకంగా హత్య చేస్తున్న వైనం మానవత్వంపై మాయని మచ్చగా అభివర్ణించకతప్పదు. బ్రాండ్ అంబాసిడర్‌గా అవతారమెత్తుతున్న తాంత్రికులు,దొంగ బాబాలూ,స్వాములూ,సాంప్రదాయ, జాతీయవాద ముసుగులో మతమౌఢ్యమే తమఆయుధంగా ప్రజలమానసిక బలహీనతలను ఆధారంగా చేసుకొని కోట్ల రూపాయలను సంపాదించాలనే దురాశతో తమకు మానవాతీతమైన శక్తులున్నాయనీ వాటి సహాయంతో మిమ్మల్ని అన్నిరకాల శారీరక, మానసిక, ఆర్థిక సమస్యల బారినుండి కాపాడి ఆరోగ్యవవంతులుగా, ధనవంతులుగా, మారుస్తామని నమ్మబలుకుతూ అశాస్త్రీయమైన, అవాస్తమైన మోసపూరిత వాగ్దానాలతో అసలే మానసిక దౌర్బల్యంతో, ఒత్తిళ్లతో జీవనాన్ని కొనసాగిస్తున్న మనుషులను ఏమారుస్తూ వారిపట్ల దేవుళ్లుగా అవతారమెత్తుతున్న వైనం ఆందోళన కలిగిస్తోంది.రాజకీయ అధికారం కోసం రాజకీయ నాయకులతోపాటు కోట్లకు పడగెత్తిన కోటీశ్వరులు సైతం వీరి అడుగులకు మడుగులొత్తుతూ వారిదుర్మార్గాలకు రక్షణకవచంగా మారి ఊతమివ్వడం బాధాకరం. వీరితోపాటు కూటికిలేని పేదవారు సైతం దురాశతో వీరి కుతంత్రాల వలలో చిక్కుకుంటుడడంగమనార్హం. కరోనాకాలంలో గంటలతో, క్యాండిల్ వెలుగులతో కరోనా భూతాన్ని తరిమికొట్టలేకపోయిన వైనాన్ని గుర్తించే కాబోలు కరోనా వ్యాక్సిన్ తయారీతో దాన్ని నిరోధించడానికి చేసిన శాస్త్రీయ ప్రయత్న పోరాటమే ప్రేరణగా ముందుకు సాగినవైనం బహిరంగ రహస్యమే. అందుకే ఎలాంటి శాస్త్రీయ విజ్ఞాన రుజువులు లేని గ్రహణాలు,వాస్తులూ,జ్యోతిష్యాలు, భూతవైద్యాలు, వశీకరణాల్లాంటి గజకర్ణ, గోకర్ణ టక్కుటమారాది విద్యలను విద్యాప్రణాళికలో చేర్చకుండా నిన్నమొన్నటి వరకు అభేద్యమైన సృష్టి రహస్యంగా కొనసాగిన రోదసిలో కుప్పలు తెప్పలుగా పడివున్న అంతరిక్షనౌకల శకలాలను తునాతునకలుగా చేస్తున్న శాస్త్ర సాంకేతిక విజ్ఞానంతో పోటీపడే శాస్త్రసాంకేతిక విద్యనుఈ దేశ ప్రజలకు అందించాలి. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్‌తో సృష్టికే ప్రతి సృష్టి చేసే విద్యావకాశాలను నేటి తరానికి అందించాలి. ●

# మానవాభివృద్ధిలో వెనుకబడిపోతున్న భారత్



డాక్టర్ ఎనుకొండ నాగరాజ నాయుడు

ఒకదేశ అభివృద్ధిని ఆర్థిక పరంగానే కాకుండా మానవాభివృద్ధి పరంగా కూడా అంచనా వేయాలని ఐక్యరాజ్యసమితి వారు ప్రతి సంవత్సరం హ్యూమన్ డెవలప్‌మెంట్ ఇండెక్స్ అనగా మానవాభివృద్ధి సూచికను అంటే ప్రజలు ఆరోగ్యంగా ఎంతకాలం జీవిస్తున్నారు, వారి విద్య,వైద్యసదుపాయాలు ఎలా ఉన్నాయి? ప్రజల ఆదాయాలు వారి జీవన ప్రమాణాలు కొలమానంగా తీసుకొని ప్రపంచంలో అన్ని దేశాల మానవాభివృద్ధిని లెక్కించి పరిశీలన చేసి ఏ దేశంలోని పాలకులు ఆ దేశ మానవుల ఆరోగ్యకరమైన జీవితం, జీవన ప్రమాణం వారి విజ్ఞానం, ఆయు ప్రమాణం మొదలైన వాటిని 1990 నుంచి అన్ని దేశాల పాలకులకు ప్రతి సంవత్సరం దిశానిర్దేశంగా తెలియచేస్తున్నది. అదే విధంగా ఈ సంవత్సరం కూడా 2021-22 మానవాభివృద్ధి సూచిక నివేదిక సెప్టెంబర్ 8న 191 దేశాలకు తెలియచేయగా మనదేశం ర్యాంకు 132గా ఉన్నదంటే మనదేశ పౌరులు విద్య,వైద్యం రీత్యా ప్రజలు చాలా వెనుకబడి ఉన్నారు. వారి జీవన ప్రమాణాలు చాలా తక్కువగా ఉన్నాయి. ఆరోగ్యంగా జీవించడం లేదని తెలుస్తున్నది. ఐక్యరాజ్యసమితి వారి అనుబంధ సంస్థ యునైటెడ్ నేషన్స్ డెవలప్‌మెంట్ ప్రోగ్రామ్, నేషన్స్ ఎడ్యుకేషనల్ సైంటిఫిక్ అండక్ కల్చరల్ ఆర్గనైజేషన్,యునైటెడ్ నేషన్స్ డిపార్ట్మెంట్ ఆఫ్ ఎకనామిక్స్ అండ్ సోషల్ అఫైర్, వరల్డ్‌బ్యాంక్, ఇంటర్నేషనల్ మానిటరీ ఫండ్ మొదలైన అంతర్జాతీయ సంస్థలు ఈమానవాభివృద్ధి నివేదిక రూపొందించడంలో మెరుగైన డేటాను, పరిశోధనా పద్ధతులను అవలంబించడం వలన వివిధ దేశాల మానవాభివృద్ధి శాస్త్రీయంగా నిర్ధారించుకోవడం జరుగుతున్నది. ముఖ్యంగా ఐక్యరాజ్యసమితి అభివృద్ధి కార్యక్రమం ఈ నివేదికలు రూపొందించే బాధ్యత చేపట్టినది. మానవాభివృద్ధి సూచికను 1990లో పాకిస్థాన్ ఆర్థికవేత్త మహబూబ్ హక్ రూపొందించారు. అయితే 1980లలోనే మనదేశం ఆర్థికశాస్త్రవేత్త అర్థశాస్త్రంలో నోబెల్ గ్రహీత అమాత్యకుమార్‌సేన్ హ్యూమన్ సామర్థ్యాలు అనే భావన ద్వారా మానవ వనరుల అభివృద్ధిని లెక్కించే ప్రయత్నం చేశారు. ఇలా నోబెల్ గ్రహీతల నుంచి ప్రపంచ ఆర్థిక సంస్థల వరకు మానవాభివృద్ధికి అత్యంత ప్రాముఖ్యతను ఇచ్చారు. నేడు ప్రపంచ మానవాభివృద్ధి సగటు సూచిక స్కోరు 0.732 ఉండగా మనదేశ మానవాభివృద్ధి సూచిక స్కోర్ 0.633గా ఉన్నదని 2022 వార్షిక నివేదిక తెలియచేసింది. 2020లో మనదేశం ర్యాంక్ 130గా ఉండగా నేడు అది 132కు పడిపోయింది. భారత్ ఏమోజి-20 ప్రెసిడెంట్గా ప్రపంచంలో నాలుగవ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా, నాలుగవ పొడవైన ఆర్థిక వ్యవస్థగా అనేక దేశాలకు రుణదాతగా కూడా ఉన్నది. 1/6వ వంతు ప్రపంచ జనాభాగా ఉన్న మనం పేరుకేమో పెద్ద భారత్ (ప్రపంచ జనాభాలో 17.7 శాతం) ఇటీవలే ఐక్యరాజ్యసమితి వారు ప్రచురించిన నివేదికలో 2023 నాటికల్లా జనాభా రీత్యా భారత్-చైనాను దాటిపోతుంది. అయితే నేడు జనాభాలో సగభాగం కూడా వస్తుసేవల మార్కెట్లో పాలుపంచుకోలేక ఆ మేరకు ఆదాయం లేక విద్య, వైద్యం సదుపాయాలు పొందలేక ఉత్పాదక పెంపొందించే అక్షరాస్యత సాంకేతిక పరిజ్ఞానం లేనందువలన దేశ ఆదాయాలు పెరిగినప్పటికీ ఆర్థికవ్యవస్థ అత్యంత వేగంగా పెరుగుతున్నప్పటికీ మానవాభివృద్ధి మాత్రం పెరగడంలేదు. తలసరి ఆదాయం మాత్రం 150వేల రూపాయలని 2022లో స్థూలజాతీయోత్పత్తి రీత్యా తెలుస్తున్నది. దీన్నిబట్టి పెరిగిన ఆదాయాలు అందరికీ అందడం లేదని తెలుస్తున్నది. ప్రస్తుతం మనదేశ స్థూలజాతీయ ఉత్పత్తి 2.59 ట్రిలియన్ డాలర్లు అనగా 180లక్షలకోట్ల రూపాయలుగా ఉన్నది. మానవాభివృద్ధిరీత్యా మాత్రం అత్యంత అత్యల్పంగా ఉన్నదేశం మనది. దేశ ఆదాయాలు మానవాభివృద్ధి నిర్ణయించ లేదని పెరిగిన ఆదాయాలు అందరికీ చెందవని తెలుస్తున్నది.అగ్రరాజ్యం అమెరికా స్థూల జాతీయ ఉత్పత్తి 20.89 ట్రిలియన్ డాలర్ అయినప్పటికీ మానవాభివృద్ధి రీత్యా 17వస్థానంలో ఉంది. జాతీయ ఆదాయాలు అతి తక్కువగా ఉన్నదేశాలైన నార్వే, ఐర్లాండ్ స్విడ్జర్లాండ్ హాంకాంగ్, ఐస్లాండ్, జర్మనీ స్వీడన్, ఆస్ట్రేలియా నెదర్లాండ్స్ దేశాలలో మానవులు సంతోషంగా సుదీర్ఘ ఆరోగ్యాలతో జీవనకాలం కలిగి మానవ వనరుల అభివృద్ధిరీత్యా ముందున్నారు. ఆ దేశాలలో అమెరికా, చైనా,ఇండియాలోలాగా ఎక్కువ సంఖ్యలో బిలియనీర్లు లేరు.మన ప్రధానమంత్రి మోడీగారు బిజినెస్ ఫ్రెండ్లీ, కార్పొరేట్ ఫ్రెండ్లీ ప్రభుత్వం అని అంటున్నారు. మనదేశ పెట్టుబడులలో 75శాతం ప్రైవేట్ పెట్టుబడులే.వీరు సామాజిక పెట్టుబడులు చేయరు.ప్రజల ఆదాయాలు పెరిగేవిధంగా ఉత్పత్తులు జరగవు.ఇక మానవ అభివృద్ధి ఎలా జరుగుతుంది. అందుకే అగ్రరాజ్యమైన అమెరికాలో కూడా మానవాభివృద్ధి ప్రథమస్థానం కాకుండా 17వ స్థానంలో ఉంది.ఆగస్టు 2018లో మన ప్రధానిగారు 2022 నాటికి మనదేశ ఆర్థికవ్యవస్థ ఐదుట్రిలియన్ డాలర్లుఅంటే 350లక్షల కోట్లకు చేరుకోవాలని ఆశాభావం వ్యక్తంచేశారు.అమెరికా చైనా తరువాత మనమే స్థూలజాతీయ ఉత్పత్తిలో ముందుండాలని ఆశాభావం వ్యక్తం చేశారు. పేరుఏమో పెద్ద భారత్ ప్రజలుఏమో నిరుపేదలు. 195 దేశాలలో ఆయు ప్రమాణంరీత్యా మనదేశం117లో ఉన్నది. ఆయు ప్రమాణం 67 సంవత్సరాలు మాత్రమే. అత్యంత తక్కువగా ప్రజలు జీవిస్తున్నారు.ప్రపంచ పేదలలో ఒకటి బై నాలుగోవ వంతు మనదేశ ప్రజలే. గ్లోబల్ హంగర్ ఇండెక్స్‌లో 107 దేశాలలో 94వ స్థానం మనది. ఇంకాఎలా మానవాభివృద్ధి ఎక్కువగా ఉంటుంది. 1990లో మన దేశస్థూల జాతీయోత్పత్తిలో ఒకశాతం మాత్రమే కలిగిఉన్న మన బిలియనీర్ల సంపద నేడు 25శాతానికి పెరిగింది. దీనివలన దేశంలో అసమానతలు పెరిగాయి. 1924 లోనే బి.ఆర్.అంబేద్కర్ ఇలా అన్నారు. సాంఘిక ఆర్థిక అసమానతల వలన ప్రజాస్వామ్య పునాదులు కదలిపోతాయి. ●

**ఎడిట్ పేజీకి..** ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

## సోనియాచైర్మన్‌గా ఉన్న ట్రస్టు, ఫౌండేషన్ రిజిస్ట్రేషన్లు రద్దు

### ఉత్తర్వులు జారీచేసిన కేంద్ర హోంశాఖ

**న్యూఢిల్లీ, అక్టోబరు 23:** కేంద్రహోం వ్యవహారాలశాఖ విదేశీ విరాళాల క్రమబద్ధీకరణ కింద రెండు స్వచ్ఛందసంస్థలరిజిస్ట్రేషన్లను రద్దుచేసింది. కాంగ్రెస్ నాయకురాలు సోనియాగాంధీ రాహుల్‌గాంధీకి పరిచయం ఉన్న ఈ రెండుసంస్థలు అవకతవకలకు పాల్పడినట్లు సీనియర్‌ప్రభుత్వ అధికారి ఒకరు తెలిపారు. ఎఫ్‌సిఆర్‌ఎ చట్టం కింద విదేశీ విరాళాలు తీసుకునే సంస్థలు విధిగా రిజిస్ట్రేషన్ చేయించుకుని ఉండాలి. ఇపుడు రిజిస్ట్రేషన్‌రద్దుతో ఈరెండు సంస్థలు విదేశీ విరాళాలు పొందలేవు. కాంగ్రెస్ మాజీ అధ్యక్షురాలు సోనియా గాంధీ అధ్యక్షతను రాజీవ్‌గాంధీ ఫౌండేషన్ కొనసాగుతోంది. రాజీవ్‌గాంధీ చారిటబుల్‌ట్రస్టురెండింటిని నిర్వహిస్తున్నారు. ఈ రెండుసంస్థల ఎఫ్‌సిఆర్‌ఎ రిజిస్ట్రేషన్‌ను హోంశాఖ రద్దుచేసింది. 2020 గాల్వన్ సంఘటనలో 20 మంది సైనికులు చైనా సైనికులతో జరిగిన ఘర్షణల్లో చనిపోయిన సంఘటన తర్వాత రాహుల్‌గాంధీ తన విమర్శల వాడిని పెంచారు. ప్రభుత్వం మన ప్రాదేశికప్రాంతాన్ని చైనాకు అప్పగిస్తోందని ఆరోపించారు. దీనిపై అప్పట్లో బిజెపి కాంగ్రెస్ పరంగా భారీ విమర్శలయుద్ధమేనడిచింది. ఇపుడు బిజెపిప్రభుత్వంలో కాంగ్రెస్ పార్టీకి అనుబంధంగా ఉన్న ఈ రెండు ఎన్‌జిఒలు విదేశీ విరాళాలను చైనా ప్రభుత్వంనుంచే స్వీకరించాయని, 2005:06లో చైనా విరాళాలు అందాయని హోంశాఖ వెల్లడించింది. ఈ ఆరోపణలపై దర్యాప్తునకు హోంశాఖ అంతర్ మంత్రిత్వశాఖల కమిటీని నియమించింది. కమిటీ ఏర్పాటయిన రెండేళ్ల తర్వాత హోంశాఖ ఇటీవలే ఎన్‌జిఒల రెండు రిజిస్ట్రేషన్లను రద్దుచేసింది. ఈ రెండుసంస్థలు ఎఫ్‌సిఆర్‌ఎ పరిధిలో అనేక అవకతవకలకు పాల్పడ్డాయని, అందువల్లనే రద్దుచేసినట్లు అధికారులు తెలిపారు. డిసెంబరు 2021లోనే వార్షిక రిటర్నులు దాఖలుచేసారని,ఈ సంస్థలు ఎలాంటి విదేశీ విరాళాలు తీసుకోలేదని 2020:21 సంవత్సరంలో తమకు ఎలాంటి విరాళాలు అందలేదని వెల్లడించారు. అయితే ఖాతా నిల్వ మాత్రం 11.5 కోట్లు రాజీవ్‌గాంధీ చారిటబుల్‌ట్రస్టుకు, 13.5 కోట్లు రాజీవ్‌గాంధీ ఫౌండేషన్‌లోను చూపిస్తున్నాయి. బిల్ మెలిండా గేట్స్ ఫౌండేషన్ కూడా ట్రస్టుకు భారీ విరాళాలిచ్చిన సంస్థగా నిలిచింది. ఇక రాజీవ్‌గాంధీ ఫౌండేషన్‌ను 1991లోనేస్థాపించారు.సోనియాఈసంస్థకుకూడా చైర్మన్‌గా కొన సాగారు.మాజీ ప్రధాని మన్మోహన్‌సింగ్, పిచిదంబరం, మాంటెక్‌సింగ్ అహ్లూవా లియా, సుమన్‌దూబే,రాహుల్‌గాంధీ,డా.అశోక్‌గంగూలీ, ప్రియాంకగాంధీ వాద్రాలు ట్రస్టీలుగా నియమితులయ్యారు.ఈసంస్థకూడాజవహర్‌భవన్‌లోనే కొనసాగుతోంది.

## ఉచితాలంటూ సామాన్యులను అవమానించొద్దు

### ప్రధాని మోడీపై ఢిల్లీ సిఎం కేజ్రీవాల్ మండిపాటు



**న్యూఢిల్లీ:** రాజకీయాల్లో ఉచితాల సంస్కృతి పెరిగిపోతోందంటూ ప్రధాని నరేంద్రమోడీ చేస్తున్న వ్యాఖ్యలపై ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ మరో సారి విమర్శలు గుప్పించారు. సామాన్య ప్రజల్ని పదేపదే ఉచితాలంటూ అవమానించొద్దని ప్రధాని మోడీనుద్దేశిస్తూ కేజ్రీవాల్ అన్నారు. శనివారం మధ్య ప్రదేశ్‌లో ఓ కార్యక్రమంలో వర్చువల్‌గా పాల్గొన్న సందర్భంగా ప్రధాని తన ప్రసంగంలో రాజకీయాల్లో ఉచితాల సంస్కృతి అంటూ ప్రతిపక్షాల నుద్దేశిస్తూ విమర్శించారు. దేశానికి ఉచితాల నుంచి విముక్తి కల్పించాలని ఆ సందర్భంగా ప్రధాని అన్నారు. ఎంతోమంది పన్ను చెల్లింపుదారులు తనకు ఈ విషయంపై చాలా లేఖలు పంపారని ప్రధాని పేర్కొన్నారు. ఆదివారం అందుకు సంబంధించిన వీడియోను ట్విట్టర్ వేదికగా షేర్ చేస్తూ కేజ్రీవాల్ కౌంటరిచ్చారు. నిత్యావసరాల ధరలు పెరిగిన వేళ సామాన్యులకు ఉచిత విద్య, ఉచిత వైద్యం, ఔషధాలు, విద్యుత్ ఇస్తే తప్పేమిటని కేజ్రీవాల్ ప్రశ్నించారు. రాజకీయ నేతలు ఎన్నో ఉచితాలను పొందుతున్నారని, అలాంటపుడు సామాన్యులు పొందితే తప్పేంటని కేజ్రీవాల్ అన్నారు.ఎంతోమంది ధనవంతులకు బ్యాంకులు రుణాలు మాఫీ చేసినపుడు సామాన్యులకు కనీససదుపాయాలు కల్పిస్తే తప్పేంటని కేజ్రీవాల్ కౌంటరిచ్చారు.

## ఛత్తీస్‌గఢ్‌లో నర్సు గ్యాంగ్ రేప్

### నిందితుల్లో ఒకరు మైనర్

**రాయ్‌పూర్:** ఛత్తీస్‌గఢ్‌లోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పని చేస్తున్న ఓ నర్సు సామూహిక అత్యాచారానికి గురయ్యారు. ఆమె ఒంటరిగా ఉండగా, లోపలికి చొరబడిన నలుగురు దుండగులు చేతులు కట్టేసి నోరు మూసి సామూహిక అత్యాచారానికి పాల్పడ్డారు. దీనికి సంబంధించి ముగ్గురు నిందితులు పట్టుబడగా, ఒకడు పరారీలో ఉన్నాడు. పట్టుబడ్డ నిందితుల్లో ఒకడు మైనర్(17) అని పోలీసులు తెలిపారు.మహేంద్రగఢ్ జిల్లా చిప్చిపి గ్రాయంలో శుక్రవారం మధ్యాహ్నం 3 గంటలవేళ ఈ ఘోరం జరిగింది. ఆరోగ్య కేంద్రంలో తాను ఒంటరిగా ఉన్న సమయంలో నలుగురు దుండగులు తనపై అత్యాచారానికి పాల్పడ్డారని బాధితురాలు పోలీసులకు ఫిర్యాదు చేశారు. తనపై జరిపిన అత్యాచారాన్ని వీడియో తీశారని, విషయం ఎవరికైనా చెబితే చంపేస్తామని బెదిరించారని ఆమె పేర్కొన్నారు. ఈ ఘటనను బిజెపి ఖండించింది. కాంగ్రెస్ నేతృత్వంలోని ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఆందోళన చేపట్టింది. ఈ ఘటనపై స్థానిక కాంగ్రెస్ ఎమ్మెల్యే వినయ్‌జైశ్వాల్ స్పందించారు. నిందితులపై ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకుంటుందని తెలిపారు. ఈ ఘటనతో మహిళా ఆరోగ్య సిబ్బంది ఆందోళన వ్యక్తం చేస్తోంది. తమకు తగిన భద్రత కల్పించకపోతే పని చేయలేమని జిల్లా ఆరోగ్యకేంద్రం చీఫ్ హెల్త్ ఆఫీసర్ ప్రతిమాసింగ్ అన్నారు.

## ఒక్కరోజులో కరోనా కేసులు 1994, మృతులు 4

### దేశంలో మొత్తం బాధితులు 4,46,42,742

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,అక్టోబర్23:** భారత్‌లో కరోనా వైరస్ వ్యాప్తి కొనసాగుతోంది.గడిచిన 24 గంటల్లో దేశవ్యాప్తంగా 1994 కేసులు నమోదయ్యాయి. నలుగురు మరణించారు.ఇప్పటివరకు దేశంలో కరోనా బారిన పడిన మొత్తం బాధితులసంఖ్య 4,46,42,742కి చేరిందని కేంద్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమశాఖ వెల్లడించింది.మొత్తం బాధితుల్లో ఇప్పటి వరకు 4,40,90,349మంది కోలుకోగా 23,432మంది దేశంలోని వివిధ ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు.ఇప్పటి వరకు దేశంలో కరోనా కారణంగా మృతి చెందినవారిసంఖ్య 5,28,961కు చేరినట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది.ప్రస్తుతం దేశంలో కరోనా వైరస్ బారినపడి కోలుకుంటున్నవారి(రికవరీ రేటు) 98.76 శాతంగా ఉంది.దేశంలో కరోనా కారణంగా మరణాల రేటు 1.19శాతంగా ఉంది. మహారాష్ట్రలో కరోనాపాజిటివ్ కేసులసంఖ్య 81,29,894కి చేరగా, 79,79,019మంది వరకు కోలుకున్నారు.1,48,379మంది ప్రాణాలు కోల్పోయారు. కేరళలో కరోనాపాజిటివ్ కేసుల సంఖ్య 68,19,469కి చేరింది.అందులో 67,44,122మంది కోలుకున్నారు.71,342మంది మరణించారు. కర్ణాటకలో కరోనాపాజిటివ్‌కేసుల సంఖ్య40,67,871కి చేరింది. అందులో 40,25,289 మంది కోలుకున్నారు. 40,295మంది మరణించారు. తమిళనాడులో కరోనా బాధితుల సంఖ్య35,90,452కిచేరింది.అందులో 35,49,088 మంది కోలుకున్నారు.38,048మంది మరణించారు.


## ప్రపంచదేశాల్లో 63.27 కోట్లకు చేరిన కరోనా కేసులు

### 65.82 లక్షలకు పెరిగిన మరణాలు

**జెనీవా, అక్టోబరు 23:** ప్రపంచదేశాల్లో కరోనా కేసులు రోజురోజుకూ పెరుగుతున్నాయి. అమెరికాదేశానికి ప్రపంచదేశాల్లో మొత్తం 63.27 కోట్లమందికి కరోనా సోకి వారిలో 65.82లక్షలమంది చనిపోయారు. మరో 38,569 మంది పరిస్థితి ఆందోళనగాఉంది. రికవరీలు 61.16 కోట్లకుపైగా నమోదుకాగా మరో 1.46కోట్లమంది ఇప్పటికీ వైరస్‌తో సతమతమవుతున్నారు. యూరోప్ దేశాల్లో మొత్తం 23.31కోట్లకుపైగా కరోనా కేసులు నమోదుకాగా వారిలో 19.36 లక్షల మంది చనిపోయారు. మరో 9900మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 22.53కోట్లకుపైగా నమోదుకాగా మరో58.77లక్షలమంది ఇప్పటికీ మృత్యువుతో పోరాడుతున్నారు. ఉత్తరఅమెరికా దేశాల్లో మొత్తం 111.74 కోట్లకుపైగా కేసులునమోదుకాగా వారిలో 15.49లక్షలమంది చనిపోయారు.మరో 7866 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది.రికవరీలు 11.28 కోట్లకుపైగా నమోదుకాగా మరో 30.74లక్షలమంది ఇప్పటికీ వైరస్‌తోపోరాడుతున్నారు. ఆసియా దేశాల్లో మొత్తం 19.26కోట్లకుపైగా కేసులునమోదుకాగావారిలో 14.85లక్షలమంది చనిపోయారు.మరో9561మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 18.65 కోట్లకుపైగా నమోదుకాగా మరో 46.82 లక్షలమంది ఇప్పటికీ ఆసుపత్రుల్లోనే కొనసాగుతున్నారు. దక్షిణఅమెరికా దేశాల్లో మొత్తం కరోనా బాధితులు 6.43 కోట్లకుపైగానమోదుకాగా వారిలో 13.32లక్షలమందిచనిపోయారు. మరో 10,149 మందిపరిస్థితి ఆందోళనగాఉంది. రికవరీలు 6.26 కోట్లకు పైగా నమోదుకాగా మరో7.37లక్షలమంది ఇప్పటికీ మృత్యువుతోపోరాడుతున్నారు. ఆఫ్రికాదేశాల్లో మొత్తం1.26కోట్లకుపైగా కరోనా బాధితులుండేవారిలో 2,57,766 మందిచనిపోయారు.ఇక 19దేశాల్లోకేసులనమోదుకాగా 1.25 కోట్ల మందికిపైగాబాధితులుండేవారిలో21,434మందిపరిస్థితి ఆందోళనగా ఉంది.

# శ్రీరాముని పాలన విధానాలే 'సబ్‌కాసాథ్ సబ్‌కా వికాస్'కు ప్రేరణ

## అయోధ్యలో ప్రధాని మోడీ



**అయోధ్య, అక్టోబరు 23:** శ్రీరాముడు ఆచరణలో చూపించిన విలక్షణత, తన మాటలు ఆలోచనలు పరిపాలన విధానం ప్రస్తుతం అనుసరిస్తున్న సబ్‌కా సాత్ సబ్‌కా వికాస్‌కు ప్రేరణ అని ప్రధానిమోడీ అన్నారు. ఆనాడు శ్రీరాముడు ఆచరించిన విధానాలే నేటి మన పాలన దార్శనికతకు ప్రేరణ అని ప్రధాని పేర్కొన్నారు. ఉత్తరప్రదేశ్‌లోని అయోధ్యలో దీపావళి సందర్భంగా రామమందిరం సందర్శించి అక్కడి రామ్‌లల్లాకు ప్రత్యేక పూజలు చేసారు. అనంతరం రామ్‌కథా పార్కులో శ్రీరాముడు సీతాదేవికి పట్టాభిషేకం నిర్వహించిన విధానం తెలిపే పార్కులో నిర్వహించిన సభలో ప్రధానిమోడీ మాట్లాడుతూ ఆరాముడు ఆశీర్వాదం వల్లనే తనకు దేవత దర్శనం నేడు లభించిందని అన్నారు. అయోధ్య మొత్తంగాను, ఉత్తం ప్రదేశ్, ప్రపంచదేశాలప్రజలు ఈరోజు సరయూనది ఒడ్డున దీపోత్సవాన్ని వీక్షించనున్నారని అన్నారు. ఆజాదీకా అమృత్ మహోత్సవ్ జరుపుకుంటున్నందున రాముడి వంటి సంకల్పం దేశాన్ని కొత్త శిఖరాలకు తీసుకెళుతుందని అన్నారు. సబ్‌కేసాథ్, సబ్‌కావికాస్, సబ్‌కాప్రార్తన్‌లకు కూడా ఒక ఆధారంగా నిలుస్తుందని ఈసందర్భంగామోడీ అన్నారు. రానున్న 25 ఏళ్లలో అభివృద్ధిచెందిన భారత్‌కోసం ఆకాంక్షించేప్రజలకు శ్రీరాముడు ఆశయాలు, విలక్షణ పాలన విధానాలు వెలుగునిస్తాయని అత్యంత కష్టమైన లక్ష్యాలను సాధించే ధైర్యాన్ని ఆ దేవదేవుడు అందరికీ ఇవ్వాలని ఆకాంక్షిస్తున్నట్లుప్రధాని తెలిపారు. సరయూ నది ఒడ్డున ఉన్న రామ్‌కిపైడి వద్ద 3డి హోలోగ్రాఫిక్‌ప్రొజెక్షన్ మ్యాపింగ్‌షోతోపాటు గ్రాండ్ మ్యూజికల్ లేజర్‌షోను కూడా మోడీ వీక్షించారు. సాయంత్రం సరయూనదిఒడ్డున అత్యంతవైభవోపేతంగా నిర్వహించిన ఆర్తిని కూడా ప్రధాని వీక్షించి తర్వాత దీపోత్సవ్ వేడుకలు ప్రారంభించారు.

సరయూ నది ఒడ్డున రామ్‌కీ పైడి వద్ద 22వేలమందికిపైగా వలంటీర్లు పాల్గొన్న దీపోత్సవ వేడుకలు ఉత్తరప్రదేశ్‌లో అట్టహాసంగా నిర్వహించారు. సుమారు 15లక్షల మట్టిదీపాలను వెలిగించినట్లు అయోధ్య డివిజన్ కమిషనర్ నవదీప్ రిన్వాతెలిపారు. మిగిలిన దీపాలను పట్టణంలోని ముఖ్యకూడళ్లలో ఉంచారు. ఐదు యానిమేటెడ్ శకటాలు వివిధ రాష్ట్రాల నుంచి నృత్యరూపాలనుప్రదర్శించే 11 రామ్‌లీలా శకటాలు కూడా దీపోత్సవంలో పాల్గొన్నాయి.

**రామ్‌మందిర్ నిర్మాణంపై ప్రగతిసమీక్ష**

అంతకుముందు అయోధ్యకు చేరుకున్న ప్రధానిమోడీయుపిసిఎం ఆదిత్యనాథ్‌తో కలిసి రామమందిర నిర్మాణ ప్రగతిని సమీక్షించారు. కొనసాగుతున్న ప్రాజెక్టుపనులను కొన్నింటిని ఆయన పరిశీలించారు. ఈసందర్భంగా ట్రస్టునిర్వాహకులు ప్రాజెక్టులో కొనసాగుతున్న పనుల వివరాలను ప్రధానికి వివరించారు. 2020 ఆగస్టు ఐదున రామమందిర నిర్మాణం కోసం భూమిపూజ తర్వాత ప్రధాని అయోధ్యకు రావడం ఇదే తొలిసారి. తాత్కాలిక రామాలయానికి వెళ్లి రామ్‌లల్లాకు ప్రార్థనలుచేసారు. అక్కడ మట్టిదీపం వెలిగించి ఆరతి ఇచ్చారు. ఆలయప్రధాన అర్చకులు ఆచార్య సత్యేంద్రాస్ ప్రధానినుదిటిపై సింధూరం అద్దారు. ఈకార్యక్రమంలో ముఖ్యమంత్రియోగి ఆదిత్యనాథ్‌తోపాటు గవర్నర్ ఆనందిబెన్‌పటేల్‌లు కూడా పాల్గొన్నారు.

# మూడోసారి చైనా అధ్యక్షుడుగా జిన్‌పింగ్

## మావోజెడాంగ్ తర్వాత మూడోసారి ఎన్నిక



**బీజింగ్, అక్టోబరు 23:** చైనా అధ్యక్షుడుగా జిన్‌పింగ్‌మూడోసారి ఎన్నికయ్యారు. దేశాన్ని పాలించే ఏడుగురుసభ్యుల స్టాండింగ్‌కమిటీ జిన్‌పింగ్‌ను పార్టీప్రధాన కార్యదర్శిగా ఎన్నుకున్నట్లు వెల్లడించింది. దీనితో కమ్యూనిస్టుపార్టీ వ్యవస్థాపకుడు మావో జెడాంగ్ తర్వాతతిరిగి అంతటి శక్తివంతమైన చైనా అధినేతగా జిన్‌పింగ్ నిలిచారు. స్టాండింగ్‌కమిటీ సభ్యులతోకలిసి మీడియాతోమాట్లాడిన జిన్‌పింగ్‌మూడోసారి చైనా అధ్యక్షుడిగా పార్టీ ప్రధాన కార్యదర్శిగా ఎన్నికైనట్లు ఆయనే స్వయంగా ప్రకటించారు. మరో ఐదేళ్లపాటు ఆయనే అధ్యక్షుడుగా కొనసాగుతారు. ఈసం దర్భం గా చైనా అవసరం ప్రపంచానికి ఎంతో ఉందని ఆయన ఉద్ఘాటించారు. ఈసారి సరికొత్తప్రీమియర్‌ను ఎన్నుకున్నారు. షాంగైలో చైనా కమ్యూనిస్టుపార్టీ కార్యదర్శిగాపనిచేసిన 63 ఏళ్ల లీ కియాంగ్‌ను ప్రీమియర్‌పదవికి ఎంపికచేసారు. జిన్‌పింగ్ అత్యంత సన్నిహితమైన వ్యక్తి. గతంలో ఝజియాంగ్‌ప్రావిన్స్‌లో వీరిద్దరూ కలిసి పనిచేసారు. ప్రస్తుతం పార్టీలో జిన్‌పింగ్ తర్వాతస్థానంలోకి లీకియాంగ్‌చేరుకున్నారు. ఇక పార్టీ పొలిట్‌బ్యూరో స్టాండింగ్‌కమిటీ కొత్తసభ్యులపేర్లను కూడా ప్రకటించారు. కమిటీలో జిన్‌పింగ్, లీకియాంగ్,ఝావోలిజి, వాంగ్ హునింగ్; కాయికీ, డింగ్‌షూషాంగ్, లీషీలకు చోటు కల్పించారు. ఇక కేంద్ర కమిటీ సభ్యుల జాబితానుంచి పలువురునేతలపేర్లను తొలగించారు. వీరిలోప్రధాని లీఖెకియాంగ్(67), నేషనల్ పీపుల్స్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ లీఝాన్షు(72), చైనా పీపుల్స్ పొలిటికల్ కన్సల్టేటివ్ కాన్ఫరెన్స్‌ప్రెసిటెండ్ వాంగ్ యాంగ్(67) మాజీ ఉప ప్రధాని హన్‌జెంగ్(67)లు ఉన్నారు. చైనా కమ్యూనిస్టుపార్టీ నేతగా దేశ అధ్యక్షుడుగా పదేళ్ల పదవీకాలాన్ని ఈ ఏడాదితోనే పూర్తిచేసుకుంటున్న జిన్‌పింగ్ పార్టీ వ్యవస్థాపకుడు మావోజెడాంగ్ తర్వాత మూడోసారి అధికారంలోకి వచ్చిన మొదటి చైనా అధ్యక్షుడు కావడం విశేషం. మావోజెడాంగ్ సుమారు మూడు దశాబ్దాలపాటుచైనాను పాలించారు. ఐతే 1980 తర్వాత పార్టీలో కొన్ని నిబంధనలను తీసుకొచ్చారు. ఎవరూ కూడా పదేళ్లకు మించి అధికారంలో ఉండకూడదన్న నిబంధనతె చ్చారు. కానీ జిన్‌పింగ్ కోసం ఆనిబంధనను కమ్యూనిస్టుపార్టీ పక్కనపెట్టింది. జిన్‌పింగ్ హయాంలోనే ఆ నిబంధనకు సవరణలు జరిగాయి. జిన్‌పింగ్‌కూడా మావోజెడాంగ్‌లాగే జీవితాంతం అధికారంలో ఉండే లక్ష్యంతోనే ఈ సవరణలు తెచ్చారు. పార్టీ కాంగ్రెస్ సమా వేశాలు విజయవంతంగా ముగించామని, పార్టీ పతాకాన్ని అత్యున్నత స్థానంలో ఉంచినట్లు జిన్‌పింగ్ వెల్లడించారు. భవిష్యత్తులో పార్టీని మరింత సమిష్టిగా నడపడానికి బలాలను సమ్మిళితంచేసామన్నారు. అంతేకాకుండా అంతర్జాతీయ సమాజం తమ పార్టీ ప్లీనరీని ఆసక్తిగా గమనిస్తోందన్నారు. వివిధ దేశాల అధిపతులు శుభాకాంఖలు తెలుపుతూ సందేశాలు పంపుతున్నట్లు చెప్పిన షీజిన్‌పింగ్ వారికి ధన్యవాదాలు తెలిపారు. చైనా సెంట్రల్ మిలిటరీ కమిషన్ అధినేతగా కూడా జిన్‌పింగ్ ఎన్నికయ్యారు. చైనా అధ్యక్షుడుగా రెండుసార్లకంటే ఎక్కువ ఉండకూడదన్న నిబంధనలను 2018లోనే రద్దుచేసిన జిన్‌పింగ్‌మూడో సారి పగ్గాలకు ఆనాడే బాటలువేసుకున్నారు. ప్రపంచంలో భారీ ఆర్థికవ్యవస్థగా చైనా ఎదుగుదల, భారీ సైనిక విస్తరణ, అమెరికానుంచి బలమైన వ్యతిరేక తను దృష్టిలో ఉంచుకుని జిన్‌పింగ్ మరింత దూకుడు ప్రదర్శించారు. అయితే ఆయన బలీయమైన శక్తిగా ఎదిగినప్పటికీ రాబోయే ఐదేళ్లలో భారీ సవాళ్లనుఎదుర్కొంటున్నారు.అప్పుల ఊబిలో కూరుకుపోయిన ఆర్థికవ్యవస్థ అమెరికానుంచి పెరుగుతున్నపోటీని తట్టుకోవడం వంటివి ఉన్నాయి.

# బ్రిటన్ ప్రధాని అభ్యర్థి రేసులో రిషిసునాక్

## మీరు ఛాన్సిస్తే సంక్షోభం కట్టడిచేస్తా!



**లండన్, అక్టోబరు 23:** బ్రిటన్‌ప్రధానమంత్రిగా లిజ్‌ట్రస్ రాజీనామా చేసిన తర్వాత ప్రధానిరేసులో భారతీయ మూలాలున్న రిషిసునక్ దూసుకుపోతున్నారు. మాజీ ఆర్థిక మంత్రి కూడా అయిన సునక్‌కు ముందు కన్సర్వేటివ్ ఎంపిల్లో 100 మందికిపైగా మద్దతుంటే రానురాను మరింత మద్దతుపెరుగుతూ పోతోంది. ప్రధానిగా తాను లిజ్‌ట్రస్ స్థానంలో వచ్చేందుకు పోటీలో ఉన్నట్లు ఆయన స్వయంగా ప్రకటించారు. గ్రేట్‌బ్రిటన్‌లో నెలకొన్న ఆర్థిక సంక్షోభం కట్టడిచేయగలనన్న విశ్వాసంతోనే తాను ప్రధాని పోటీలోకి వచ్చినట్లు తెలిపారు. కన్సర్వేటివ్‌పార్టీ నాయకునిగాను, రానున్న భావిప్రధానిగా మీముందుకు వచ్చేం దుకు సిద్ధంగా ఉన్నట్లు ఆయన ట్విట్టర్‌లో పోస్టుచేసారు. లిజ్‌ట్రస్ ఎన్నికల ప్రక్రియలో సునక్‌ను ట్రస్ అధిగమించి విజయం సాధించారు. బోరిస్‌జాన్సన్ స్థానంలో ట్రస్ ఎన్నికయ్యారు. ప్రపంచంలో గొప్పదేశంగా భాసిల్లుతున్న గ్రేట్‌బ్రి టన్‌లో ఆర్థిక సంక్షోభం అంతుబట్టకుండా ఉందని నేతలుపేర్కొంటున్నారు. పార్టీని సమైక్యపరిచి, ఆర్థిక వృద్ధిని మెరుగుపరిచి సంక్షోభాన్ని కట్టడిచేసేందుకు శక్తివంచనలేకుండా కృషిచేస్తానని అన్నారు. ప్రస్తుతం తన ప్రత్యర్థులకంటే రేసు లో మరికొందరు కన్సర్వేటివ్‌పార్టీ ఎంపిలమద్దతును రిషిసునక్ పొందగలిగారు. మాజీ రక్షణ మంత్రి పెన్నీ మోర్డాంట్; జాన్సన్ వీరిద్దరూ కూడా మరోసారి రేసులోకి వస్తున్నారు. జాన్సన్‌ప్రభుత్వంలో ఆర్థికమంత్రిగా ఉన్న సునక్ గత జులైలోనే రాజీనామాచేసి వైదొలగడంతో తిరుగుబాటుకు బీజం పడింది. తాను ప్రధానిగా ఎన్నికైతే ప్రతిస్థాయిలోను ఆర్థిక సమతుల్యత, బాధ్యత, సమైకృత, వృత్తినైపుణ్యాన్ని మరింతగా వృద్ధిచేస్తానని, ప్రతినిత్యం ఆర్థిక వ్యవస్థపైనే దృష్టిసారించి పనిచేసి సంక్షోభం కట్టడి తన ప్రాధాన్యతగా భావిస్తానని చెప్పారు. మన సమస్యలన్నీ పరిష్కరించేందుకు మీరంతా నాకు ఒక అవకాశం ఇవ్వా లనికోరారు. కేబినెట్‌లోతాను మంత్రిగా ఉన్నకాలంలో చేపట్టిన చర్యలు, కార్యాచరణను ఆయన వివరించారు. కొవిడ్ మహమ్మారికాలంలో చేపట్టిన చర్యలను ఈసందర్భంగా ఆయన ప్రస్తావించారు. ఇపుడు మనం ఎదుర్కొంటున్న సవాళ్లు మరిన్ని పెద్దవని,అయితేపరిష్కారానికి చేయిదాటిపోలేదన్నారు. పెద్దపెద్ద సమస్యలన్నింటినీ ముందు పరిష్కరించేదుకు పక్కాప్రణాళికతో వెళతానని చెప్పారు. 2019 మేనిఫెస్టోను మరోసారి ఆయన ఈ సందర్భంగా ఉదహరించారు.



## వచ్చేనెలలో సౌదీ యువరాజు భారత్ పర్యటన

**న్యూఢిల్లీ, అక్టోబరు 23:** సౌదీ యువరాజు సౌదీ అరేబియా రాజ్యం ప్రధాని మహ్మద్‌బిన్‌సల్మాన్ వచ్చేనెలమధ్యస్తంలో భారత్‌కు ర4ఆనున్నారు. నవంబరులోనే ఇండోనేసియాలోని బాలిలో జి20 దేశాల సదస్సు జరగనున్నది. ఈనేపథ్యంలో ఆసదస్సుకు వెళుతూ మార్గమధ్యంలో భారత్‌కు వస్తారు. ప్రధాని నరేంద్రమోడీని కలిసి చర్చలు జరిపి తిరిగి బాలిసదస్సుకు వెళతారు. వచ్చేనెల 14వ తేదీ ఉదయాన్నే ఆయన భారత్‌కు వచ్చి అదేరోజు తిరుగు ప్రయాణం అవుతారు. సౌదీ విద్యుత్‌మంత్రి అబ్దులా జి జ్ బిన్ సల్మాన్ ఈ వారంలోనే భారత్‌లో పర్యటించారు. చమురు ఉత్పత్తిపై కోత విధిస్తూ ఒపెక్ దేశాలు నిర్ణయించుకున్న నేపథ్యంలో సౌదీ విద్యుత్‌మంత్రి పర్యటన ప్రాధాన్యత సంతరించుకుంది. అలాగే అదేసమయంలో చైనా అధికారులతో ఆన్‌లైన్‌లో చర్చలుజరిపారు. వాణిజ్యమంత్రి పియూష్‌గోయల్, పెట్రోలియం మంత్రి హర్‌దీప్‌సింగ్‌పూరి, విద్యుత్ మంత్రి ఆర్‌కెసింగ్‌లతోకూడా సౌదీ ఇంధన మంత్రి చర్చలు జరిపారు.

## ఎంవిఎ ప్రభుత్వ నిర్ణయాలు రద్దుచేసిన షిండే సర్కార్

**ముంబయి, అక్టోబరు 23:** మహారాష్ట్రలో ఎంవిఎ ప్రభుత్వ హయాంలో తీసుకున్న డజనుకుపైగా కీలక నిర్ణయాలను షిండే ఫడ్నవిస్‌ప్రభుత్వం పెండింగ్‌లో ఉంచింది. కొన్నింటిని రద్దుచేసింది. వీరిలో ఆరేమెట్రోకార్‌షెడ్ తరలింపునిర్ణయం కూడా ఉంది. రాష్ట్రంలోని వివిధ కేసుల్లో సిబిఐ దర్యాప్తునకు కూడా సుముఖత వ్యక్తంచేసింది. వందరోజులు పూర్తిచేసుకున్న షిండే ఫడ్నవిస్‌ప్రభుత్వం ఈనెలలో శివసేన ఆధ్వర్యంలోని ఎంవిఎ ప్రభుత్వం వివిధ కేసుల దర్యాప్తునకు తన అభిప్రాయాన్ని తెలపకపోవడం వంటిచర్యలుతీసింది. కేవలం రాజకీయ కక్షలకోసమే ఈ సంస్థనువినియోగిస్తున్నట్లు అప్పట్లో ఎంవిఎ భావించింది. షిండే ఆధ్వర్యంలో బిజెపి మద్దతుతో ఏర్పడిన ప్రభుత్వం ఎంవిఎ ప్రభుత్వ పతనానికి దారితీసింది. షిండే ముఖ్యమంత్రిగా బాధ్యతలుస్వీకరించడం, దేవేంద్ర ఫడ్నవిస్ డిప్యూటిసిఎంగా నియమితులవడం జరిగిపోయాయి. ప్రభుత్వం ఏర్పాటయిన వెంటనే గతంలో బిజెపి శివసేన ఆధ్వర్యంలోని ప్రభుత్వం తీసున్న అనేకనిర్ణయాలను రద్దుచేసింది. ఇపుడు షిండే ప్రభుత్వం ఫడ్నవిస్‌ప్రభుత్వ హయాంలో తీసుకున్న నాలుగు కీలక నిర్ణయాలను మళ్లీ పునరుద్ధరిస్తోంది. 2014న 19 సంవత్సరాలమధ్యలో శివసేన బిజెపి ప్రభుత్వం నడిచిన సంగతి తెలిసిందే. ఎపిఎంసిల్లో రైతులకు ఓటింగ్ హక్కులు, అత్యవసర స్థితికాలంలో జైళ్లలో ఉన్నవారికి పింఛన్లు పునరుద్ధరించడం, గ్రామాధిపతులు, మున్సిపల్ కౌన్సిల్ అధ్యక్షులను నేరుగా ప్రజలనుంచే ఎన్నుకునే విధానాన్ని మళ్లీ తెరపైకి తెచ్చారు. మహారాష్ట్ర వ్యవసాయ ఉత్పత్తిమార్కెటింగ్ అభివృద్ధి రెగ్యులేషన్‌చట్టం గ్రామపంచాయితీలు, వ్యవసాయ క్రెడిట్‌సొసైటీలు, బహుళ కోఆపరేటివ్‌సొసైటీలు ఎపిఎంసి సభ్యులను ఎన్నుకునే హక్కులు కల్పిస్తోంది. 2017లోనే బిజెపి శివసేన ప్రభుత్వం ఈచట్టానికి సవరణలుచేసి రైతులు కూడా ఎన్నుకునే అవకాశం కల్పించింది. 2020లో ఎంవిఎ ప్రభుత్వం ఈ సవరణలను రద్దుచేసింది. పాత విధానాన్నే పునరుద్ధరించింది. వెయ్యి చదరపు మీటర్ల భూమి ఉనన రైతులు కూడా సొసైటీల్లో ఓటుహక్కుకువినియోగించుకోవచ్చని ఇపుడు షిండేఫడ్నవిస్‌ప్రభుత్వం తేల్చిచెప్పింది. అలాగే నెలరోజులకంటే ఎక్కువ జైలులో ఉన్న అత్యవసరస్థితిలోని కార్యకర్తలకు ఆగస్టునుంచి రూ.10వేల పింఛన్ లభిస్తుంది. ఒకవేళ జైలుకెళ్లిన వ్యక్తిచనిపోతే ఆతని భార్యకు నెలకు ఐదువేలు లభిస్తుంది. నెలరోజులకంటే తక్కువ జైలుజీవితం గడిపితే నెలకు ఐదువేలు, 2,500చొప్పున లభిస్తాయి. ఎక్కువమంది ఆర్‌ఎస్‌ఎస్‌కు చెందినవారే ఉన్నందున ఈ పింఛన్‌విధానాన్ని ఎంవిఎ ప్రభుత్వం రద్దుచేసింది. కొత్తప్రభుత్వం ఎంవిఎ నిర్ణయాన్ని రద్దుచేసింది. అలాగే ఎన్నికైన సర్పంచ్, డిప్యుటీలపై మొదటి రెండేళ్లలో అవిశ్వాసం ప్రకటించేందుకు వీలులేకుండా చట్టంసవరించింది. అలాగే మరోసారి ఎన్నికలకు వెళుతుండగా ఆరునెలలకు ముందు కూడా అవిశ్వాసం పెట్టకూడదు. షిండేప్రభుత్వం బాధ్యతలుచేపట్టినవెంటనే ఆరే మెట్రోకార్‌షెడ్‌ను హరిత ప్రనాంత ఆరే కాలనీనుంచి కంజూర్‌మార్గ్‌కు తరలించడాన్ని రద్దుచేసింది. ఈనిర్ణయం ముందు 2019లోఈ మెట్రోకార్‌షెడ్ తరలించాలనినిర్ణయించింది. గత ఎంవిఎ ప్రభుత్వం నిర్ణయించిన 850 కోట్లవిలువైన అభివృద్ధిపనులను కూడా షిండే ఫడ్నవిస్‌ప్రభుత్వం నిలిపివేసింది. ఈ నిధుల కేటాయింపు కేవలం ఎన్‌సిపి ఎమ్మెల్యేలకు అనుకూలంగా మాత్రమేజరిగిందన్న విమర్శలు వెల్లువెత్తాయి.

## కర్ణాటకలో ఓ మహిళను చెంపపై కొట్టిన మంత్రి సోమన్న

### పదవి నుంచి తొలగించాలని కాంగ్రెస్ డిమాండ్



**బెంగళూర్:** కర్నాటకలో ఓ మహిళను ఆ రాష్ట్ర మంత్రి చెంపపై కొట్టడం వివాదా స్పదమైంది. చామరాజనగర్ జిల్లా హంగాల గ్రామంలో భూపట్టాల కార్యక్రమం సందర్భంగా ఈ సంఘటన జరిగింది. శనివారం జరిగిన ఈ కార్యక్రమంలో మౌలిక సదుపాయాల అభివృద్ధిశాఖ మంత్రి వి.సోమన్న 175మందికి భూపట్టాలు పంపిణీ చేశారు. ఆ సందర్భంగా ఓ మహిళ తనకు భూమి పట్టా రాలేదంటూ మంత్రి దగ్గరకు ఆవేశంగా వెళ్లింది. దాంతో, సహనం కోల్పోయిన సోమన్న ఆమె చెంపపై చెళ్లుమనిపించారు. ఊహించని ఘటనతో దిక్కుతోచని ఆ మహిళ మంత్రి కాళ్లపై పడింది. ఈ వీడియో ఇప్పుడు వైరల్‌గా మారింది. జరిగిన ఘటనపై మంత్రి సోమన్న క్షమాపణ చెప్పినట్లు తెలుస్తోంది. ఈ సంఘటనపై కాంగ్రెస్‌నేత రణదీప్‌సింగ్ సూర్జేవాలా ఘాటుగా స్పందిం చారు. మంత్రి సోమన్నను పదవినుంచి తొలగించాలని డిమాండ్ చేశారు. బిజెపి మంత్రులకు అసహనం తలకెక్కిందని సూర్జేవాలా మండిపడ్డారు. ఎర్రకోట నుంచి ప్రసంగించిన సందర్భంగా ప్రధాని మహిళలను గౌరవించాలంటూ హితోక్తులు పలికారు. భారతమహిళకు రక్షణ కల్పించే విధానంఇదేనా? అని సూర్జేవాలా ప్రధానిని ప్రశ్నించారు. ప్రధాని దీనిపై వెంటనే స్పందించి, ఆ మంత్రిని తొలగించేందుకు చర్యలు చేపట్టాలని సూర్జే వాలా డిమాండ్‌చేశారు. కర్నాటక బిజెపిమంత్రులు మహిళలను అవమానించడం ఇదే మొదటిసారికాదు. గతేడాది డిసెంబర్‌లో న్యాయశాఖమంత్రి జెసి మధు స్వామి ఓమహిళా రైతు పట్ల దురుసుగా ప్రవర్తించి విమర్శలపాలయ్యారు.

## జిన్‌పింగ్ విధేయులతో నిండిపోయిన పొలిట్‌బ్యూరో కమిటీ

**బీజింగ్,అక్టోబరు 23:** కమ్యూనిస్టుపార్టీ ఐదేళ్లకోసారినిర్వహించే సర్వప్రతినిధుల సభనుంచే చైనా అధ్యక్షుడు జిన్‌పింగ్‌మూడోసారి అధ్యక్షుడుగా ఎన్నిక కాగా ఈసమావేశాల్లోనే కమ్యూనిస్టుపార్టీ ఆఫ్‌చైనా(సిపిసి) 24 మంది సభ్యులతో కూడిన పొలిట్‌బ్యూరోను ప్రకటించింది. విదేశాంగ మంత్రి వాంగ్‌యీ ఈ అత్యున్నత కమిటిని పర్యవేక్షించనున్నారు. ప్రస్తుతం ఉన్న యాంగ్‌జైచీనుంచి ఆయన బాధ్యతలుస్వీకరిస్తారు. హి లిఫెంగ్ జిన్‌పింగ్‌కు కొత్త ఆర్థిక సలహాదారుగాను ఆర్థికవిధానాల రూపకర్తగాను నియమితులయ్యారు. 25ఏళ్లలో మొదటిసారి పొలిట్‌బ్యూరోలో మహిళలకు అవకాశం అనేదే కల్పించలేదు. శనివారంతో చైనా కమ్యూనిస్టు పార్టీ సమావేశాలు పూర్తి అయ్యాయి. గతంలో పార్టీలో పవర్‌సెంటర్‌గా నిలిచిన హుజింటావో తరహాలోనే ఇపుడు జిన్‌పింగ్ మూడోసారి అధ్యక్షుడుగా నిలదొక్కుకోగలిగారు. మాజీ ప్రీమియర్ లీ ఖెయాంగ్‌ను తప్పించడం ఆశ్చర్యం లనిపించింది. పొలిట్‌బ్యూరో స్టాండింగ్‌కమిటీలో నాలుగో ర్యాంకులో ఉన్న లీఖెయాంగ్‌తోపాటు వాంగ్‌యాంగ్‌ను కూడా తప్పించారు. వీరిద్దరూ కూడా హుజింటావో అనుచరులుగా ముద్రపడిన సంగతి తెలిసిందే. వీరిద్దరి తొలగింపుతో చైనాలోని అత్యున్నతస్టాండింగ్‌కమిటీలో జిన్‌పింగ్ ఆయన అనుయాయులతో నింపేందుకు సులువయింది. పొలిట్‌బ్యూరో స్టాండింగ్ కమిటీలో నియమితులయిన ఆరుగురు నాయకులు కూడా సుదీర్ఘకాలంగా జిన్‌పింగ్‌తో సత్సంబంధాలు, విధేయులుగా కొనసాగుతున్నవారేనని తెలుస్తోంది. లిఃయాంగ్‌ను రెండోర్యాంకులో ఉంచారు. లీఖెకియాంగ్‌స్థానంలో లీక్వియాంగ్‌ను ప్రధానిగా నియమించారు. గతంలో జెఝియాంగ్‌ప్రావిన్స్‌కు క్వియాంగ్ చీఫ్‌గా కూడా పనిచేసారు. అప్పుడే జిన్‌పింగ్‌తోమంచి సంబంధాలు ఏర్పరుచుకున్నారు.



## కరోనాతో తల్లిదండ్రులను కోల్పోయిన చిన్నారులతో మధ్యప్రదేశ్ సిఎం దీపావళి సంబరాలు

**భోపాల్ :**కరోనా మహమ్మారి కారణంగా తల్లిదండ్రులను కోల్పోయిన చిన్నారులతో మధ్యప్రదేశ్ ముఖ్యమంత్రి శివరాజ్‌సింగ్ చౌహాన్ తన భార్యతో కలిసి దీపావళి వేడుక జరుపుకున్నారు. పండుగవేళ చిన్నారులను తన నివాసానికి పిలిపించుకొని వారితో ఆనందంగా గడిపారు. ఈ సందర్భంగా చిన్నారులు తన చుట్టూ చేరి కేరింతలు కొడుతుంటే,చౌహాన్ దంపతులు వారితో కలిసి డ్యాన్స్ చేశారు.“ నా పిల్లలారా..మీరు నవ్వుతూ సంతోషంగా ఉండేందుకు నాకు వీలైన ప్రతిదీ చేస్తాను. మన బిజెపి ప్రభుత్వం చేస్తుంద్ని అంటూ చౌహాన్ ట్వీట్ చేశారు. చిన్నారులకు ఆయుష్ కిట్లను బహుమతిగా ఇచ్చారు. కరోనా మహమ్మారి వల్ల అనాథలుగా మారిన చిన్నారులను స్వయంగా ముఖ్యమంత్రే చొరవ తీసుకొని అక్కున చేర్చుకోవడం పట్ల అభినందనలు వెల్లువెత్తుతున్నాయి.

## కర్ణాటక డిప్యూటీ స్పీకర్ కన్నుమూత



**బెంగళూరు, అక్టోబరు 23:** కర్ణాటక అసెంబ్లీ డిప్యూటి స్పీకర్ విశ్వనాథ్ మామని కన్నుమూసారు. బెంగళూరులోని ఒక ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్సపొందుతూ విశ్వనాథ్ తుదిశ్వాస విడిచారు. ఎక్కువగా ఆనంద్ మామనిగా ఆయన పేరుపొందారు. 56 ఏళ్ల విశ్వానాథ్ కాలేయ సంబంధిత వ్యాధితో గడచిన కొంతకాలంగా బాధపడుతున్నారు. భౌతిక కాయాన్ని సౌందట్టినుంచి బెంగళూరుకు తరలించారు. సౌందట్టి తహసీల్దారుకార్యాలయంలో సందర్శకుల కోసం కొంతసేపు ఉంచారు. సౌందట్టికి సమీపంలోని యాదరావిరోడ్డులో ఉన్న కుటుంబ ఫామ్ హౌస్‌లో అంత్యక్రియలునిర్వహిస్తారు. ముఖ్యమంత్రి బసవరాజ్ బొమ్మయి, ఇతర కేబినెట్‌సభ్యులు అంత్యక్రియలకు హాజరవుతారు.కడుపులో నొప్పి వస్తున్నదన్న బాధతో ఆయన్ను ఆగస్టులోనే ఆసుపత్రిలోచేర్పించారు. ఆగస్టు రెండోవారంలో ఆయన బెంగళూరునుంచి చెన్నైకు వచ్చారు. కాలేయ సమస్యలపై హెపటాలజిస్టు చికిత్సకోంసాయన చెన్నైకు వచ్చారు. నెలరోజుల క్రితమే ఆయన్ను బెంగళూరుకు తరలించారు. సౌందట్టి నియోజకవర్గంనుంచి మూడుసార్లు ఎమ్మెల్యేగా గెలిచిన మామని బిజెపిలోశక్తివంతమైన నేత. ఆయన తండ్రి చంద్రశేఖర్ మల్లిఖార్జున్ మామని కూడా డిప్యూటి స్పీకర్‌గా 1990ల్లో పనిచేసారు. చంద్రశేఖర్‌కూడా నాలుగుసార్లు ఎమ్మెల్యేగా గెలిచారు. ఒకపర్యాయం స్వతంత్రునిగా వచ్చారు. మరోమూడుసార్లు జనతాపరివార్ అభ్యర్థిగా గెలిచారు. ఆయన మేనమామ విశ్వనాథ్ కరిబసప్ప మామని కూడా స్వతంత్ర ఎమ్మెల్యేగా 2004లో గెలిచారు. ఆయన్ను రాజన్న మామనిగా పిలుస్తారు. శక్తివంతమైన లింగాయత్‌కుటుంబం నుంచి వచ్చిన మామని బెలగావికి 90 కిలోమీటర్లదూరంలోని సౌందట్టి పట్టణంనుంచి వచ్చారు. ఈ నియోజకవర్గం, పరస్‌గఢ్ అసెంబ్లీస్థానంనుంచి ఎనిమిదిసార్లు ఎన్నికయ్యారు. రెండేళ్లక్రితమే మామని తనను కేబినెట్‌లోకి పరిశీలించకపోవడంపై బహిరంగంగానే విమర్శించారు.డిప్యూటీ స్పీకర్‌గా నియమితులైనతర్వాతఆయన కొంత శాంతించారు.

## థాకరే వర్గంనుంచి మరో నలుగురు షిండే క్యాంప్‌లోకి...!

### కేంద్రమంత్రి నారాయణ్‌రాణే సంచలన ప్రకటన



ముంబయి, అక్టోబరు 23: మహారాష్ట్ర మాజీ సిఎం ఉద్ధవ్‌థాకరే వర్గంనుంచి మరో నలుగురు ఎమ్మెల్యేలు షిండే శివసేనవర్గంలోకి చేరిపోతారని కేంద్రమంత్రి నారాయణ్ రాణె శనివారంప్రకటించారు. అయితే ఆయన వారిపేర్లను వెల్లడించేందుకు తిరస్కరించారు. మొత్తం 56 మంది ఎమ్మెల్యేల్లో కేవలం ఆరులేదా ఏడుగురు మాత్రమే ఇక థాకరేతో ఉంటారని, వారుకూడా ఇపుడు దారి మారుస్తున్నారని అన్నారు.నలుగురుఎమ్మెల్యేలు తనతో టచ్‌లోనే ఉన్నారని, అయితే వారిపేర్లు చెప్పబోనని కేంద్ర మంత్రి ప్రకించి సంచలనం సృష్టించారు. రాణె కథనం ప్రకారం శివసేనచీఫ్ థాకరే రాజకీయం ఇకపైమాతోశ్రీకే పరిమితం అవుతుందని జోస్యం చెప్పారు. ఇకపై శివసేనలో రెండువర్గాలు ఉండవని, ఒకే వర్గంగా మారిపోతుందని అన్నారు. కేంద్రప్రభుత్వం ప్రకటించిన రోజ్‌గార్ మేళాలో పాల్గొనేందుకు ఆయన నగరానికి వచ్చారు. అంతేకాకుండాప్రధాని మోడీ చొరవ కారణంగానే కేంద్ర ప్రభుత్వంపరిధిలోని వివిధ శాఖలు పదిలక్షల ఉద్యోగాలను సత్వరప్రణాళిక తరహాలో వచ్చే ఏడాదిన్నరలో నియామకాలు జరిపేందుకు సన్నద్ధం అవుతున్నాయన్నారు.

# వివాదాస్పదంగా చినవెంకన్న దేవస్థాన డైరీ

## వికనస మహర్షిని విస్మరించారంటున్న పండితులు

**ప్రభాతవార్త-ఏలూరు:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో తిరుమల తర్వాత చిన్న వెంకన్నగా ప్రసిద్ధి చెందిన ద్వారకాతిరుమల దేవస్థానాన్ని ఇటీవల వరుస వివాదాలు వెన్నాడుతున్నాయి. గత కొద్ది రోజుల క్రితం ఒక భక్తుడు పాదరక్షలతో స్వామి రథంపై ఎక్కి తిరగడమే కాకుండా స్వామి, అమ్మవార్లను ఆశీనులను చేసే పీఠంపై కూర్చోవడం తీవ్ర విమర్శలకు దారితీసి భక్తులను ఆగ్రహానికి గురిచేసింది. తదనంతరం మూడు రోజుల క్రితం ద్వారకాతిరుమల ప్రసాదాల విక్రయ కౌంటర్‌లో ఏకంగా ఔట్‌సోర్సింగ్ సిబ్బంది ప్రసాదాలు విక్రయాలు జరపడం అందరినీ ఆశ్చర్యానికి గురిచేసింది. వాస్తవానికి ఈ ప్రసాదాల విక్రయ కౌంటర్‌లో సొమ్ములు తీసుకుని టోకెట్లు అందించే కౌంటర్ వద్ద తప్పనిసరిగా దేవస్థానం శాశ్వత సిబ్బంది వుండాల్సి వుండగా ఇక్కడ అందుకు విరుద్ధంగా ఔట్‌సోర్సింగ్ సిబ్బంది సొమ్ములు తీసుకుని లడ్డూలు విక్రయించాడు. ఈ వివాదాలు ఇంకా మరువక ముందే తాజాగా ప్రస్తుతం ద్వారకాతిరుమల దేవస్థానం ప్రచురించిన డైరీ తీవ్ర వివాదాలకు దారితీసింది. ఈ డైరీ ఆవిష్కరణలో ఆలయ అధికారులు వైకానస ఆగమ శాస్త్ర మూల పురుషుడైన వికనస మహర్షిని విస్మరించి రామానుజ ఫోటోను ముద్రించడాన్ని వేద పండితులు సైతం తప్పుపట్టడం ప్రస్తుతం తీవ్ర చర్చనీయాంశంగా మారింది. అధికారులు తీరుపై నిన్న మొన్నటి వరకు భక్తులు ఆగ్రహం వ్యక్తం చేయగా ప్రస్తుతం జరిగిన డైరీ విడుదలతో వేద పండితులు సైతం దేవస్థాన అధికారులను తప్పుపడుతూ ఒక వాయిస్ మెసేజ్ సామాజిక మాధ్యమాలైన వాట్సాప్ గ్రూపుల్లో హల్‌చల్ చేస్తుంది. ద్వారకాతిరుమల దేవస్థానంలో ఆది నుండి స్వామివారి నిత్య కైంకర్యాలు, కళ్యాణోత్సవాలు, ఊరేగింపులు, ఇతరత్రా అన్ని కార్యక్రమాలు వైఖానస ఆగమ శాస్త్ర యుక్తంగా అర్చకులు నిర్వహిస్తారు. ఎందుకంటే ఈ ఆలయాన్ని వైఖానస ఆగమం ప్రకారమే నిర్మించారనే చారిత్రక ఆధారాలు ఎన్నో వున్నాయి. అయితే ఇటీవల 2023వ సంవత్సరానికి దేవస్థానం డైరీలో రామానుజాచార్యుల ఫోటో ముద్రించి దాని క్రింద స్వామి ఫోటోలు ముద్రించడం వివాదాస్పదమైంది. వైఖానస ఆగమ శాస్త్రాన్ని తెలిపిన వికనస మహర్షి ఫోటో వేయకుండా రామానుజుల ఫోటో మాత్రమే వేయడం వెనుక ఆంతర్యమేమిటని పండితులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రామానుజాచారి పాంచరాత్రం ఆగమ శాస్త్రానికి మూల పురుషుడు. అందుకే యాదగిరిగుట్ట, సింహాచలం, శ్రీరంగం మరికొన్ని ఆలయాల్లో పాంచరాత్రం ఆగమయుక్తంగా కార్యక్రమాలు జరుగుతున్నాయని, అయితే పెద్ద తిరుపతి, ద్వారకాతిరుమల చిన్న వెంకన్న మరికొన్ని ఆలయాల్లో వైఖానస శాస్త్ర ప్రకారమే నిత్య కైంకర్యాలు జరుగుతున్నాయని పలువురు పండితులు అంటున్నారు. ఈ తరుణంలో ద్వారకాతిరుమల దేవస్థానం విడుదల చేసిన డైరీలో వికనస మహర్షి ఫోటో కూడా ముద్రించి వుంటే బాగుండేదని, ఆగమ శాస్త్రానికి మూలపురుషుడైన ఆయనను లేక్కలేని తనంతో విస్మరించడం సరైందికాదని అధికారుల తీరును పలువురు పండితులు తప్పుబడుతున్నారు. తమ ఆవేదనను వాయిస్ మెసేజ్ రూపంలో వైఖానస పండితుల వాట్సాప్ గ్రూపులో పోస్ట్ చేయడం ప్రస్తుతం హాట్ టాపిక్‌గా మారింది. చరిత్రలను మార్చే విధంగా ఆలయ అధికారులు ఈ విధంగా వ్యవహరించడం ఎంత వరకు సబబని పండితులు ప్రశ్నిస్తున్నారు. ప్రధాన ఆలయాలకు సంబంధించి ముఖ్యమైన డైరీలు, క్యాలెండర్లు, ఇతరత్రా ప్రచార ముద్రణలు ప్రచురించే సమయంలో ఆలయానికి చెందిన అర్చకుల సలహాలు పరిగణలోకి తీసుకోవడం లేదనే ప్రచారం జోరుగానే సాగుతుంది. ఇప్పటికైనా చిన్న వెంకన్న ఆలయంలో చోటు చేసుకుంటున్న వరుస వివాదాలకు ఫుల్‌స్టాప్ పెట్టే విధంగా పటిష్ట చర్యలు చేపట్టి భక్తులకు ఆధ్యాత్మిక వాతావరణాన్ని నెలకొల్పాల్సిన అవసరం ఎంతైనా వుంది.



ద్వారకాతిరుమల దేవస్థానం ఆవిష్కరించిన రామానుజ ఫోటోతో వున్న 2023-డైరీ

**దేవస్థాన డైరీ వ్యవహారం ఆరాతీస్తా : దేవస్థానం ఇఓ:** ద్వారకాతిరుమల దేవస్థానం విడుదల చేసిన 2023 డైరీలో రామానుజ ఫోటో ముద్రణపై సామాజిక మాధ్యమాల్లో జరుగుతున్న వ్యతిరేకత తన దృష్టికి రాలేదని ద్వారకాతిరుమల దేవస్థానం ఇఓ వేంద్ర త్రినాధరావు 'ప్రభాతవార్త ప్రతినిధి'కి వివరణ ఇచ్చారు. ద్వారకాతిరుమల దేవస్థానంలో ఆగమ శాస్త్రం ప్రకారమే నిత్య కైంకర్యాలు జరుగుతున్నాయన్నారు. అయితే డైరీ విషయంలో చోటు చేసుకున్న వ్యవహారం తన దృష్టికి రాలేదన్నారు. ఈ విషయంపై ఆలయ అధికారులను, అర్చకులను సమావేశ పరిచి జరిగిన విషయాలు తెలుసుకుని అందుకు అనుగుణంగా చర్యలు తీసుకుంటానని త్రినాధరావు స్పష్టం చేశారు.

## 30యేళ్ల పరిపాలనా తీరు, మూడేళ్ల అభివృద్ధిపై ప్రజాభిప్రాయం

### మీట్‌ది ప్రెస్‌లో ఎంఎల్‌ఏ బియ్యపు మధుసూధనరెడ్డి



**శ్రీకాళహస్తి,అక్టోబర్ 23 ప్రభాతవార్త:** శ్రీకాళహస్తి నియోజకవర్గాన్ని 30 సంవత్సరాల పాటు ఒకే కుటుంబం ఒకే పార్టీ ఏకచ్ఛత్రాధిపత్యంగా పరిపాలించింది. ఆ పాలనలో నియోజకవర్గంలో జరిగిన అభివృద్ధి అలాగే మూడేళ్ళ పరిపాలనలో వైకాపా సారధ్యంలో చేపట్టిన పురోభివృద్ధికి సంబంధించి 'జనంతీర్పును'కోరనున్నట్లు శాసనసభ్యుడు బియ్యపు మధుసూధనరెడ్డి వివరించారు. ఆదివారం ఇక్కడి పంచాయతీరాజ్ అతిధి గృహంలో ప్రెస్‌క్లబ్ ఏర్పాటు చేసిన 'మీట్‌ది ప్రెస్ కార్యక్రమాలకు ఆయన విచ్చేసారు. ఈ సందర్భంగా ఆయన పలు అంశాలకు సంబంధించి వివరించారు. శ్రీకాళహస్తి ప్రజలకు స్వచ్ఛమైన నీతివంతమైన పరిపాలన అందించుటకు తాను పవిత్రమైన శ్రీకాళహస్తీశ్వరాలయంలో ప్రసాదాలు తీసుకున్నా అతిధులకు కండువాలు కప్పినా తానుసొంతంగా చెల్లింపులు చేస్తున్నామని వివరించారు. రాష్ట్రంలో నేడు చోటు చేసుకున్న రాజకీయ వేడి గురించి శాసనసభ్యుడు బియ్యపు మధుసూధనరెడ్డి మాట్లాడుతూ నాయకుడు జనం నుంచి వస్తారన్నారు. ఇక పొత్తులు ఎత్తులు అనేది బలం లేని పార్టీలు,నాయకుల తీరు అని వివ రించారు. జగన్‌ను జనం సిఎం చేసారు.రాజకీయాల్లో బలం ఉండేవారు,జనం మద్దతు ఉన్న వారు ఎప్పుడూ ఒంటరిగానే ఉంటారని వివరించారు. శ్రీకాళ హస్తి నియోజకవర్గం అభివృద్ధి దేవాలయం అభివృద్ధి రెండు కళ్ళు అన్నారు. ఇక దేవాలయం, మున్సిపాలిటి సమన్వయంతో పని చేయాల్సి ఉంద న్నారు. తాను గెలిచిన మూడేళ్ళలో ఒక సంవత్సరం అవగాహనకు సరిపోయింది. 30సంవత్సరాలు పరిపాలించిన వారు స్వర్ణముఖి నదిలో మురుగునీరు నిండితే ఎందుకు బాగుచేయలేదు? నదిలో పిచ్చిమొ క్కలు మానులైనా ఎందుకు తొలగించలేదు. తాను వచ్చిన తరువాత రూ.18కోట్లతో 21కిలో మీటర్ల కైలాసగిరి పర్వత పంక్తుల్లో సిమెంటు రోడ్డు, కైలాస గిరుల్లోని పదితీర్థాలకు, ఆలయాలకు ప్రాధాన్యత. అలాగే గతంలో పూదోటనుంచి ఆలయానికి పువ్వులు పండించి అందించేవారు. అయితే ఇక్కడ పూదోటతో పాటు, తులసివనం పెంచటానికి ప్రయత్నిస్తుంటే ఆలయంలో రికార్డులే మాయం. శ్రీకాళహస్తీశ్వరాలయానికి రాబోవు పది సంవత్సరాల్లో రోజుకు కనీసం లక్షమంది భక్తులు వచ్చేందుకు సరిపడ్డ బస సదుపాయం కల్పిస్తామన్నారు.

## అమరావతి రైతులపై అధికారపార్టీ దౌర్జన్యాలు అమానుషం

### రాష్ట్ర తెలుగు యువత అధికార ప్రతినిధి బొల్లా రామకృష్ణ



**జగ్గయ్యపేట, అక్టోబర్ 23, ప్రభాతవార్త :** అమ రావతి నుండి అరసవెల్లికి మహా పాద యాత్ర చేపట్టిన రాజధాని రైతులపై అధికారపార్టీ దౌర్జన్యాలు, పోలీసులు వ్యవహరిస్తున్న తీరు అమానుషంగా, అన్యాయంగా ఉన్నాయని రాష్ట్ర తెలుగు యువత అధికార ప్రతినిధి బొల్లా రామకృష్ణ విచారం వ్యక్తం చేశారు. ఆదివారం ఆయన విలేకరులతో మాట్లా డుతూ ప్రజాస్వామ్యం, ప్రజాపాలన అంటే ఇదేనా అంటూ ఎద్దేవాచేశారు. రాజధాని కోసం భూములను త్యాగంచేసిన రైతుల పాదయాత్రను అడ్డుకోవడాన్ని ఖండిస్తున్నామని, రాజకీయాల కోసం సిఎం జగన్మోహనరెడ్డి ఇంతలా దిగజారిపోవటం సిగ్గుచేటని అన్నారు. ప్రాంతీయ ముసుగుతో రౌడీలను ఉసిగొల్పి రైతులపై దాడులు చేయించటం, పోలీసుల తో పాదయాత్రను అడ్డుకోవటం ఆపార్టీకి రోజులు దగ్గరపడ్డాయనే సంకేతాలను ఇస్తున్నాయన్నారు.

**బ్రాండెడ్ విత్తనాల పేరుతో మోసం:** జగ్గయ్యపేట ప్రాంతంలో బ్రాండెడ్ విత్తనాల పేరుతో రైతులను మోసగించిన దుకాణాలను వెంటనే సీజ్‌చెయ్యాలని రామకృష్ణ ప్రభుత్వాన్ని డిమాండ్‌చేశారు. నాసిరకం విత్తనాలతో రైతులు నష్టపోతే ప్రభుత్వం నుండి ఎలాంటి స్పందన లేకుండా పోయిందని విమర్శించారు. అందరికి అన్నంపెట్టే రైతుకు విత్తనాల నుండి పంటకు గిట్టుబాటు ధర లభించే కాలంలో అన్నీ సమస్యలేనని, ప్రభుత్వ అసమర్ధత వల్లనే రైతు ఆత్మహత్యలు కూడా పెరిగిపోతున్నాయని ఆరోపించారు. రైతుల పక్షాన పోరాటాన్ని పార్టీలకు అతీతంగా పోరాడుతామని హెచ్చరించారు.



ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేటలో రెండువేల చెట్లను నాటేందుకు శ్రీకారం చుడుతున్న ప్రభుత్వవిప్ ఉదయభాను సతీమణి విమలాభాను, మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర

## జగ్గయ్యపేటలో రెండువేల చెట్లను నాటేందుకు శ్రీకారం

### పర్యావరణ పరిరక్షణకు నడుంబిగించిన మున్సిపల్ చైర్మన్ రాఘవేంద్ర

**జగ్గయ్యపేట, అక్టోబర్ 23, ప్రభాతవార్త :** పర్యావరణాన్ని పరిరక్షించే చర్యల్లో భాగంగా ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట మున్సిపల్ పట్టణంలో రెండువేల చెట్లను నాటేందుకు మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర ఆధ్వర్యంలో అధికారపార్టీ నాయకులు ఆదివారం శ్రీకారం చుట్టారు. ప్రభుత్వవిప్, జగ్గయ్యపేట ఎంఎల్‌ఏ సామినేని ఉదయభాను సూచనలతో పట్టణ ప్రధాన వీధులకు ఇరుపక్కగా చెట్టు నాటే కార్యక్రమాన్ని చేపట్టారు. ఉదయభాను సతీమణి, విమలాభాను ఫౌండేషన్ చైర్మన్ సామినేని విమలాభాను ముఖ్యఅతిధిగా పాల్గొని చెట్టునాటే కార్యక్రమాన్ని పట్టణంలోని పాతపేటగట్టు వద్ద ప్రధాన రహదారికి ఇరుపక్కల మొక్కలునాటి ప్రారంభించారు, ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ పర్యావరణాన్ని కాపాడుకోవటం ప్రతి ఒక్కరి బాధ్యత అన్నారు. ప్రభుత్వవిప్ ఉదయభాను ఆలోచనలు ఎప్పుడూ పట్టణాభివృద్ధివైపే ఉంటాయని, ప్రతి ఒక్కరూ తమ ఇండ్లముందు మొక్కలునాటి అవి ఎదిగే వరకు సంరక్షించాలని కోరారు. మున్సిపల్ చైర్మన్ రాఘవేంద్ర మాట్లాడుతూ పట్టణం అంతటా చెట్లను నాటించే కార్యక్రమాన్ని ఒక యజ్ఞంలా చేపట్టిపూర్తిచేస్తామన్నారు. చెట్లకు అవసరమైన నీటిని మున్సిపాల్టీ ద్వారా ప్రతి రోజూ ఏర్పాటు చేస్తున్నామన్నారు. కాగా కార్యక్రమంలో మున్సిపల్ వైస్‌చైర్మన్ హాఫీజున్నీసా, పట్టణ మహిళా విభాగం అధ్యక్షురాలు ముసిని రాజ్యలక్ష్మి, పట్టణాధ్యక్షులు ఏ శ్రీకాంత్, ముస్లిం మైనార్టీ అధ్యక్షులు షేక్ మొహిద్దిన్, ఎస్‌టి విభాగాధ్యక్షులు లాహోరి బద్దునాయక్, కార్మిక విభాగాధ్యక్షులు గోగుల వెంకయ్య, వాణిజ్య విభాగాధ్యక్షులు చారుగుండ్ల కొండ, వైఎస్‌ఆర్‌సిపినాయకులు పఠాన్‌ఫిరోజ్‌ఖాన్, దువ్వల రామకృష్ణ, కాశీ కిషోర్, తిరుమలరావు, బాష, సైదా, కాసర్ల బాలస్వామి తదితరులు పాల్గొన్నారు.

**బాణాసంచా దుకాణాలను తనిఖీచేసిన మున్సిపల్ చైర్మన్ రాఘవేంద్ర**

పట్టణంలోని జివిజె జెడ్‌పి బాలుర హైస్కూలు క్రీడా మైదానంలో ఏర్పాటుచేసిన బాణాసంచా దుకాణాలను మున్సిపల్ చైర్మన్ రాఘవేంద్ర ఆదివారం తనిఖీచేశారు. ప్రభుత్వం నిర్దేశించిన నిబంధనలు విధిగా పాటించాలని, వినియోగదారులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా అమ్మకాలు చేసుకోవాలని సూచించారు. ఈకార్యక్రమంలో ఫైర్ అధికారి మురళి వైఎస్‌ఆర్‌సిపి నాయకులు పాల్గొన్నారు.

## వేదోక్తంగా శ్రీ మహాలక్ష్మి యాగం

### దీపావళి సందర్భంగా ఏకాంతంగా ధనలక్ష్మి పూజ, సాయంత్రం ఆలయం మూసివేత





ఇఓకు గాజుల దండలు అందజేస్తున్న దాతలు,ఏపి హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ టి మల్లిఖార్జునరావు దంపతులకు శ్రీ అమ్మవారి ప్రసాదాలు అందజేస్తున్న అధికారులు

**ఇంద్రకీలాద్రి, అక్టోబర్ 21, ప్రభాతవార్త :** దుర్గమ్మ ఆలయంలో సోమవారం శ్రీ మహాలక్ష్మి యాగాన్ని వేదోక్తంగా పండితులు నిర్వహించారు. శ్రీ దుర్గా మల్లేశ్వర స్వామివార్ల దేవస్థానం ఇఓ డి భ్రమరాంబ కార్యక్రమంలో పాల్గొన్నారు.

**దుర్గమ్మ సేవలో హైకోర్టు న్యాయమూర్తి:** దుర్గమ్మను ఆదివారం ఏపి హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ టి మల్లిఖార్జునరావు దంపతులు దర్శించుకున్నారు. వారికి ఆలయ మర్యాదలతో స్వాగతం పలికిన అధికారులు దుర్గమ్మ దర్శనానంతరం శ్రీ అమ్మవారి ప్రసాదం, శేషవస్త్రం, మెమొంటోలను అందజేశారు. వేదపండితులు వేదాశీర్వచనాలను వారికి అందించారు.

**దుర్గమ్మకు గాజుల హారం:** ఈనెల 27న జరగబోయే గాజుల అలంకరణ సందర్భంగా దుర్గమ్మకు గాజులతో రూపొందించిన హారము, పూలజడ, 2పెద్ద దండలు, అష్టలక్ష్మి అమ్మవారికి చిన్న దంతలను విజయవాడకు చెందిన శ్రీ కనకదుర్గ లలితా పారాయణ బృందం వారు అందజేశారు.

**ఒక లక్ష విరాళం:** దుర్గమ్మ ఆలయానికి విజయవాడకు చెందిన గాజుల రమేష్ రు.1లక్షను ఆలయ అధికారులకు ఆదివారం అందజేశారు. వారికి దుర్గమ్మ దర్శనం ఏర్పాట్లు చేసిన అధికారులు దుర్గమ్మ దర్శనానంతరం శ్రీ అమ్మవారి ప్రసాదం, శేషవస్త్రం, మెమొంటోలను అందజేశారు. వేదపండితులు వేదాశీర్వచనాలను వారికి అందించారు.

**గ్రహణం సందర్భంగా ఆలయం మూసివేత**

ఈనెల 24న దుర్గమ్మ ఆలయంలో దీపావళి అమావాస్య సందర్భంగా సాయంత్రం 5గంటలకు దేవస్థానం తరపున శ్రీ ధనలక్ష్మి పూజలను ఏకాంతంగా నిర్వహి స్తామని, భక్తులకు అనుమతి లేదని ఆలయ ఇఓ డి భ్రమరాంబ తెలిపారు. సోమవారం సాయంత్రం పంచహారతుల అనంతరం సాయంత్రం 7 గంటలకు దీపావళి సందర్భంగా ఆలయాన్ని మూసివేస్తామని ఇఓ వెల్లడించారు. ఈనెల 25న యాధావిధిగా భక్తు లను దర్శనానికి అనుమతిస్తాన్నారు. మంగళవారం ఆలయ సంప్రోక్షణ.

# ఎంతటివారినైనా వదిలేది లేదు..

## పౌరసరఫరాలసంస్థ కుంభకోణంపై మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి

**నెల్లూరు కలెక్టరేట్, అక్టోబరు 23 ప్రభాతవార్త:** జిల్లా పౌరసరఫరాలసంస్థ కార్యాలయం వేదికగా జరిగిన కుంభకోణంలో సంబంధం వున్న ఎంతవారినైనా.. ఎంత స్థాయిలో వున్న అధికారులైనా వదిలేది లేదని రాష్ట్ర వ్యవసాయ, సహకార, మార్కెటింగ్, ఫుడ్‌ప్రాసెసింగ్‌శాఖామంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి స్పష్టం చేశారు. ఆదివారం నెల్లూరులోని జిల్లాపరిషత్ కార్యాలయంలో జరిగిన జిల్లా సాగునీటి సలహామండలి సమావేశంలో పాల్గొన్న రైతు సంఘాల ప్రతినిధులు బెజవాడ గోవిందరెడ్డి, చిరసాటి కోటిరెడ్డిలు పౌరసరఫరాలసంస్థలో జరిగిన నిధుల మళ్ళింపు విషయాన్ని సమావేశం దృష్టికి తీసుకొచ్చారు. ప్రభుత్వానికి ధాన్యం తోలిన రైతులకు ఇవ్వాల్సిన డబ్బులు..రవాణాఛార్జీలు.. గోడవున్ల అద్దెలు..హమాలీల కూలీలు.తదితర రూ. 30 కోట్ల రూపాయలు పక్కదారి పట్టిన విషయాన్ని ప్రస్తావిస్తూ వారు ఇందులో ఐఏఎస్ అధికారుల పాత్ర కూడా వున్న నేపథ్యంలో సీబీఐతో సమగ్ర విచారణ జరిపించాలన్నారు. వరుసగా ఆడిట్‌లు జరుగుతున్నా ఇంతపెద్ద మొత్తంలో నిధులు ఎలా పక్కదారి పట్టాయో చెప్పాలని వారు ప్రశ్నించగా మంత్రి కాకాణి ఇందుకు స్పందిస్తూ విచారణాధికారి అయిన జేసీ రోణంకి కూర్మనాథ్‌ను ఈ విషయమై చెప్పాలంటూ సూచించారు. సమావేశంలో పాల్గొన్న జేసీ గతంలో ఆడిట్ జరిగినా క్యాష్‌బుక్‌కు-బ్యాంక్ స్టేట్‌మెంట్లకు సరిపోతుండడంతో ఎటువంటి అనుమానం రాలేదన్నారు. తాజాగా జరిగిన ఆడిట్‌లో ఒక్క ఓచర్ లభించడంతో నిధుల మళ్లించిన విషయం బయటపడిందన్నారు. ఈ నేపథ్యంలో బ్యాంక్ రికార్డులున్న 2007 నుండి జరిగిన లావాదేవీలపై విచారణ జరుపుతున్నామన్న రోణంకి కూర్మనాథ్ అంతకుముందు జరిగిన లావాదేవీలపై విచారణ జరిపేందుకు అప్పటి బ్యాంక్ రికార్డుల కోసం బ్యాంక్‌లకు సంబందించిన ఉన్నతాధికారులను సంప్రతిస్తున్నామన్నారు. పౌరసరఫరాలసంస్థ జిల్లా మేనేజర్ అకౌంట్‌లో పడ్డ నగదు ఎక్కడెక్కడకి వెళ్లిందన్నది విచారణ జరుపుతున్నామన్న ఆయన రెండు మూడు రోజుల్లోనే పూర్తి వివరాలు తెలియజేస్తామన్నారు. అనంతరం మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి మాట్లాడుతూ పౌరసరఫరాలసంస్థ కార్యాలయంలో రెండుసార్లు అగ్నిప్రమాదాలు జరగడం..తాజాగా భారీగా నిదులు పక్కదారిపట్టడం అనుమానాలకు తావిస్తోందన్నారు. దీనిపై జేసీ విచారణ జరుపుతున్నారన్న మంత్రి జరిగిన కుంభకోణంలో ఎంతటివారున్నా..ఎంతస్థాయి అధికారులున్నా ఎవరినీ వదిలేది లేదన్నారు.



# అమరావతిలో పచ్చగద్దల భూ అక్రమాలు

## 4వేల కోట్ల విలువైన అసైన్డ్ భూములు అన్యాక్రాంతం : ఎంపి విజయసాయిరెడ్డి

**ప్రభాతవార్త, విశాఖపట్నం :** అమరావతిలోని కోర్ క్యాపిటల్‌గా ప్రకటించిన ప్రాంతంలో ఎల్లో గ్యాంగ్ 964.88 ఎకరాల అసైన్డ్ భూములను కాజేసిందని రాజ్యసభ సభ్యులు, వైకాపా జాతీయ ప్రధాన కార్యదర్శి విజయసాయిరెడ్డి పేర్కొన్నారు. ఈమేరకు ట్విట్టర్ వేదికగా ఆదివారం పలు అంశాలు వెల్లడించారు. 2014 వరకూ అసైన్డ్ భూములు ఎవరి పేరుతో ఉన్నాయి. 2016లో భూ సమీకరణ కింద అసైన్డ్ భూములిచ్చినట్టు సీఆర్డీఏ రికార్డుల్లో పేర్కొన్న పేర్లు ఏమిటి.. అనే విషయంపై అధికారులు దర్యాప్తులో పచ్చ గద్దల బండారం మొత్తం బయటపడిందని అన్నారు. భూ సమీకరణకు అవతల వేలాది ఎకరాలు కొనుగోలు చేశారని, బెదిరించి అడుగుల భూములు కారుచౌకగా సొంతం చేసుకున్నారని అన్నారు. రికార్డుల్లో హక్కుదారులొకరు. ఒప్పందం చేసుకున్నది మరొకరని అన్నారు. రెవన్యూ రికార్డులకు విరుద్దంగా సీఆర్డీఏ రికార్డులు ఉన్నట్టు గుర్తించడం జరిగిందని అన్నారు. ఆ భూముల్లో రియల్ ఎస్టేట్ కోసమే మూడు రాజధానులపై పచ్చ బ్యాచ్ విషం చిమ్ముతోందని అన్నారు. కరోనా కొత్త వేరియంట్‌తో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని విజయసాయిరెడ్డి సూచించారు. ప్రపంచ ఆరోగ్య సంస్థ అంచనాల ప్రకారం కోవిడ్ కొత్త వేవ్‌లో ఒమిక్రాన్ సబ్ వేరియంట్ ఎక్స్ బిబి కారణంగా కొన్ని దేశాల్లో కోవిడ్ వ్యాధి వ్యాపించి ఉండవచ్చని అన్నారు. ప్రజలు కోవిడ్ నిబంధనలు పాటిస్తూ ఆరోగ్యంగా, జాగ్రత్తగా ఉండాలని, సంతోషంగా పండుగ చేసుకోవాలని అన్నారు.



ఆంధ్రప్రదేశ్ సాంప్రదాయ ఆత్మరక్షణ క్రీడ కర్రసామును అధికారిక క్రీడగా గుర్తించాలని కేంద్ర క్రీడల శాఖ మంత్రి అనురాగ్ ఠాకూర్‌కు విజయసాయిరెడ్డి కోరారు. కర్రసాము క్రమక్రమంగా దక్షిణ భారతదేశం అంతటా ప్రాచుర్యం పొందుతుందని దీనిని అధికారిక క్రీడగా గుర్తించడం ద్వారా ఇందులో ప్రావీణ్యం పొందిన ఎందరో క్రీడాకారులకు మేలుచేసినట్లవుతుందని అన్నారు.

# 5 విజయాలు

తరహా రాకెట్‌ను మూడు నెలల్లో నిర్మించి యూకేకి చెందిన వన్‌వెబ్‌కు చెందిన మరో 36 ఉపగ్రహాలను ఇదే షార్ కేంద్రంలోని సెకండ్ లాంచ్ ప్యాడ్ నుంచి ప్రయోగిస్తామని తెలిపారు. చంద్రయాన్3కి, గగన్‌యాన్ ప్రయోగాలకు కూడా మన క్రయోజనిక్ ఇంజన్లు అమర్చిన మార్క్3 తరహా రాకెట్లను ప్రయోగిస్తామన్నారు. రాబోయే ప్రయోగానికి ఎల్‌వీఎం3 ఎం3గా నామకరణం చేసినట్లు చెప్పారు. శ్రీహరికోటతో పాటు సమాంతరంగా మరో లాంచింగ్ స్టేషన్‌ను ఎప్పుడు ఏర్పాటు చేస్తున్నారని తమిళనాడుకు చెందిన మీడియా వారు ఆసక్తిగా ప్రశ్నలు వేశారు. దీనికి ఛైర్మన్ సంయమనంతో సమాధానమిస్తూ ప్రస్తుతం శ్రీహరికోటను ఇంత బాగా అభివృద్ధి పరచడానికి ఎంతో సమయం పట్టిందని, కొత్త లాంచింగ్ స్టేషన్ కోసం స్థలాన్వేషణ పూర్తి చేశామని, మరో రెండేళ్లకు గాని ఆ పనులు పూర్తి చేయలేమన్నారు.

**5జీ సేవలు మరింత చేరువలో**

దేశంలో 5జీ సేవల విస్తరణకు ప్రస్తుతం ప్రయోగించిన ఉపగ్రహాల వల్ల ఎంతమాత్రం ఉపయోగం కలుగుతుందని అడిగిన ప్రశ్నకు ఇస్రో ఛైర్మన్ సమాధానమిస్తూ ఇప్పటికే దేశంలో 5జీ సేవలు విస్తరించాయని, ఈ ఉపగ్రహాల కారణంగా మరింత స్పష్టమైన 5జీ సేవలు విస్తరించే అవకాశం ఉందని చెప్పారు. ప్రధాని నరేంద్రమోదీ ఈసారి ప్రైవేట్ సెక్టార్లపై దృష్టి మరల్చాలని ఇస్రోను ఎప్పటికప్పుడు ఉత్తేజపరుస్తూ మార్క్3 ప్రయోగానికి ఎంతో తోడ్పాటు అందించారని ఇస్రో ఛైర్మన్ కొనియాడారు. భారతి ఎంటర్‌ప్రైజస్ ఛైర్మన్ సునీల్‌భరతి మిట్టల్ మాట్లాడుతూ తాను ఇంత దగ్గరగా రాకెట్ ప్రయోగాన్ని తిలకించడం మొదటిసారిగా పేర్కొన్నారు. వన్‌వెబ్ ఇండియా ఎప్పుడూ ఇస్రోకు అందుబాటులో ఉండి మరిన్ని ఉపగ్రహాలను ఇక్కడ నుంచే ప్రయోగిస్తామని స్పష్టం చేశారు. ఇన్‌స్పేస్ ఛైర్మన్ పికె గోయింక తన ప్రసంగంలో మొదటిసారి కమర్షియల్ ప్రయోగాలను జీఎస్‌ఎల్‌వీ మార్క్3తో విజయవంతంగా జరిపిన అందరికీ అభినందనలు తెలిపారు. ఇది ఆరంభం మాత్రమేనని, అంతరిక్ష ప్రయోగాలలో కొత్త ప్రపంచం మన వైపు చూస్తోందన్నారు. వెహికల్ డైరెక్టర్ భాస్కర్ తన ప్రసంగంలో మార్క్3 రాకెట్ అన్నీ అనుకున్న విధంగా ఖచ్చితమైన పర్‌ఫార్మెన్స్‌ను చూపించిందని, శాస్త్రవేత్తల నమ్మకాన్ని వమ్ము చేయకుండా చిన్న పొరపాటు కూడా లేకుండా బ్రహ్మాండంగా పనిచేసి అనుకున్న అంతరిక్ష కక్ష్యలో ఉపగ్రహాలను చేర్చిందన్నారు. షార్ డైరెక్టర్ ఎ.రాజరాజన్, ఎన్‌ఎస్‌ఐఎల్ సీఎండీ రాధాకృష్ణన్, ఎంఎస్‌ఎ గ్రూప్ డైరెక్టర్ పి.గోపీకృష్ణ తదితరులు పాల్గొన్నారు. రాకెట్ ప్రయోగం సందర్భంగా మాజీ ఇస్రో ఛైర్మన్ శివన్, కిరణ్‌కుమార్, రాధాకృష్ణన్‌లు, వీఎస్ఎస్‌సి డైరెక్టర్ ఉన్నికృష్ణన్ నాయర్, ఎల్‌పీఎస్‌సీ డైరెక్టర్ వి.నారాయణన్, ఐపీఆర్‌సీ డైరెక్టర్ బద్రినారాయణమూర్తి, యుఆర్‌ఎస్‌సీ డైరెక్టర్ ఎం.శంకరన్, ఇస్ట్రాక్ డైరెక్టర్ రామకృష్ణన్ తదితరులు పాల్గొన్నారు. మార్క్3 రాకెట్ నమూనాతో పాటు వన్‌వెబ్ ఇండియా వారి ఉపగ్రహాల నమూనాలను కూడా ఈ సందర్భంగా మీడియా ముందు ప్రదర్శించారు.



కనుపూరు చెరువులో మృతదేహాన్ని పరిశీలిస్తున్న పోలీసులు

## ఇస్రో శాస్త్రవేత్తలకు గవర్నర్ హరిచందన్, సిఎం జగన్ అభినందనలు

**విజయవాడ,అక్టోబరు 23,ప్రభాతవార్త ప్రతినిధి:** భారత అంతరిక్ష పరిశోధనా సంస్థ ఇస్రో శాస్త్రవేత్తలకు ఏపీ గవర్నర్ బిశ్వభూషణ్ హరిచందన్,ముఖ్యమంత్రి వైఎస్ జగన్ అభినందనలువేర్వేరు ప్రకటనల్లో తెలిపారు. ఇస్రో శాస్త్రవేత్తలకు దేశం రుణపడి ఉంటుందని గవర్నర్ విశ్వభూషణ్ అన్నారు.భారత అంతరిక్ష పరిశోధనా సంస్థ ముప్పై ఆరు ఉపగ్రహాలను కక్ష్యలోకి ప్రవేశపెట్టి నూతన రికార్డును నమోదు చేయడం అభినందనీయమని రాష్ట్ర గవర్నర్ బిశ్వభూషణ్ హరిచందన్ పేర్కొన్నారు. 5796 కిలోల బరువున్న ఉపగ్రహాలను భారత్ రాకెట్లు కక్ష్యలోకి తీసుకెళ్ళడం ఇదే మొదటిసారన్నారు. 1999 నుండి ఇస్రో 381 ఉపగ్రహాలను కక్ష్యలోకి ప్రవేశపెట్టిల అనితర సాధ్యమైన పురోగతిని నమోదు చేసిందన్నారు. ఈ 36 ఉపగ్రహాలు బ్రిటన్‌కు చెందినవి కాగా ఇప్పటి వరకు వారు రష్యా సేవలు వినియోగించుకున్నారని, ఇప్పుడు మన సేవలు వినియోగించుకోవడం భారతీయులుగా మనందరికీ గర్వకారణమని ఆయన పేర్కొన్నారు.దాదాపు 150 అడుగుల పొడవున్న ఈఎల్వీ ఎం3-ఎం2లో రెండు సాలిడ్ స్టేజ్,ఒక లిక్విడ్ స్టేజ్‌తో పాటు క్రయోజెనిక్ ఇంజిన్ వాడటం ఒక అద్భుతమన్నారు. ఇస్రో శాస్త్రవేత్తలకు దేశం రుణపడి ఉంటుందని గవర్నర్ ఈ మేరకు రాజభవన్ నుండి ఒక ప్రకటను విడుదల చేశారు.సీఎంవో నుంచి విడుదల చేసిన ప్రకటనల్లో 36 ఉపగ్రహాలను కక్ష్యలోకి చేర్చి ఎల్‌వీఎం3-ఎం2ను విజయవంతీంగా ప్రయోగించడం పట్ల సిఎం జగన్ హర్షం వ్యక్తం చేశారు.భవిష్యత్తులో ఇస్రో శాస్త్రవేత్తలు మరిన్ని విజయాలు సాధించాలని సిఎం జగన్ ఆకాంక్షించారు.మన రాష్ట్రం నుంచే ఈ అపూర్వ ప్రయోగాలు జరగడంఎంతో గర్వ కారణమన్నారు.

## మృతదేహాం ఎవరిది?

**వెంకటాచలం, అక్టోబరు 23, ప్రభాతవార్త:** ఈ నెల 22వ తేదీ ఉదయం కనుపూరు చెరువులో లభ్యమైన మృతదేహం ఎవరిదనేది అంతుబట్టడంలేదు. మనుబోలు మండలం వడ్లపూడి గ్రామానికి చెందిన పాలేటి సతీష్ కనబడడంలేదని వారి తల్లిదండ్రులు 19వ తేదీన మనుబోలు పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీంతో 22వ తేది వెంకటాచలం మండలం వెంకటాచలంలోని కనుపూరు చెరువు వద్ద ఉబ్బిపోయి ముఖం గుర్తుపట్టలేని విధంగా ఉన్న మృతదేహం లభించింది. దీంతో కనబడకుండా పోయిన వ్యక్తి ఇతనేనని కుటుంబసభ్యులు వచ్చి మృతదేహం వద్ద పరిశీలించగా తమ కుమారుడేనని సతీష్ తల్లి రమాదేవి, బంధువులు తెలపడంతో వెంకటాచలం సీఐ జగన్మోహన్‌రావు వారి వద్ద ఫిర్యాదు తీసుకుని అనంతరం మృతదేహాన్ని శవపంచనామా కోసం నెల్లూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అనంతరం మృతదేహాన్ని మనుబోలు మండలంలోని వడ్లపూడి గ్రామానికి చెందిన సతీష్ తల్లిదండ్రులకు అప్పజెప్పారు.వారు సాంప్రదాయ పద్ధతిలో మృతదేహానికి అంత్యక్రియలు నిర్వహించి మృతదేహాన్ని ఖననం చేశారు. అంతవరకు బాగానే ఉన్నా ఆదివారం ఉదయం సాంప్రదాయబద్ధంగా చిన్న కర మంత్రాలు కూడా నిర్వహించారు. అక్కడ నుంచి కథ మొదలైంది. ఒక్కసారిగా సినిమా తరహాలో కనబడకుండా పోయిన వ్యక్తి సతీష్ వడ్లపూడి గ్రామానికి రావడంతో తల్లిదండ్రులు, గ్రామస్థులు అవాక్కయ్యారు. నిన్న అంత్యక్రియలు నిర్వహించిన వ్యక్తి తిరిగి రావడమేంటని ప్రజలు విస్తుపోయారు. ఇలాంటి సంఘటనలు సినిమాలో చూస్తుంటాం కానీ నిజంగా రావడంతో ఒకింత ఆశ్చర్యానికి గురయ్యారు.దీంతో సతీష్ తన స్నేహితుల వద్ద ఉన్నానని తల్లిదండ్రులకు తెలిపారు.



నాగర్‌కర్నూల్ నియోజకవర్గంలో ఆర్టీసి బస్సు, ఆటో ఢీకొన్న దృశ్యం

## ఎదురెదురుగా ఆర్టీసి బస్సు, ఆటో ఢీ

### ముగ్గురు మృతి.. ఆరుగురికి గాయాలు

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, అక్టోబరు 23, ప్రభాతవార్త:** నాగర్‌కర్నూల్ నియోజకవర్గం పరిధిలోని జమిస్తాపూర్ గేటు వద్ద ఆదివారం ఉదయం జరిగిన రోడ్డు ప్రమాదంలో ముగ్గురు అక్కడికక్కడే మృతి చెందగా ఆరుగురు గాయపడ్డారు. క్షతగాత్రులను నాగర్‌కర్నూల్ జనరల్ ఆసుపత్రికి తరలించారు. అచ్చంపేట నుండి నాగర్‌కర్నూల్ వస్తున్న ఆర్టీసీ బస్సు నాగర్‌కర్నూల్ వైపు నుండి శ్రీశైలం క్షేత్రానికి వెళుతున్న ఆటోను ఢీకొట్టింది. ఈ ఘటనలో ఆటోడ్రైవర్‌తోపాటు వృద్ధురాలు అక్కడికక్కడే మృతి చెందగా, మరో మహిళ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందింది. బాధిత కుటుంబసభ్యులు తెలిపిన వివరాల ప్రకారం.. వికారాబాద్ జిల్లా యాలాల మండలం జుంటిపల్లికి చెందిన భీమప్ప కుటుంబసభ్యులతో కలిసి అదే గ్రామానికి చెందిన రామకృష్ణ ఆటోను అద్దెకు తీసుకుని శ్రీశైలం మల్లన్న దర్శనానికి వెళ్ళి తిరుగు ప్రయాణంలో జమిస్తాపూర్ గేటు సమీపంలో అచ్చంపేట నుండి జిల్లా కేంద్రానికి వస్తున్న ఆర్టీసీ బస్సు ఎదురెదురుగా ఢీకొనడంతో ఆటో డ్రైవర్ రామకృష్ణ (25) మణెమ్మ (61) మృతి చెందారు. 108 అంబులెన్స్‌లో ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన భీమప్పను అతని భార్య నర్సమ్మతోపాటు కుమారులు సురేష్, మహేందర్, కోడలు కవితను చికిత్స నిమిత్తం జనరల్ ఆసుపత్రికి తరలించారు. ఆసుపత్రిలో చికిత్స పొందుతూ కవిత (26) మృతి చెందింది. విషయం తెలుసుకున్న ఎస్సై విజయ్‌కుమార్ సంఘటనా స్థలాన్ని పరిశీలించి ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న వారి నుండి సంఘటన వివరాలు సేకరించారు. ఒకే కుటుంబంలో ఇద్దరు మృతి చెందడంతో తీవ్రవిషాదం నెలకొనింది. సంఘటనకు సంబంధించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు. మృతదేహాలను ఆదివారం మధ్యాహ్నం స్వగ్రామనికి తరలించారు.

## మునుగోడు ఉపఎన్నికకు ఏర్పాట్లు చేస్తున్నాం: సిఇఒ వికాస్‌రాజ్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, అక్టోబరు 23:** మునుగోడు ఉప ఎన్నికకు ఏర్పాట్లు చేస్తున్నామని రాష్ట్ర ఎన్నికల ప్రధానాధికారి(సీఈవో) వికాస్‌రాజ్ తెలిపారు. ఈ విషయమై ఆయన ఆదివారం మీడియాతో ఈవీఎంలు,పోస్టల్ బ్యాలెట్ల కోసం బ్యాలెట్ పేపర్ల ముద్ర పూర్తయిందన్నారు. 35శాతం అదనపు ఈవీఎంలు,వీవీ ప్యాట్లు రిజర్వ్ అధికారికి కేటాయించామని తెలిపారు. అవసరమైన సంఖ్యలో పోలింగ్ సిబ్బందిని నియమించామన్నారు. మునుగోడులో ఇప్పటి వరకు 12 కేసులు నమోదయ్యాయని, అక్రమంగా తరలిస్తున్న 2.49 కోట్లు ఇప్పటి వరకు స్వాధీనం చేసుకున్నామన్నారు. సమాచారం కోసం 0868-2230198 నంబర్‌కు ఫోన్ చేయాలని సూచించారు. మునుగోడు ఉప ఎన్నిక పోలింగ్ నవంబర్ 3న జరుగునున్న విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో ప్రభుత్వం ఇప్పటికే ఉప ఎన్నిక సందర్భంగా స్థానిక సెలవు ప్రకటించింది. పోలింగ్ కేంద్రాలు ఉన్న కార్యాలయాలు, సంస్థలకు పోలింగ్ ముందు రోజు కూడా సెలవు ఇవ్వాలని ప్రభుత్వం ఉత్తర్వులో పేర్కొంది. ఓట్ల లెక్కింపు కేంద్రం ఏర్పాటు చేసే కార్యాలయానికి లెక్కింపు రోజున కూడా సెలవు ఇవ్వాలని ఆదేశించింది.

## ఆర్టీసి కార్మికులకు పిఆర్సీ

### కంటికి రెప్పలా కాపాడుకుంటాం: సంస్థ ఛైర్మన్ గోవర్ధన్

**హైదరాబాద్, అక్టోబరు 23, ప్రభాతవార్త:** తెలంగాణ రోడ్డు రవాణా సంస్థ (టిఎస్‌ఆర్టీసీ) కార్మికులకు పీఆర్సీ అమలు చేసేందుకు నిర్ణయించింది. అంతే కాకుండా రూ. 100 కోట్లమేర పెండింగ్ బకాయిలు ఇచ్చేందుకు ముఖ్య మంత్రి కేసీఆర్ అంగీకరించినట్లు సంస్థ ఛైర్మన్ బి గోవర్ధన్ తెలిపారు. ఈ మేరకు ఒక ప్రకటనలో మునుగోడు ఉప ఎన్నికల నేపథ్యంలో దానికి సంబంధించిన నియమావళి అమల్లో ఉన్నందున ఆర్టీసీ కార్మికులకు పిఆర్సీ అమలు, బకాయిల చెల్లింపు విషయమై అనుమతి ఇవ్వాలని రాష్ట్ర ఎన్నికల సంఘాన్ని కోరామన్నారు. ఎన్నికల సంఘం నుండి అనుమతి రాగానే ఆర్టీసీ కార్మికులకు పిఆర్సీ, బకాయిలను చెల్లించడం జరుగుతుందని వెల్లడించారు. ముఖ్య మంత్రి కేసీఆర్ సహకారంతో సంస్థ ఉద్యోగులకు బస్ భవన్ సాక్షిగా 100 కోట్ల రూపాయల మేర పెండింగ్ బకాయిలు, దీపావళి పండగ అడ్వాన్సులు ప్రకటించినట్లు చెప్పారు. ఆర్టీసీ కార్మికులకు సీఎం కేసీఆర్ అన్ని విధాలుగాను సహాయ, సహకారాలు అందిస్తున్నారని పేర్కొన్నారు. అందులో భాగంగానే ఉద్యోగుల పీఆర్సీ పై కూడా చర్చించడం జరిగిందన్నారు. 2017 సంవత్సరం నుండి ఆర్టీసీలో పీఆర్సీ పెండింగ్‌లో ఉందని, దీనిపై సంస్థ ఎండి సజ్జనార్ రాష్ట్ర ప్రభుత్వానికి లేఖలు రాశారని తెలిపారు. మునుగోడు ఉప ఎన్నికల నియమావళి అమలులో ఉన్నా ఉద్యోగుల విజ్ఞప్తి మేరకు ఆ ప్రక్రియ ప్రారంభించడానికి ప్రభుత్వానికి అనుమతి ఇవ్వాలని రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారిని కోరినట్లు వివరించారు. ఎన్నికల ప్రధాన అధికారి నిర్ణయం తర్వాత కార్మికులకు ముఖ్యమంత్రి కేసీఆర్ ఆదేశాల మేరకు పీఆర్సీ అమలు చేయడం జరుగుతుందని తెలియచేశారు. సంస్థ కార్మికులను అన్ని విధాలుగా సహాయ సహకారాలు అందిస్తూ కంటికి రెప్పలా కాపాడుకుంటామని స్పష్టం చేశారు.

## కనువిందు చేస్తున్న సదర్ దున్నలు



సదర్ దున్నలతో ఎడ్ల హరిబాబుయాదవ్

**హైదరాబాద్ (ధర్నాచౌక్), అక్టోబరు 23, ప్రభాతవార్త:** ఈ నెల 27న నిర్వ హించబోయే సదర్ ఉత్సవానికి సిద్ధంగా ఉన్న దున్నలు ముషీరాబాద్ ప్రజలకు కనువిందు చేస్తున్నాయి. ముషీరాబాద్‌కు చెందిన అఖిల భారత యాదవ మహాసభ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, టీఆర్ఎస్ మాజీ రాష్ట్ర కార్యదర్శి ఎడ్ల హరిబాబుయాదవ్ దాదాపు రెండు వేల కిలోమీటర్ల దూరం నుండి శ్రీకృష్ణ దున్నను సదర్‌లో ప్రదర్శించేందుకు ముషీరాబాద్‌కు తీసుకువచ్చారు. హరియాణా రాష్ట్రం లోని ఇసార్ జిల్లా జూగ్లన్ గ్రామానికి చెందిన ఈ శ్రీకృష్ణ దున్న ఐదు సంవత్సరాల వయసు కలిగి, 1800 కిలోల బరువుతో, ఏడు అడుగుల ఎత్తుతో, 18 అడుగుల పొడవుతో ఆకర్షనీయంగా ఉంది. శ్రీకృష్ణ దున్నకు ప్రతి రోజూ ఐదు వేల రూపాయల విలువైన ఆహారం అందిస్తారని, ఉదయం పది లీటర్లపాలు, డ్రైఫ్రూట్స్, పండ్లు, నెయ్యి, బెల్లం తదితర వాటిని ఆహారాన్ని ఉదయం, సాయంత్రం పెడతారని ఎడ్ల హరిబాబు యాదవ్ తెలిపారు. అంతే కాకుండా ఆవనూనెతో మసాజ్ చేయటంతోపాటు, షాం పూతో స్నానం, దీని ఆలన, పాలన చూసేందుకు ఇద్దరు పనివాళ్ళు, ఇది పడుకోవ టానికి ప్రత్యేక మ్యాట్, ఫ్యాన్‌లు ఉంటాయని తెలిపారు. సదర్‌లో పాల్గొనేందుకు శ్రీకృష్ణ దున్న తోపాటు పంజాబ్ రాష్ట్రానికి చెందిన కింగ్ దున్న, తెలంగాణ పశుసంవర్ధక శాఖా మంత్రి తలసాని శ్రీనివాసయాదవ్‌కు చెందిన తలసాని అర్జున్ యాదవ్ దున్న, నగరానికి చెందిన భీమ్ దున్నలు సైతం సిద్ధంగా ఉన్నాయని పేర్కొ న్నారు. కింగ్ దున్న కూడా ఐదు సంవత్సరాల వయసు కలిగి, 1600 కిలోల బరువుతో, ఆరున్నర అడుగుల ఎత్తుతో ఆరు ఫీట్ల పొడవుతో ఆకర్షణీయంగా ఉందని, అదేవిధంగా తలసాని అర్జున్‌యాదవ్ దున్న నాలుగు సంవత్సరాల వయ సు కలిగి, 1500 కిలోల బరువుతో ఆరుఫీట్ల ఎత్తుతో, 15 ఫీట్ల పొడవుతో బాహు బలి దున్నగా కనిపిస్తుందని వివరించారు. ఈ దున్నలు 27న జరిగే సదర్ ఉత్సవంలో సందడి చేయనున్నాయని తెలిపారు.

## తెలంగాణలో టిఎన్జీఓ ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా

● ఎక్సైజ్, యువజన సర్వీసులు, క్రీడల శాఖ మంత్రి శ్రీనివాస్‌గౌడ్

**హైదరాబాద్ (చిక్కడపల్లి), అక్టోబరు 23, ప్రభాతవార్త:** రాష్ట్రంలో టిఎన్జీఓ ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి తనవంతు కృషి చేస్తానని రాష్ట్ర ఎక్సైజ్, యువజన సర్వీసులు, క్రీడల శాఖ మంత్రి వి.శ్రీనివాస్‌గౌడ్ హామీ ఇచ్చారు. ఆదివారం బాగ్‌లింగంపల్లి ఆర్టీసి కళాభవన్‌లో భాగ్యనగర్ తెలంగాణ నాన్‌గెజిటెడ్ ఆఫీసర్స్(గచ్చిబౌలి) మ్యూచువల్లీ ఎయిడెడ్ కోఆపరేటివ్ హౌజింగ్ సొసైటీ సర్వసభ్య సమావేశం సొసైటీ అధ్యక్షుడు డాక్టర్ ఎం.సత్యనారాయణగౌడ్ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా మంత్రి వి.శ్రీనివాస్‌గౌడ్ మాట్లాడుతూ సొసైటీ సభ్యుల స్థల సమస్యను సిఎం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించడానికి కృషి చేస్తానని అన్నారు. రాష్ట్రంలో టిఆర్ఎస్ ప్రభుత్వం ఉద్యోగులకు అండగా ఉందని, ముఖ్యంగా ఫిట్మెంట్‌కు సంబంధించిన సమస్యలు కూడా పరిష్కరించడం జరిగిందని, ఇంకా పెండింగ్‌లోఉన్న సమస్యలు కూడా ప్రణాళికాబద్దంగా పరిష్కరించడం జరుగుతుందని అన్నారు. టిఎన్జీఓ సెంట్రల్ కమిటీ అధ్యక్షుడు మామిండ్ల రాజేందర్ మాట్లాడుతూ వైఎస్ఆర్ సిఎంగా ఉన్న సమయంలో సొసైటీకి భూములు కేటాయించడం జరిగిందని, కోర్టు పరిధిలో ఉన్న సొసైటీకి సంబంధించిన సమస్యను కూడా పరిష్కరించడానికి తమవంతు కృషి చేస్తున్నామని అన్నారు. సొసైటీ అధ్యక్షుడు సత్యనారాయణగౌడ్ మాట్లాడుతూ ప్రభుత్వం భూములు కేటాయింపు విషయంలో సొసైటీ సభ్యులకు న్యాయం జరిగే విధంగా కృషిచేస్తున్నామన్నారని, సభ్యుల సహకారం ఇందుకు చాలా అవసరమని అన్నారు. సొసైటీ కార్యదర్శి జి.మల్లారెడ్డి, ఉపాధ్యక్షుడు జి.రాజేశ్వరరావు, సంయుక్త కార్యదర్శి టి.రాజేందర్, కోశాధికారి ఎ.శ్రీనివాస్, టిజీఓ జనరల్ సెక్రటరీ సత్యనారాయణ, డైరెక్టర్లు ఎం. శ్రీనివాసరావు, ప్రభాకర్‌రెడ్డి, సాధిక్, శ్రీధర్‌రెడ్డి, దామోదర్, సంధ్యారాణి, అమరజ్యోతి, విష్ణువర్ధన్‌రెడ్డి, నరసింహారాజు, కేశ్యానాయక్ తదితరులు పాల్గొన్నారు.



ఆదివారం ఆర్టీసి కళాభవన్‌లో భాగ్యనగర్ తెలంగాణ నాన్‌గెజిటెడ్ ఆఫీసర్స్(గచ్చిబౌలి) మ్యూచువల్లీ ఎయిడెడ్ కోఆపరేటివ్ హౌజింగ్ సొసైటీ సర్వసభ్య సమావేశంలో ప్రసంగిస్తున్న మంత్రి వి.శ్రీనివాస్‌గౌడ్

## పిఎం కిసాన్ యోజన కింద రైతులకు సగం ధరకే ట్రాక్టర్

**హైదరాబాద్, అక్టోబరు 23, ప్రభాతవార్త:** ఆర్థిక ఇబ్బందులతో ట్రాక్టర్ అద్దెకు తీసుకుని లేదా ఎద్దుల సాయంతో వ్యవసాయం చేస్తున్న రైతులను దృష్టిలో ఉంచుకుని కేంద్ర ప్రభుత్వం పిఎం కిసాన్ ట్రాక్టర్ యోజన పథకాన్ని నూతనంగా ప్రవేశపెట్టింది. ఈ పథకం కింద రైతులు ట్రాక్టర్ సగం ధరకే లభిస్తుందని కేంద్ర వ్యవసాయ మంత్రిత్వ శాఖ అధికారవర్గాలు వెల్లడించాయి. రైతులకు ట్రాక్టర్లు కొనుగోలు చేసేందుకు కేంద్ర ప్రభుత్వం సబ్సిడీ ఇవ్వనుంది. దీని కింద రైతులు ట్రాక్టర్లను కంపెనీ నుండి సగం ధరకే కొనుగోలు చేయవచ్చు. మిగిలిన డబ్బును ప్రభుత్వం సమకూర్చుతుంది. ఇది కాకుండా వివిధ రాష్ట్ర ప్రభుత్వాలు తమ సొంత స్థాయిలో రైతులకు ట్రాక్టర్లపై 20 నుండి 50 శాతం సబ్సిడీని కూడా ఇస్తున్నాయి. కేంద్రం ఒక రైతుకు ఒక్క ట్రాక్టర్‌పై మాత్రమే సబ్సిడీని ఇస్తుంది. ఈ పథకం కింద లబ్ది పొందాలంటే ఆధార్‌కార్డు, ల్యాండ్ పేపర్, బ్యాంక్ వివరాలు, పాస్‌పోర్టు సైజ్ ఫోటో కలిగి ఉండాలి. ఈ పథకం కింద రైతులు సమీపంలోని ఏదైనా సిఎస్సీ కేంద్రాన్ని సందర్శించడం ద్వారా ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకునే వెసులుబాటును కల్పించింది.

## ఆందోళనలో డిఎవి పాఠశాల విద్యార్థుల తల్లిదండ్రులు

**హైదరాబాద్, అక్టోబరు 23, ప్రభాతవార్త:** బంజారాహిల్స్‌లోని దయానంద్ ఆంగ్లో వేదిక్(డీఏవీ) స్కూల్ గుర్తింపును రాష్ట్ర ప్రభుత్వం రద్దు చేసిన నేపథ్యంలో పాఠశా లలో చదువుతున్న విద్యార్థుల తల్లిదండ్రులు ఆందోళన చెందుతున్నారు. పాఠశాల గుర్తింపును రద్దు చేసి.. అక్కడ చదువుతున్న విద్యార్థులను ఇతర పాఠశా లల్లో చదివించాలని ప్రభుత్వం నిర్ణయించడంతో ఆదివారం విద్యార్థుల తల్లిదండ్రులు సమావేశం ఏర్పాటు చేసుకున్నారు. విద్యాసంవత్సరం మధ్యలో పాఠశాల గుర్తింపును రద్దుచేసి.. పాఠశాలను మూసివేయడం సరైంది కాదని.. పాఠశాలను కొనసాగిం చాలని.. పాఠశాల నిర్వహణనకు ప్రభుత్వమే తీసుకోవాలని ఆదివారం జరిగిన సమావేశంలో తల్లిదండ్రులు తీర్మానించారు. స్కూల్‌లో చిన్నారిపై జరిగిన లైగింకదాడి నేపథ్యంలో ప్రభుత్వం పాఠశాల గుర్తింపును రద్దు చేసిన విషయం తెలిసిందే. పాఠశాల గుర్తింపును రద్దు చేసి.. అక్కడ చదువుతున్న విద్యార్థులను దగ్గరలోని ఇతర పాఠశాలల్లో చదివించాలని ప్రభుత్వం నిర్ణయించడం సరైంది కాదన్నారు. పాఠశాలలో చదువును యథావిధిగా కొనసాగించేలా చర్యలు తీసుకోవాలని సమావేశంలో తీర్మానించారు. పాఠశాలలో సుమారు 700 మంది విద్యార్థులున్నారని.. వారిని ఇతర పాఠశాలల్లో చేర్చితే ఇదే విధమైన విద్యను అందించలేరని తల్లిదండ్రులు అభిప్రాయపడ్డారు. విద్యార్థులను ఇతర పాఠశాలల్లో చేర్చుతారు సరే.. మరి అక్కడ పాఠాలు బోధించే ఉపాధ్యాయులు, ఇతర సిబ్బంది పరిస్థితి ఏమిటనీ ప్రశ్నించారు. ఈ నేపథ్యంలోనే పాఠశాలలో చదువుతున్న విద్యార్థుల తల్లిదండ్రులు సుమారు 600 మంది వరకు సమావేశమయ్యారు. బంజారాహిల్స్‌లో ఉన్న డీఏవీ పాఠశాలను యధావిధిగా కొనసాగించాలని తీర్మానించామని.. ఇదే విషయాన్ని హైదరాబాద్ జిల్లా విద్యాధికారి(డీఈవో)కి విద్యా శాఖ కార్యదర్శికి, విద్యా శాఖ మంత్రికి కూడా చెప్పాలని నిర్ణయించారు. త్వరలోనే వారిని కలిసి విజ్ఞప్తి చేయనున్నారు. పాఠశాల గుర్తింపును రద్దు చేసినంత మాత్రానా సమస్యకు పరిష్కారం దొరికినట్టు కాదు కదా అనే అభిప్రాయాన్ని కూడా కొందరు తల్లిదండ్రులు వ్యక్తం చేశారు. అయితే జరిగిన ఘటన నేపథ్యంలో యాజమాన్యంపై చర్యలు తీసుకోవల్సిం దేనని తల్లిదండ్రులు ముక్తకంఠంతో నిర్ణయించారు. కానీ ఎన్నో ఏళ్లుగా కొనసాగుతున్న స్కూల్‌ను ఇప్పుడు మూసివేసి.. అక్కడ చదువుతున్న విద్యార్థులను ఇతర పాఠశాలల్లో చేర్పిస్తే.. అక్కడ ఫీజులు ఎవరు చెల్లించాలి.. ఏ స్కూల్‌లో చేర్పిస్తారు.. అక్కడ విద్య ఎలా బోధిస్తారు.. ఇలాంటి సమస్యలన్నీ ఉంటాయి కాబట్టి.. ప్రభుత్వం పాఠశాలను స్వాధీనం చేసుకొని నిర్వహణను ప్రభుత్వమే చూసుకుంటూ స్కూల్‌ను యధావిధిగా కొనసాగించాలని కోరుతున్నారు. ప్రభుత్వం మరోసారి ఆలోచన చేసి తమ పిల్లలను ఇతర పాఠశాలల్లో చేర్పించడం కంటే అక్కడే విద్యను కొనసాగించేలా చర్యలు తీసుకోవాలని తల్లిదండ్రులు కోరుతున్నారు. విద్యార్థి సంఘాలతోపాటు ప్రజా సంఘాలు కూడా పాఠశాలను ప్రభుత్వం స్వాధీనం చేసుకొని.. ప్రభుత్వమే నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

> పాఠశాలను కొనసాగించాలని తల్లిదండ్రుల సమావేశం తీర్మానం

## యార్లగడ్డ లక్ష్మీప్రసాద్ రాజీనామాకు ఆమోదం

**విజయవాడ,అక్టోబరు23,ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ అధికార భాషా సంఘం, తెలుగు భాషా ప్రాధికార సంస్థ అధ్యక్షుడు యార్లగడ్డ లక్ష్మీప్రసాద్ రాజీనామాను ఆమోదిస్తూ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది.ఆ మేరకు పర్యాటక, సాంస్కృతికశాఖ గురువారం గెజిట్ విడుదల చేసింది.ఎన్టీఆర్ ఆరోగ్య విశ్వవిద్యాలయం పేరును రాజశేఖరరెడ్డి హెల్త్‌యూనివర్శిటీగా మార్పు చేసినందుకు నిరసనగా తాను పదవులకు రాజీనామా చేసినట్లు తెలిపారు.అయితే తాను జగన్ హీరోగా అభిమా నిస్తానని ఆయన ప్రకటించారు.తాను రాజకీయాల్లో లేనని ఆయన చెప్పుకుని వచ్చారు.నిజానికి రాజశేఖరరెడ్డి ప్రభుత్వంలో హిందీ అకాడమి ఛైర్మన్‌గా పనిచేసిన వైఎల్‌పి ఆయనకు అత్యంత సన్నిహితంగా ఉన్నారు.జగన్‌ను ఆయనకు అధికార భాషా సంఘం అధ్యక్షునిగా నియమించారు. తెలు గుభాషా ప్రాధికార సంస్థ ఏర్పాటుచేసి ఆయనకే బాధ్యతలు అప్పగించారు.అయితే వైఎల్‌పిని ఈ పదవిలో కొనసాగించడం పట్ల గత ప్రభుత్వం భాషా సాంస్కృతిక శాఖ, అధికారభాషా సంఘా లపై పెత్తనాలు సాగించి లబ్ధప్రతిష్ట కవులను అవ మానించిన వ్యక్తులకే యార్లగడ్డ అనుకూల రీతిలో వ్యవహరించాయనే ఆరోపణలు వెల్లువెత్తాయి. దాదాపు 40 ఏళ్ళగా కవులు కళాకారులకు అంది స్తున్న హంస,కళారత్న,ఉగాది పురస్కారాలను నిలిపివేసిన యార్లగడ్డ స్పందించలేదనే ఆరోపణలు వచ్చాయి.ఈ క్రమంలో యార్లగడ్డ ఇటీవల గిడుగు శ్రీరామమూర్తి అవార్డులను తన కొటరీకి ముఖ్యం గా ప్రభుత్వం ఇంగ్లీషు మీడియం ప్రవేశపెడు తుంటే.నేరుగా సీఎంపై ఆరోపణలు ఇచ్చారనే ఆరో పణలు వెల్లువెత్తాయి.అంతే కాకుండా ఆ గుంపునకు చెందిన ఆర్థికంగా స్థితిమంతులైప 11 మందికి ఆయన అవార్డులు ఇచ్చారనే మూట కట్టుకున్నారు. వైఎల్‌పితో సాటు సాంస్కృతిక,సృజనాత్మశాఖ కుడా ప్రభుత్వపాలసీకి వ్యతిరేకంగా వ్యవహరించిన వారికి అవకాశం ఇవ్వడాన్ని సీఎం తప్పుపట్టారంటున్నారు. ఏపీ సాంస్కృతిక కుడా పాద సాహిత్య పెత్తందారులను పిలిచి మరి పెత్తనం అప్పగించడంపైన విమర్శలు తలెత్తాయి.

ఈ క్రమంలో కొందరు వైఎల్‌పిపై సీఎం జగన్‌కు పలు ఆరోపణలు చేస్తూ లేఖలు పంపారు.ఈ పరిస్థితులన్నింటి సమీక్షించిన సీఎం జగన్ యార్లగడ్డ వద్ద కొంత అసహనం వ్యక్తం చేసారంటున్నారు. దాంతో హెల్త్ విశ్వవిద్యా లయం పేరు మార్పు సాకుతో తన పదవులకు రాజీనామా చేసారు.ప్రస్తుతం భాషా సాంస్కృతిక శాఖలన్నింటిని మాట రాకుండా పర్యవేక్షించాలని సీఎం జగన్ ఆదేశించారంటున్నారు.గత తెలు గుదేశంపార్టీ హయంలో అధికార భాషా సంఘానికి అధ్యక్షుడే లేరు.పొట్లూరి హరికృష్ణను పెట్టినా అప్పటి ప్రభుత్వం జీవో ఇవ్వలేదు.తాజా అధికార భాషా సంఘానికి అంగీకరిస్తే కొలకలూరి ఇనాక్, రాచపాలెం చంద్రశేఖరరెడ్డిలను నియమించే అవకాశం ఉందంటున్నారు.

## యాసంగి సీజన్‌లో విత్తనాలపై దృష్టి

### సబ్సిడీలు ఎత్తివేత.. రైతులకు భారంగా సీడ్

**హైదరాబాద్, అక్టోబరు 23, ప్రభాతవార్త:** యాసంగి సీజనులో వరి సాగు చేయవద్దని చెబుతున్న వ్యవసాయ శాఖ ప్రత్యమ్నాయ సాగుపై దృష్టి సారించింది. ఈ నేపథ్యం లో అందుకు అవసరమైన విత్తనాలను అందు బాటులో ఉంచేందుకు చర్యలు చేపట్టింది. యాసంగిలో 9 రకాల విత్తనాలను అందుబాటులో ఉంచాలని తెలంగాణ విత్తనాభివృద్ధి సంస్థకు సూచించింది. వేరుశెనగ, శెనగ, నువ్వులు, కుసుమ, పొద్దుతిరుగుడు, మినుము, పెసర, ఆవాలు, ఆముదం తదితర విత్తనాల సేకరణలో విత్తనాభివృద్ధి సంస్థ నిమగ్నమైంది. వీటికి అవసరమైన టెండర్ల ప్రక్రియలో నిమగ్నమైంది. కాగా ఈ నెల మొదటి వారం నుండి ప్రారంభమైన యాసంగి సీజను నిమిత్తం రైతులు అప్పుడే విత్తనాలను సేకరించే పనిలో ఉన్నారు. కాగా తెలంగాణలో విత్తనాలకు ఇచ్చే రాయితీలకు వ్యవసాయ శాఖ మంగళం పాడింది. దీంతో రానున్న యాసంగి సీజనులో రైతులకు విత్తనాల కొనుగోలు తలకుమించిన భారంగా పరిణమించనుంది. వచ్చే యాసంగి సీజనులో కందులు, పెసలు, మినుములు, సోయాబీన్, మొక్కజొన్న, వేరుశెనగ, పొద్దుతిరుగుడు తదితర పంటలకు సంబంధించిన విత్తన సబ్సిడీని అధికారులు ఎత్తివేశారు. ఇప్పటికే గత కొన్నేళ్లుగా వివిధ పంటల విత్తనాలకు సబ్సిడీని వ్యవసాయ శాఖ అమలు చేయడం లేదు. గతంలో ఆగ్రోస్ సంస్థ కార్యాలయాల ద్వారా రాయితీపై వేరుశెనగ తదితర విత్తనాలను సబ్సిడీపై రైతులకు సరఫరా చేసేవారు. దీనికి వ్యవసాయ శాఖ 33 శాతం సబ్సిడీని అమలు చేసేది. ఇందువల్ల బహిరంగ మార్కెట్‌లో కిలో విత్తనాలు 95 రూపాయలు ఉంటే సబ్సిడీ పోను రైతులు మిగిలిన 40 రూపాయలను మాత్రమే చెల్లించేవారు. అలాగే సోయాబీన్ విత్తనాలకు సైతం రాయితీని ఎత్తి వేయడంతో ఆ పంటను సాగు చేయాలంటే రైతులకు పెను భారంగా తయారైంది. ఇక వచ్చే యాసంగి నుండి మరిన్ని పంటలకు సంబంధించిన విత్తనాల రాయితీని సంబంధిత అధికారులు పూర్తిగా రద్దు చేశారు. ఈ నేపథ్యంలో బహిరంగ మార్కెట్‌లో అధిక ధరలకు ఆయా పంటల విత్తనాలను రైతులు కొనుగోలు చేయాల్సిన పరిస్థితి ఏర్పడింది.

## వరికి వివిధ రకాల తెగుళ్లు

### ఆందోళనలో రైతాంగం

**హైదరాబాద్, అక్టోబరు 23, ప్రభాతవార్త:** తెలంగాణలో వరి పంటకు వివిధ తెగుళ్ల వ్యాపించడంతో రైతాంగం ఆందోళన చెందుతోంది. ప్రధానంగా వరి చేలుకు అగ్గి తెగులు సోకిందని చెబుతున్నారు.ఆదిలాబాద్, ఖమ్మం, వరంగల్ తదితర జిల్లాల్లోని పలు ప్రాంతాల్లో రైతాంగం వరి పంటకు అగ్గి తెలుగు సోకినట్లు రైతులు వాపోతున్నారు.

## రేపటి నుంచి దోస్త్ స్పెషల్ డ్రైవ్ ఫేజ్

**హైదరాబాద్, అక్టోబరు 23, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని ప్రభుత్వ, ప్రైవేటు డిగ్రీ కాలేజీల్లో మొదటి సంవత్సరంలో అడ్మిషన్ల కోసం డిగ్రీ ఆన్‌లైన్ సర్వీసెస్ తెలంగాణ(దోస్త్)-2022 పేరుతో నిర్వహిస్తున్న అడ్మిషన్ల ప్రక్రియలో భాగంగా రేపటి(మంగళవారం) నుంచి దోస్త్ స్పెషల్ డ్రైవ్ ఫేజ్‌ను నిర్వహించనున్నారు స్పెషల్ డ్రైవ్ ఫేజ్‌ను ఈ నెల 28 వరకు నిర్వహించనున్నారు. స్పెషల్ డ్రైవ్ ఫేజ్‌లో రూ. 400తో రిజిస్ట్రేషన్ చేసుకోవడానికి అవకాశం కల్పించారు. ఇప్పటి వరకు దోస్త్‌లో రిజిస్ట్రేషన్ చేసుకోని వారికి మాత్రమేనని అవకాశమిచ్చారు. 26 నుంచి 28 వరకు వెబ్ ఆప్షన్లకు అవకాశం కల్పించారు. 28న స్పెషల్ కేటగిరీ అభ్యర్థుల సర్టిఫికెట్ వెరిఫికేషన్‌ను నిర్వహిస్తారు. ఈ నెల 29న సీట్ల కేటాయింపు చేస్తారు. సీట్లు పొందిన వారు ఆన్‌లైన్‌లో సెల్ఫ్ రిపోర్టింగ్ చేయడానికి ఈ నెల 29 నుంచి 31 వరకు అవకాశం కల్పించారు. సెల్ఫ్ రిపోర్ట్ చేసిన వారు 31న నేరుగా కాలేజీలో చేరాల్సి ఉంటుంది.

## రాష్ట్రంలో మూడు రోజులు పొడి వాతావరణం

● తెలంగాణ ప్రాంతానికి తప్పిన తుపాన్ ముప్పు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, అక్టోబరు 23:** గత వారం రోజులుగా వ్యవసాయ రంగాన్ని ఆందోళన గొలుపుతూ వచ్చిన తుపాన్ ముప్పు తెలంగాణ ప్రాంతానికి తప్పిపోయింది. రాష్ట్రంలో రానున్న మూడు రోజుల పాటు పొడి వాతావరణం ఉంటుందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం వెల్లడించింది. వరికోతల పనుల్లో ఉన్న రైతులకు వాతావరణ కేంద్రం చేసిన ప్రకటన పెద్ద ఊరట నిస్తోంది. రాష్ట్ర మంతటా వానాకాలం సాగు చేసిన పలు రకాల పంటలు కోత దశలో ఉన్నాయి. కాగా. గత వారం రోజులుగా రాష్ట్రంలో ప్రతికూల వాతావరణం,వర్షాలు,తుపాన్ హెచ్చరికలతో వ్యవసాయంగం కలవరపడుతూ వచ్చింది. పొడి వాతావరణం ఇదే రీతిలో మరో వారం రోజుల పాటు కొనసాగితే రాష్ట్ర మంతటా పంట కోతలు ఊపందుకోనున్నాయి. తెలంగాణ రాష్ట్రం నుంచే కాకుండా దేశం నుంచి కూడా నుంచి నైరుతి రుతుపవనాలు పూర్తిగా నిష్క్రమించటంతో వాతావరణంలో మార్పులు చోటు చేసుకున్నాయి. గత 24 గంటలుగా వాతావరణ కొంత తెరపినిచ్చింది. రాష్ట్ర మంతటా పొడివాతావరణం మరో మూడు రోజుల పాటు కొనసాగే అవకాశాలు ఉన్నందున వరి కోతల పనులు ఒక్కసారిగా ఊపం దుకుంటున్నాయి.

### 24న తీరం దాటనున్న వాయుగుండం

తెలంగాణ రాష్ట్రానికి తుపాను ముప్పు తప్పినట్టే అని అధికారులు చెబుతున్నారు. ఈనెల 22న తుపాను ప్రభావంతో రాష్ట్రంలో ఒక మోస్తరు నుంచి తేలికపాటి జల్లులు పడతాయని వాతావరణ కేంద్రం హెచ్చరికలతో వ్యవసాయం రంగం కొంత ఆందోళనకు గురయినా తుపాను తేలిపోవటంతో ఊపిరి పీల్చుకుంటున్నారు. శనివారం నాటి వాయుగుండం బలపడి వాయువ్యదిశగా ప్రయాణించింది. ఇది పశ్చిమ మధ్య బంగాళాఖాతంలో కొనసాగుతూ సాగర్ ద్వీపానికి 670 కిలోమీటర్ల దూరంలో ఉన్నట్లు వాతావరణ శాఖ వెల్లడించింది. ఈ తీవ్ర వాయుగుండం వాయువ్య దిశగా కదిలి రాగల 12 గంటల్లో మధ్య బంగాళాఖాతంలో తుపానుగా బలపడే అవకాశం ఉన్నట్లు తెలిపింది. ఆ తర్వాత ఇది తన దిశను మార్చుకుని ఉత్తర ఈశాన్య దిశగా కదలి బంగ్లాదేశ్ తీరంలోని తింకోన ద్వీపం, శాండ్విప్ మధ్యలో బరిసల్‌కి దగ్గరల్లో ఈ నెల 25న ఉదయానికి తీరం దాటే అవకాశం ఉన్నట్లు వాతావరణ కేంద్రం తెలిపింది.

## ఆర్టీసిలో సిసిఎస్, పిఎఫ్ సంస్థల బకాయిలను చెల్లించాలి

> యూనియన్లపై ఆంక్షలు ఎత్తివేయాలి
> సిఎం కెసిఆర్‌కు సిపిఎం కార్యదర్శి తమ్మినేని లేఖ

**హైదరాబాద్, అక్టోబరు 23, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని సీసీఎస్, పీఎఫ్ సంస్థల బకాయిలను వెంటనే చెల్లించాలని సీపీఎం తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం డిమాండ్ చేశారు. యూనియన్లపై ఆంక్షలు ఎత్తివేయాలని, కార్మికులపై యాజమాన్యం వేధింపులు ఆపేందుకు చర్యలు తీసుకోవాలని కోరుతూ పార్టీ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం రాష్ట్ర ముఖ్యమంత్రి కె చంద్రశేఖర రావుకు ఆదివారం లేఖ రాశారు. ఆర్‌టీసీ సంస్థ రక్షణ, కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను తక్షణమే పరిష్కరించాలని సెప్టెంబర్ 3న తమ పార్టీ తరపున వినతిపత్రం సమర్పించినట్టు గుర్తు చేశారు.

అనంతరం సెప్టెంబర్ 23న సమస్యలపై చర్చించారని అన్నారు. పెండింగ్‌లో ఉన్న 5 డీఏల్లో రెండింటిని ఈ నెల జీతంతో అమలు చేస్తామని, సకలజనుల సమ్మె కాలం జీతం చెల్లింపు, ఉద్యోగ విరమణ చేసిన వారి టెర్మినల్ బెనిఫిట్స్ చెల్లింపుకు నిర్ణయించడం అభినందనీయమని లేఖలో తమ్మినేని పేర్కొన్నారు. కార్మికులకు బకాయి ఉన్న రెండు వేతన ఒప్పందాల్లో ఒకదాన్ని నిర్ణయించడానికి మునుగోడు ఎన్నికల కోడ్ నుంచి మినహాయింపు కావాలని ఎన్నికల కమిషన్‌ను కోరుతూ లేఖ రాయడం సంతోషమన్నారు. ఎలక్షన్ కమిషన్ అనుమతి ఇచ్చిన వెంటనే కార్మిక సంఘాలతో చర్చించి గౌరవప్రదమైె వేతన ఒప్పందాన్ని అమలు చేయాలని లేఖలో కోరారు. ఆర్‌టీసీ కార్మికులు నిర్వహించుకుంటున్న సీసీఎస్‌కు చెల్లించాల్సిన బకాయిలతోపాటు పీఎఫ్ ట్రస్ట్‌కు చెల్లించాల్సిన బకాయిలను చెల్లించేందుకు వెంటనే చర్యలు తీసుకోవాలని లేఖలో కోరారు. ఆర్‌టీసీ యాజమాన్యాపు వేధింపులను అరికట్టడానికి అవసరమైన చర్యలు తీసుకోవాలని.. అదేవిధ:గా ఆర్‌టీసీలో కార్మిక సంఘాలపై ఉన్న ఆంక్షలను తక్షణమే ఎత్తివేయాలని సీఎంకి రాసిన లేఖలో తమ్మినేని వీరభద్రం కోరారు.

## తెరుచుకున్న హరివిల్లు రిసార్ట్

### రిసార్ట్ దారి కొనసాగింపుపై హైకోర్టు మధ్యంతర ఉత్తర్వులు

**వికారాబాద్, అక్టోబరు 23, ప్రభాత వార్త:** అనంతగిరిలోని హరివిల్లు రిసార్ట్ ప్రవేశ ద్వారానికి అటవీ శాఖ అధికారులు అడ్డంగా కందకం తవ్వ డంతో హరివిల్లు రిసార్ట్ మూతపడిన విషయం పాఠకులకు విదితమే. ఈ విషయమై హరివిల్లు రిసార్ట్ యజ మాని గంగాధర్‌రావు హైకోర్టును ఆశ్రయించగా.. ప్రవేశద్వారం దారి యధావిధిగా కొనసాగించాలని హై కోర్టు మధ్యంతర ఉత్తర్వులు (స్టేటస్‌కో) జారీ చేసింది. ఈ విషయమై ఆదివారం హరివిల్లు రిసార్ట్ ప్రొప్రైటర్ గంగాధం రావు మీడియా సమావేశం నిర్వహించారు. హరివిల్లులో తప్పుడు పనులకు తావులేదని, సంబంధిత శాఖ అధికారులు ఎప్పుడైనా వచ్చి తనిఖీలు చేసుకోవచ్చని ఆయన పేర్కొన్నారు. రిసార్ట్‌లో తప్పుడు పని జరిగినట్లు నిర్ధారణ అయితే మరుసటిరోజు నుంచి హరివిల్లు రిసార్ట్‌ను తామే మూయించేస్తామని ఆయన స్పష్టం చేశారు. అటవీ భూమి హరివిల్లు రిసార్ట్‌లో ఉన్నట్లు భావిస్తే జాయింట్ సర్వే నిర్వహించి, అటవీ భూమి ఉన్నట్లు నిర్ధారణ అయితే నిరభ్యంతరంగా తీసుకోవచ్చని అటవీశాఖ అధికా రులకు సూచించారు. చట్టం తన పని తాను చేసుకుపోతుందని, న్యాయస్థానంపై తనకు పూర్తి నమ్మకం ఉందని ఆయన తెలిపారు. మా వైపు న్యాయం ఉన్నందునే హైకోర్టు స్టేటస్‌కో ఇచ్చిందని ఆయన సంతృప్తి వ్యక్తం చేశారు.



మాట్లాడుతున్న హరివిల్లు రిసార్టు యజమాని గంగాధర్‌రావు

# 'సర్దార్' బ్లాక్‌బస్టర్ సక్సెస్‌మీట్

హీరోకార్తీ, దర్శకుడు పిఎస్ మిత్రన్ కాంబినేషన్‌లోప్రిన్స్ పిక్చర్స్ బ్యానర్‌పై ఎస్.లక్ష్మణ్‌కుమార్ నిర్మించిన చిత్రం సర్దార్..రాశీఖన్నా,రజిషా విజయన్ హీరోయిన్లుగా నటించారు. ఈచిత్రం అక్టోబర్ 21న విడుదలైన బ్లాక్‌బస్టర్ హిట్ అందుకుంది. ఈసందర్భంగా హైదరాబాద్‌లో బ్లాక్‌బస్టర్ సక్సెస్ మీట్‌ను నిర్వహించారు. హీరోకార్తీ మాట్లాడుతూ, ఈచిత్రాన్ని చాలా ప్రతిష్టాత్మకంగా చేశామన్నారు.




ఈ సినిమా కోసం ఒక వార్‌లా పనిచేశామన్నారు.ఇపుడుప్రేక్షకుల నుంచి అద్భుతమైన స్పందన రావటం అనందంగా ఉందన్నారు. మేం పడ్డ కష్టానికి చక్కటి ఫలితం వచ్చిందన్నారు. మిత్రన్ ఈచిత్రాన్నికొత్త కాన్సెప్ట్‌తో తెరకెక్కించారని అన్నారు. యూనిట్‌లో అందరినీ సినిమాలో భాగం చేశారన్నారు. హీరోయిన్లు కూడ చాలా చక్కగానటించారన్నారు. సినిమా అనేది ఒక కల్చర్‌గా ఉన్న మన దేశంలో ఒక నటుడుగా ఉండటం నా అదృష్టంగా భావిస్తున్నానని అన్నారు. అభిమానులతో కలిసి సర్ధార్ చూడటానికి వెళ్తున్నానని అన్నారు. కార్యక్రమంలో సుప్రియ, రజిషా విజయన్, దర్శకుడు పిఎస్ మిత్రన్,. రాకేందు మౌళి తదితరులు మాట్లాడారు.



# 'ఆదిపురుష్' స్పెషల్ పోస్టర్

పాన్‌ఇండియా స్టార్ ప్రభాస్ పుట్టినరోజు సందర్భంగా ఆయన కొత్త సినిమా ఆదిపురుష్ నుంచి స్పెషల్ పోస్టర్‌ను యూనిట్ విడుదల చేసింది.. సీతమ్మను అపహరించిన రావణ సంహారం జరగాల్సిందేనని ప్రతిజ్ఞ చేసిన రాఘవుడు వానర సైన్యంతో కలిసి లంకపై దండెత్తిన అపూర్వ దృశ్యాన్ని గుర్తుచేసిందీ పోస్టర్.. ఈ పోస్టర్‌లో రాముడిగా పోత పోసినట్టు ప్రభాస్ కన్పించారు.. రణక్షేత్రం వైపు దృష్టి సారించే ఆ చూపులు , లక్ష్యం వైపు వడిగా పడే ఆ అడుగులు , శత్రువును చీల్చేందుకు సిద్ధమైన విల్లంబులతో రాముడు కార్యదీక్షను ప్రభాస్ తన ఆహార్యంలో అద్భుతంగా చూపించారు. ప్రభాస్ పుట్టిన రోజు సందర్భంగా ఆదిపురుష్ నుంచి విడుదల చేసిన లుక్ అభిమా నులను అలరిస్తోంది.. అందరినీ ఆకట్టుకుంటున్న ఈ పోస్టర్ సోషల్ మీడియాలో ట్రెండింగ్ అవుతోంది. ఈచిత్రాన్ని పౌరాణిక గాథ రామాయణం నేపథ్యంతో దర్శకుడు ఓం రౌత్ తెరకెక్కిస్తున్నారు. టిసిరీస్, రెట్రోఫైల్స్ ప్రొడక్షన్స్ సంస్థలు సంయుక్తంగా నిర్మిస్తున్నాయి.. యూవీ క్రియేషన్స్ పతాకంపై వంశీ ప్రమోద్ నిర్మానంలో భాగమయ్యారు. కృతిసనోన్ సీతగా, సైఫ్ ఆలీఖాన్ రావణాసురుడు పాత్రల్లో కన్పించనున్నారు. ఐమాక్స్, త్రీడీ ఫార్మాట్‌లో వచ్చే సంక్రాంతి కానుకగా జనవరి 12న ప్రపంచ వ్యాప్తంగా విడుదల చేయబోతున్నారు.

# రాజమండ్రి రోజ్‌మిల్క్..టీజర్



ఈ మధ్యకాలంలో ఇలాంటి క్యూట్ టీజర్ చూడ లేదు.. యూత్‌ఫుల్‌గా, ఎంతో ఫ్రెష్ కంటెంట్‌తో వస్తున్న సినిమాగా అన్పిస్తోంది. ఈచిత్రంలో తప్ప కుండా సమ్‌థింగ్ స్పెషల్ ఉంటుందని తెలుస్తోం దని అంటున్నారు. రాజమండ్రి రోజ్‌మిల్క్ టీజర్‌ను వీక్షించిన ప్రేక్షకులు జై జాస్తి, అవంతిక జంటగా నటిస్తున్న చిత్రమిది.. నాని బండ్రెడ్డి దర్శకుడు. ప్రముఖ నిర్మాణ సంస్థ సురేష్ ప్రొడక్షన్స్ సంస్థతో కలిసి ఇంట్రూప్ సంస్థ ఈచిత్రాన్ని నిర్మిస్తోంది.. డి.సురేష్‌బాబు ప్రదీప్ ఉప్పలపాటి నిర్మాతలు. ఈచిత్రం టీజర్ ను తాజాగా విడుదల చేశారు. దర్శకు డు మాట్లాడుతూ, టీజర్‌కుమంచి స్పందన వస్తోందన్నారు.. ఫ్రెష్ కంటెంట్‌తో వస్తున్న యూత్‌ఫుల్ ఎంటర్‌టైనర్ అన్నారు. కాలేజీ రోజుల్లో మరపురాని సంఘటనలను మధురానుభూతులను ఈ చిత్రం అందరికి జ్ఞప్తికి తెస్తుంద న్నారు. సినిమా చూసి ప్రతి ఒక్కరికీ మంచి సినిమా చూశామన్న అనుభూతి కలుగుతుందన్నారు..

# ప్రభాస్‌కు ప్రాజెక్టు.కె టీం బర్త్‌డే గ్రీటింగ్స్

రెబల్‌స్టార్ ప్రభాస్, క్రియేటివ్ డైరెక్టర్ నాగ్‌అశ్విన్ కాంబినేషన్‌లో వస్తున్న ప్రాజెక్టు కె కోసం వరల్డ్ వైడ్‌గా ఎంతగానో ఎదురుచూస్తున్నారు. పాన్‌ఇండి యా స్టార్ ప్రభాస్ నటిస్తున్నారు.. ప్రభాస్ పుట్టిన రోజు సందర్భంగా ప్రాజెక్టు కె మేకర్స్ కొత్త పోస్టర్‌ను విడుదల చేశారు. ఈ పోస్టర్‌లో ప్రభాస్ చేయి ఓ కవచంతో గాలిలోకి దూసుకెళుతు న్నట్టు కన్పిస్తోంది. దీనిపై 'హీరోలు పుట్టరు ఎదగుతారు) అని రాసి ఉంది.



ఈచిత్రంలో బిగ్‌బి అమితాబ్ బచ్చన్ కీలకపాత్రలో కన్పించనున్నారు. ప్రభాస్ సరసన దీపికా పదుకొనే నటిస్తోంది.. వైజయంతీ మూవీస్ ఈ గోల్డెన్ జూబ్లీ ప్రాజెక్టును భారీ బడ్జెట్‌తో ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తోంది.. ఈచిత్రానికి అశ్వినీదత్ నిర్మాత.

# ఓరి దేవుడా ..అందరినీ మెప్పిస్తోంది: హీరో విశ్వక్‌సేన్

విశ్వక్‌సేన్ , మిథిలా పాల్కర్, ఆశా భట్ హీరోహీరోయిన్లుగా నటించిన ఈచిత్రం ఓరి దేవుడా.. పివిపి బ్యానర్‌పై ప్రసాద్ వి.పొట్లూరి నిర్మాతగా అశ్వత్‌మారి ముత్తు ఈచిత్రాన్ని తెరకెక్కించారు. స్టార్‌హీరో వెంకటేష్ ఇందులో దేవుడు పాత్రలో నటించారు. ఈసినిమాను దీపావళి కానుకగా విడుదలై సూపర్‌హిట్ టాక్ అందుకుంది.. ఈసందర్భంగా తాజాగా సక్సెస్‌మీట్‌ను నిర్వహించారు..



హీరో విశ్వక్‌సేన్, హీరోయిన్లు, దర్శకుడు అశ్వత్‌మారిముత్తు, ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్ వంశీ కాక తదితరులు పాల్గొన్నారు. విశ్వక్‌సేన్‌మాట్లాడుతూ, ఈచిత్రం ప్రేక్షకులను టచ్‌చేస్తుందన్నారు. ఫ్యామిలీతో కలిసి సినిమానుచూసి ఎంజాయ్ చేయవచ్చని అన్నారు. ఫెస్టివల్ మూవీ అన్నారు. వెంకటేష్‌గారు మాతో పాటు ఉన్నారన్నారు.. ఆయనకు స్పెషల్ థాంక్స్ అన్నారు. మంచి ఎంటర్‌టైనింగ్ మూవీ అన్నారు. టీంఅందరం ఫ్యామిలీలా కలిసి ట్రావెల్ చేశామన్నారు.. మళ్లీ అందరం కలిసి పనిచేయాలని కోరుకుంటున్నామని అన్నారు. లియోన్ మంచి సంగీతం అందించారని అన్నారు. పివిపి గారికి థాంక్స్ అని అన్నారు. కార్యక్రమంలో దర్శకుడు అశ్వత్ మారిముత్తు, ఆశాభట్, మిథిలా పాల్కర్, మ్యూజిక్ డైరెక్టర్ లియోన్, నటుడు వెంకటేష్ కాకుమాను తదితరులు ప్రసంగించారు.

# 'లైక్ షేర్ అండ్ సబ్‌స్క్రైబ్' రిలీజ్ డేట్

సంతోష్ శోభన్, ఫరియా అబ్దుల్లా, మేర్లపాక గాంధీ అముక్త క్రియేషన్స్, నిహారిక ఎంటర్ టైన్‌మెంట్స్ మూవీ లైక్‌షేర్ అండ్ సబ్‌స్క్రైబ్.. ఈచిత్రం రిలీజ్ డేట్‌ను మేకర్స్ ప్రకటించారు.. నవంబర్ 4న ఈచిత్రం ప్రేక్షకుల ముందుకు రాబోతోందని అన్నారు. ఈసందర్భగా యూనిట్ మీడియాతో మాట్లాడింది.. దర్శకుడు మేర్లపాక గాంధీ సంతోష్ శోభన్ కాంబినేషన్‌లో ఈచిత్రం రిలీజ్ కాబోతోంది.. వెంకట్ బోయినపల్లి, నిహారిక ఎంటర్‌టైన్‌మెంట్‌తో కలిసి అముక్త క్రియేషన్స్



నిర్మిస్తోంది.. ఈచిత్రంలో సంతోష్ శోభన్ సరసన ఫరియా అబ్దుల్లా హీరోయిన్‌గా నటిస్తోంది. సంతోష్ శోభన్ మాట్లాడుతూ, ఈచిత్రం ట్రైలర్ ను ఈనెల 25న ప్రభాస్‌గారి చేతుల మీదుగా విడుదల చేస్తున్నామన్నారు. మేర్లపాక ఇచ్చి కథతో ఏక్‌మినీ కథ చేశానని అన్నారు. అది చాలా బాగా విజయం సాధించిందన్నారు. ఇపుడు మళ్లీ ఆయన దర్శకత్వంలో నటించటం ఆనందంగా ఉందన్నారు. మేకర్స్‌కు థాంక్స్ అన్నారు. దర్శకుడు మేర్లపాక మాట్లాడుతూ, ఈచిత్రం ఒక ఫన్‌రైడ్ వంటిందన్నారు. మంచి అడ్వంచరస్, థ్రిల్ ట్రిప్‌లా ఉంటుందన్నారు. ఈచిత్రాన్ని ఎక్కడ రాజీపడకుండా నిర్మాత వెంకట్ బోయినపల్లి నిర్మించారన్నారు. చిత్రంలో సెకండ్ లీడ్‌గా చాలా కీలకమైన పాత్ర ఉందన్నారు. అది బ్రహ్మాజీగారు చేశారన్నారు. కార్యక్రమంలో ఫరియా అబ్దుల్లా, మాట్లాడుతూ, ఇది తనకు చాలా స్పెషల్ మూవీ అన్నారు. ఈచిత్రాన్ని ప్రేక్షకులు ఆదరి స్తారనే నమ్మకం ఉందన్నారు. నిర్మాత వెంకట్ బోయినపల్లి, బ్రహ్మాజీ తదితరులు మాట్లాడారు.



లేటెస్ట్ ఫోటోషూట్ పూజాహెగ్డే

# తెలుగు తెరపై వినూత్న ప్రయోగం 'రుద్రప్ప'



మంచి కంటెంట్‌కు ప్రేక్షకులు ప్రాధాన్యత ఇస్తున్నారు. ఈ తరుణంలో రుద్రప్ప టీజర్ ఎంతో కొత్తదనంతో ప్రేక్షకులను ఆకట్టుకుంటోంది..ఎస్‌ఎల్‌ఎల్ ప్రొడక్షన్ సమర్పణలో హేమంత్ దర్శకత్వం వహిస్తున్న తాజా చిత్రం రుద్రప్ప..మెగాస్టార్ చిరంజీవి వీరాభిమాని అయిన యువనటుడు రమేష్ ఈచిత్రంతోహీరోగా పరిచయం అవుతున్నారు. ఈచిత్రానికి డిపిఒ , ఆర్ట్ డైరెక్టర్‌గా సుధీర్.పిఆర్ వ్యవహరిస్తున్నారు.. సంగీతం భరత్ అందిస్తున్నారు పూర్తి విలేజ్ బ్యాక్‌డ్రాప్‌లో ఫ్యామిలీ డ్రామాతో పాటు ఎమోషన్ సెంటిమెంట్ మూవీగా తెరకెక్కుతున్న రుద్రప్ప ఒక వైవిధ్యమైన కథాంశంతో ప్రయోగా త్మక చిత్రంగా తెరకెక్కుతోంది. కొన్ని వారాల్లో రెగ్యులర్ షూటింగ్ ప్రారంభం కాబోతోంది..

# శియా గౌతమ్ 'మరో మహాభారతం'



ఎస్‌ఎస్ క్రియేషన్స్ నిర్మాణంలో ఎంఎస్‌రెడ్డి సమర్పణలో జగదీష్ దూగాన దర్శకత్వంలో రాబోతున్న చిత్రం మరో మహాభారతం.. శియా గౌతమ్ ప్రధానపాత్రలో తెరకెక్కుతున్న ఈ లేడీ ఓరియెంటెడ్ సినిమా పూజాకార్యక్రమాలతో ప్రారంభమైంది.. హీరో ఆకాష్ పూరి ఈ సినిమా ప్రారంభోత్సవానికి వచ్చిక్లాప్ ఇచ్చారు. మణిశర్మ సంగీతం అందిస్తున్నారు. ఈసినిమా రెగ్యులర్ షూటింగ్ త్వరలోప్రారంభం కానుంది.. ఈసందర్భంగా దర్శకుడు జగదీష్ దూగాన మాట్లాడారు. ఇది చాలా ప్రత్యేకమైన సినిమా అన్నారు. సస్పెన్స్ థ్రిల్లర్‌గా తెరకెక్కబోతోందన్నారు. ఈమూవీ అన్నివర్గాల ప్రేక్షకులకు రీచ్ అవుతుందన్నారు. శియా గౌతమ్, ఈ కథకు కరెక్ట్‌గా సెట్ అవుతారని ఆమెను తీసుకోవటం జరిగిందన్నారు కార్యక్రమంలో ఆకాష్ పూరి మాట్లాడుతూ, ఈచిత్రం విజయవంతం కావాలని కోరుకుంటున్నట్టు తెలిపారు.

# ఇండిన్ పనోరమా కోసం ఎపిక్ సాగా 'ఖుదీరామ్ బోస్' ఎంపిక

## వచ్చే నెల 20-28 వరకు గోవాలో 53వ ఇంటర్నేషనల్ ఫిల్మ్ ఫెస్టివల్‌లో ప్రదర్శన



భారత స్వాతంత్ర్య ఉద్యమంలో పాల్గొన్న అతి పిన్న వయస్కుడైన మొదటి స్వాతంత్ర్య సమర యోధుడు ఖుదీరామ్ బోస్ తను 1889లో జన్మించారు.. అయితే ప్రసిద్ధ ముజఫర్‌పూర్ కుట్రకేసులో బ్రిటీస్ రాజ్ చేత దోషిగా నిర్ధారింపబడి 1908లో మరణ శిక్ష విధించబడ్డారు.. ఈ కేసు విషయంలో జరిగిన కుట్ర విషయం చరిత్రను అనుసరించి విద్యార్థులకు బాగా తెలుసు.. ఖుదీరామ్ బోస్‌పై తీస్తున్న పాన్‌ఇండియా బయోపిక్ అత్యంత ఆశాజనకమైన చిత్రాల్లో ఒకటి.. ఇంటర్నేషనల్‌ఫిల్మ్‌ఫెస్టివల్ ఆఫ్ ఇండియా 53వ ఎడిషన్‌లో ప్రదర్శించటానికి తెలుగుచిత్రం ఖుదీరామ్ బోస్‌ఎంపికకైనట్టు నూతన నిర్మాత రజిత విజయ్ జాగర్లమూడి , దర్శకుడు విజయ్ జాగర్లమూడి బివిఎస్ రాజు తెలిపారు.. ఈచిత్రం ఆసియాలో జరిగే అతిపెద్ద ఫిలిం ఫెస్టివల్‌లో ఒకటిగా ఇండియా ఇంటర్నేషనల్ ఫిలిం ఫెస్టివల్ ఇండియన్ పనోరమా ఇంటర్నేషనల్ ఫిల్మ్‌ఫెస్టివల్ ఆఫ్ ఇండియా (ఐఎఫ్‌ఎఫ్‌ఐ) ఇవాళ 25 ఫీచర్‌ఫిల్మ్‌లు, 20 నాన్ ఫీచర్‌ఫిల్మ్‌ను ఎంపిక చేసి ప్రకటించింది. ఇందులోని ఫీచర్‌ఫిల్మ్ విభాగంలో ఖుదీరామ్ బోస్ ఎంపిక చేయబడింది.. ఎంపిక చేసిన చిత్రాలు ఈఏడాది నవంబర్ 20 నుంచి 28 వరకు గోవాలో జరిగే ఫిల్మ్‌ఫెస్టివల్‌లో ప్రదర్శిస్తున్నారు. కాగా ఈచిత్రం జాగర్లమూడి పార్వతి సమర్పణలో గోల్డెన్ రెయిన్ ప్రొడక్షన్స్ పతాకంపై రాకేష్ జాగర్లమూడి, వివేక్ ఓబెరాయ్, అకుల్ కులకర్ణి, నాజర్, రవిబాబు, కాశీ విశ్వనాద్ నటిస్తున్నారు. విజయ్ జాగర్లమూడి, డివిఎస్ రాజుల దర్శకత్వంలో రజిత విజయ్ జాగర్లమూడి నిర్మించారు. తెలుగు, తమిళ, మలయాళ,కన్నడ, బెంగాలీ, హిందీ భాషల్లో పాన్‌ఇండియా మూవీగా రూపొందుతోంది.. ఈచిత్రం శరవేగంగా పూర్తిచేసుకుంది.. ఇందులోరాకేష్ జాగర్లమూడి తొలిసారిగా నటుడిగా పరిచయం అవుతున్నారు. మణిశర్మ సంగీతం అందిస్తున్నారు..

# 'ఇఫీలో ఇండియన్ పనోరమాకు ఎంపికైన 'కిడ'




ఇండియన్ ఫిల్మ్ ఫెస్టివల్ ఆఫ్ ఇండియా (ఐఎఫ్‌ఎఫ్‌ఐ)లో ఇండియన్ పనోరమకు సుప్రసిద్ధ తెలుగు నిర్మాణ సంస్థ స్రవంతి మూవీస్‌న అధినేత స్రవంతి రవికిశోర్ నిర్మించిన తమిళ సినిమా కిడ ఎంపికైంది.. కిడలో పూరామన్,, కాళీ వెంకట్ తదతరుల ప్రధానపాత్రల్లో నటించారు. ఓ తాత, మనుమడు , మేక పిల్ల చుట్టూ కథ తిరుగుతుంది. ఇందులో ఓఅందమైన ప్రేమకథ కూడ ఉంది. తమ సినిమాకు అరుదైన గౌరవం లభించటంపట్ల ప్రముఖ నిర్మాత స్రవంతి రవికిశోర్ సంతోషం వ్యక్తం చేశారు.. ఈసందర్భంగా ఆయన మాట్లాడారు. ఆర్‌ఏ వెంకట్ ఈ కిడ కథ చెప్పినపుడు ఇందులో విషయం ఉందని అర్థమైందన్నారు.అందరికీ కనెక్ట్ అవుతుందని వెంటనే ఓకే చేశానని అన్నారు. ఇది పేరుకు తమిళ చిత్రమే అయితే ప్రస్తుత పరిస్థితుల్లో సినిమాయూనివర్సల్ అయ్యిందన్నారు. భాషలకు అతీతంగా సినిమాలనుప్రేక్షకులు ఆదరిస్తున్నారని అన్నారు. ఏ భాషలో ఇనిమా తీసినా సరే అన్ని భాషల ప్రేక్షకులకు చేరువ అవుతుందనే ఉద్దేశ్యంతో తమిళంలోతీశామన్నారు.. మూడున్నర దశాబ్దాల మా స్రవంతి మూవీస్ ప్రయాణంలో తొలి తమిళ చిత్రమన్నరు. తమిళనాడులోని మధురై జిల్లాలో కంబూర్ అనే కుగ్రామంలో కిడ చిత్రీకరించినట్టు తెలిపారు. దీపావళి అనేది అందరికీ పెద్ద పండుగ అని , ముఖ్యంగా తమిళ ప్రజలకు, అక్కడి చిన్నారులకు దీపావళి ఇంకా పెద్ద పండుగ అన్నారు. మనువడి కోసం ఓ తాతయ్య తనకు తానే ఓ ఛాలెంజ్ విసురుకుంటాడని, ఆ ఛాలెంజ్ ఏమిటన్నది సినిమాలోచూడాలన్నారు. అంతా ఆసక్తికరంగా ఉంటుందన్నారు. తమిళంలో జైభీమ్‌తపాటు కిడ ఎంపిక చేయటం మరింత ఆనందంగా ఉందన్నారు.పోస్ట్‌ప్రొడక్షన్ పనులు పూర్తయ్యాయని, అన్ని భాషల్లో విడుదలచేయటానికి సన్నాహాలు చేస్తున్నామన్నారు.



# 'ప్రిన్స్'కు ఊహించిన దానికంటే ఎక్కువ స్పందన: అనుదీప్ కెవి



స్టార్ హీరో శివకార్తికేయన్ హీరోగా టాలెంటెడ్ దర్శకుడు అనుదీప్ కెవి దర్శకత్వంలో తెలుగు, తమిళ భాషల్లో తెరకెక్కిన చిత్రం ప్రిన్స్.. శివకార్తికేయన్ సరసన మారియా ర్యాబోషప్క హీరోయిన్‌గా నటించింది. నారాయణదాస్ నారంగ్ ఆశీస్సులతో సునీల్ నారంగ్, డి.సురేష్‌బాబు, పుస్కూర్ రామ్మోహన్ రావు సంయుక్తంగా శ్రీవెంకటేశ్వర సినిమాస్ ఎల్ ఎల్‌పి, సురేష్ ప్రొడక్షన్స్, శాంతి టాకీస్ బ్యానర్లపై ఈచిత్రాన్ని నిర్మించారు. దీపావళి కానుకగా అక్టోబర్ 21న ప్రపంచ వ్యాప్తంగా విడుదలై హిలేరియస్ బ్లాక్‌బస్టర్‌గా నిలిచింది.. ఈసందర్భంగా దర్శకుడు అనుదీప్ కెవి మీడియాతో మాట్లాడారు.

**ప్రిన్స్‌కు ఎలాంటి స్పందన వస్తోంది?**

అన్నిచోట్ల నుంచి ట్రెమండస్ రెస్పాన్స్ వస్తోంది. ప్రేక్షకులు హిలేరియస్‌గా ఎంజాయ్ చేస్తున్నారు.. తమిళంలో కూడ మంచి స్పందన వస్తోంది.. రెండో రోజు నుంచి ఫ్యామిలీ ఆడియెన్స్‌కూడ పెరుగుతున్నారు. తెలుగులో మేం ఊహించిన దానికంటే ఎక్కువ స్పందన వస్తోంది.

**సెటైరికల్ కామెడీ మీ బలం కదా.. వేరే జోనర్ సినిమాలు చేసే ఆలోచన ఉందా?**

నాకు బాలచందర్‌గారి సినిమాలు అంటే ఇష్టం. ఆయన తరహాలో ఫీమేల్ సెంట్రిక్ సినిమాలు చేయాలని ఉంది.

**ప్రిన్స్ తెలుగుకి సరిపడే కథ కదా.. తమిళ్‌లో చేయటానికి కారణం?**

ఒక కోస్టల్ ఏరియాలో జరిగే కథ ఇది. దానికి తగిన వాతావరణం క్రియేట్ చేశాం.. తెలుగు వెర్షన్ మేం ఊహించినదానికంటే కంటే గొప్ప ఆదరణ లభించింది.. తెలుగు నటీనటులను తీసుకుని బైలింగ్వల్‌గా చేయాలని అనుకున్నాం.. అయితేచాలా మార్పులు వస్తాయి. సమయం పడుతుంది.. అలాగే పెద్ద హీరోల సినిమాకు రిలీజ్ సమయం ఒక సవాల్‌గా ఉంటుంది.

**ప్రిన్స్‌కు స్ఫూర్తి ఏంటి?**

ప్రస్తుత పరిస్థితుల్లో దేశభక్తి కంటే మానవత్వం గొప్పదనే ఆలోచననే ప్రిన్స్ కథకు స్ఫూర్తి. దీన్ని వినోదాత్మకంగా చెప్పాలని అనుకున్నాం. ఇందులో వార్ సీన్ అన్ రియల్ ఇంజన్.. వర్చువల్ రియాలిటీలో అనే కొత్త టెక్నాలజీలో చేశాం..

**బ్రిటీష్ అమ్మాయిగా మరియాను తీసుకోవటానికి కారణం?**

జెస్సికా పాత్ర కోసం చాలా వెదికాం.. మారియా చాల బాగా ఆడిషన్స్ ఇచ్చింది.. ఆడిషన్స్ తర్వాత జెస్సికా పాత్రకు మరియా పర్ఫెక్ట్ అన్పించింది.. భాష విషయంలో కొంచెం ఇబ్బంది ఉండేది.. సీన్‌ఫేవర్‌ను రెండు రోజులు ముందుగానే ఇచ్చేవాళ్లం.

**సత్యరాజ్‌తో పనిచేయటం ఎలా అన్పించింది?**

సత్యరాజ్‌గారితోపనిచేయటం వండర్‌ఫుల్‌ఎక్స్‌పీరియన్స్. షూటింగ్ చివరి రోజు ఆయన్ని చాలా మిసన అయ్యాను. తన పాత్రనిచాలా అద్భుతంగా చేశారు.

**దీపావళి సినిమాల పోటీ ప్రిన్స్‌పై ఎలాంటి ప్రభావం చూపాయి?**

నాలుగు సినిమాలు వచ్చినపుడు ప్రభావం ఉంటుంది.. అయితే దేనికదే ప్రత్యేకం.. ప్రిన్స్ హిలేరియస్ ఎంటర్‌టైనర్. పండక్కి సరైన సినిమా..

**ప్రిన్స్ నిర్మాతలు గురించి?**

డి.సురేష్‌బాబు, సునీల్‌నారంగ్‌గారు చాలా స్వేచ్ఛ ఇచ్చారు.. ఎక్కడా రాజీపడకుండా సినిమా చేయమని ప్రోత్సహించారు.

**కామెడీ సినిమాలు చేయటానికి మీకు స్ఫూర్తి?**

చార్లీ చాప్లిన్, జంధ్యాల , రాజ్‌కుమార్ సంతోష్ ఇలా చాలా మంది ఉన్నారు.. ప్రేక్షకులకు వినోదంతో మంచి ఎనర్జీ ఇవ్వాలని ఉంటుంది. సాహిత్యం , ఫిలాసఫీ ఎక్కువగా చదువుతాను. ఓషో, జిడ్డు కృష్ణమూర్తి, రంగనాయకమ్మ ప్రభావం ఉంటుంది.

**నటనపై ఆసక్తి ఉందా?**

లేదు.. నాగ్‌అశ్విన్ అడగటం వల్ల జాతిరత్నాలు చిత్రంలో కన్పించా. ఇందులో కూడ చివర్లో కన్పించాల్సి వచ్చింది,ప్రిన్స్‌లో కూడ శివకార్తికేయన్ అడగటం వల్ల తప్పలేదు.. ఇకపై సినిమాల్లో కన్పించాలని లేదు.

**కొత్తగా చేయబోతున్న చిత్రాలు?**

కథలు ఉన్నాయి.. 15 రోజుల్లోచెబుతాను.. హిందీలో కూడ ఒక సినిమా చేయాలని ఉంది. హీరో రామ్ గారికి ఒక కథ చెప్పాలి.

## బరువు తగ్గట్లేదా..

బరువు తగ్గాల నేది చాలా మంది కోరిక. కానీ.. ఎన్ని వ్యాయామాలు చేస్తున్నా అదుపులోకి రావడం లేదంటే ఆహారపుటలవాట్లను గమనించుకోవాలి. ముఖ్యంగా మీరు తినే వాటిల్లో ఇవి లేకుండా చూసుకోండి.

- నిల్వ, ప్రాసెస్ట్ ఆహారంలో కాస్త ఉప్పు ఎక్కువే ఉంటుంది. వాటిని దరిచేరనీయకండి. ఇంట్లోనూ ఉప్పు వాడకాన్ని బాగా తగ్గించండి. లేదంటే సోడియం తక్కువగా ఉండే రకాన్ని ఎంచుకోండి. లేదంటే మీ బరువులో ఏ మార్పూ ఉండకపోవచ్చు.
- ఫ్రెంచ్‌ఫ్రైస్, పొటాటో చిప్స్.. లాంటి జంక్‌ఫుడ్‌లో కెలొరీలు ఎక్కువ. పోషకాలు తక్కువ. అవి జీర్ణ ప్రక్రియపై ప్రతికూల



ప్రభావాన్ని చూపించడంతో బరువు పెరిగే ప్రమాదం ఉంది.

- . క్యాన్డ్, టిన్డ్ జ్యూస్‌లు, సోడాలు తరచూ తాగుతున్నారా? ఇందులో నిల్వకారక రసాయనాలు, షుగర్, సాల్ట్స్ ఎక్కువగా ఉంటాయి. ఇవి ఊబకాయానికి కారణమవుతాయి.
- క్యాండీ బార్లు/స్వీట్లలో చాలా వరకూ అనారోగ్యాన్ని కలిగించేవే. అధికమోతాదులో చక్కెర్లు, నూనెలు, రిఫైన్డ్ ఫ్లోర్ వంటివన్నీ కలిపి చేసే ఇవి బరువుని పెంచేస్తాయి. అందుకే వీటికి దూరంగా ఉండాలనే నియమం తప్పదు. ❑

# వెలుగు జిలుగుల దీపావళి





పండుగలు, పర్వదినాలు, మన సంస్కృతికి, ప్రతీకలుగా, నిలిచి, సాంప్రదాయాలకు దర్పణం పడతాయి. భారత దేశంలో ఉన్న హిందువులందరూ ప్రతి పర్వదినాన్ని ఎంతో వైభవంగా జరుపుకుంటారు. అలా జరుపుకునే పండుగలలో ఒకటి దీపావళి. హిందూ ధర్మం ప్రకారం దీపావళికి ఎంతో ప్రాధాన్యత ఉంది. దీపావళి అంటే దీపాల వరస, లేదా దీపాల మాలిక, దీపోత్సవం అనే అర్థాలు వస్తాయి. మనలోనే అజ్ఞానమనే చీకటిని పారద్రోలి జ్ఞానమనే దీపాన్ని అంత రాత్మల్లో వెలిగించడమే ఈ దీపావళి అంతరార్థం. చెడుపై మంచిసాధించిన విజయానికి గుర్తుగా దీపావళి పర్వదినాన్ని కుటుంబ సభ్యులత కలిసి జరుపుకునే పండుగ.

దీపం అంటే త్రిమూర్తుల పరబ్రహ్మ స్వరూపం, దీపంలో మూడు రంగులు కాంతులు ఉంటాయి. దీపంలో ఉండే ఎర్రని కాంతి, బ్రహ్మదేవుడికి, నీలి కాంతి, శ్రీ మహా విష్ణువుకు, తెల్లని కాంతి ఆదిదేవునికి, ప్రతీకలుగా భావించి మూడు ఒత్తులు కలిపి దీపాన్ని వెలిగించడం. మన హిందూ సాంప్రదాయం, మూడులోకాల్లో అంధకారాన్ని పారద్రోలి. ప్రతి ఇంటిని లక్ష్మీ నిలయంగా చేసుకోవాలని గృహాలంకరణలు, చేసే ఇంటిలోనూ ఇంటి ప్రాంగణాల్లో దీపాలు వెలిగిస్తాం. దీపావళి ఆశ్వయుజ అమావాస్య రోజున జరుపుకుంటాం. దీపావళికి తులా సంక్రమణం వస్తుంది. అంటే చలి, చీకటి, కలగలిసిన కాలం. దీపావళికి రెండు రోజులు ముందే అంటే త్రయోదశి నాటి నుండే దీపావళి పండుగ ప్రారంభమవుతుంది. ఒక్కో ప్రాంతాన్ని బట్టి దీపావళి పండుగ, మూడు రోజులు, నాలుగు రోజులు, ఐదు రోజులుగా జరుపుకుంటారు. త్రయోదశి, నరక చతుర్దశి, దీపావళి అమావాస్య, భగిని వాస్తభోజనం, వేకువ జామున నిద్ర లేచి ఇంటిని శుభ్రపరచుకుని, మామిడి తోరణాలు, బంతిపూలతో తోరణాలు కట్టి, ఇంటి ముందు రంగుల ముగ్గులు పెట్టి దీపావళి లక్ష్మికి స్వాగతం పలుకుతాం. ప్రతి తెలుగు లోగిల్లు కళకళలాడుతాయి. అభ్యంగన స్నానాలు, చేసి నూతన వస్త్రాలు ధరించి పూజలు ప్రారంభిస్తాం.

త్రయోదశి నాడు కొన్ని ప్రాంతాలలో లక్ష్మీపూజ, కుబేర పూజలు, నిర్వహిస్తారు. నరక చతుర్దశి రోజున యముడికి తర్పణం వదిలి. అనంతరం బియ్యప్పిండి ప్రమిదలో దక్షిణ దిక్కుగా దీపాన్ని వెలిగిస్తారు. దీపాన్ని సింహద్వారానికి ఎడమవైపుగా కానీ లేదంటే ఇంటి పైన డాబా మీద కానీ ఉంచి యమున్ని పూజిస్తారు. ఈతి బాధలు తొలగిపోవాలని, అపమృత్యుదోషాలు, కలగకుండా ఉండాలని. దీపావళి అమావాస్య రోజున వ్రతాలు, నోములు, లక్ష్మీ పూజలు ప్రతి ఇంటిలోనూ ప్రతి కార్యాలయాల్లోనూ నిర్వహిస్తారు. దీపావళి రోజు వ్యాపారస్తులు, కొత్త పద్దు పుస్తకాలను పూజించి ఆరోజు తెరుస్తారు. నరకాసురుని బాధలు,



తీరినందుకు గుర్తుగా టపాసులు. బాణాసంచాలు, కాల్చి, ఇంటిలో దీపాలు, వెలిగించుకుని, తీపి వంటకాలు చేసుకొని చిచ్చుబుడ్డుల వెలుగుల్లో పర్వదినాన్ని ఆనందంగా జరుపుకుంటాం. తెల్లవారుజామున పురుషులకు, మగళహారతులు పడతాం. అమ్మమ్మలు, నానమ్మలు, చిన్నపిల్లలకు ఎండిన గోగు కాడాలతో దిష్టితీస్తారు. దృష్టి దోషాలు, ఏమన్నా ఉంటే పోతాయని ఒక విశ్వాసం. దీపాలను వెలిగించడం ఇంకో ముఖ్య ఉద్దేశం కూడా ఉంది. పితృదేవతలకు దారి చూపడం కోసం ప్రాచీన కాలం నుండి దీపాలను వెలిగించేవారు. అదే వారసత్వ సాంప్రదాయాన్ని కొనసాగిస్తూ వస్తున్నాం. దీపాలు ఇప్పుడు మార్కెట్లో మట్టి ప్రమిదలలో రకరకాల డిజైన్లతో విద్యుత్ దీపాలు, ఎన్నో వెరైటీలతో ఎలక్ట్రానిక్ బల్బులు, నీటిదీపాలు ఇలా ఎంతో కళాత్మకంగా.. తయారు చేసినవి అందరికీ అందుబాటులో ఉన్నాయి. బాణా సందా కాల్చడం వెనుక సైంటిఫిక్ రీజన్ కూడా ఉంది. వర్షాకాలంల ముగిసి, శీతాకాలం వస్తున్న సమయం కాబట్టి పెద్ద ఎత్తున బాణా సంచాలు, కాల్చడం వలన పొగ వ్యాపించడం ద్వారా దోమలు, క్రిమి, కీటకాలు, సూక్ష్మక్రిములు, అన్ని నశిస్తాయి. ఇలా అందరికీ ఆరోగ్య చేకూర్తుందని. దీపావళి తర్వాత రోజున భగినీహస్త భోజనం. తోబుట్టువుల పండుగగా సాంప్రదాయంగా వస్తుంది. ఆరోజున అన్నా, తమ్ముళ్లు, అక్కా, చెల్లెల్ల ఇంటికి వచ్చి వారి చేతి భోజనం చేసి కానుకలు, బహుమతులు ఇస్తారు. అన్న, తమ్ముళ్లకు ప్రతి పనిలోనూ విజయం చేకూరాలని సుఖసంతోషాలతో, ఆనందంగా ఉండాలని, ఆడపడుచులు దీవిస్తారు. ఇచ్చిపుచ్చుకునే, ధోరణి, అనుబంధాలు, బలపడి కుటుంబ వ్యవస్థ పటిష్ట పరచడం, సుఖాలలో తోడునీడగా ఒకరికొకరు సహాయం అందించుకోవడం, సత్ప్రవర్తనను, అలవర్చి నైతిక విలువలను పెంపొందించి, ఒక మంచి సమాజాన్ని తయారు చేయడం, అనే ప్రధాన ఉద్దేశం కూడా. దీపావళి పండుగ ఎందుకు జరుపుకుంటాము. అని తెలుసుకునేందుకు ఎన్నో పురాణ గాథలు ఇతిహాసాల ద్వారా మనం తెలుసుకోవచ్చు. బ్రహ్మదేవుడి నుండి పొందిన వరగర్వంతో నరకాసురుడు, దేవతలను మహర్షులను, మానవులను చాలా ఇబ్బందులు పెట్టేవాడు. నరకాసురుని ఆగడాల శృతిమించడంతో చేసేది ఏమీలేక శ్రీకృష్ణుడు సత్యభామతో కలిసి యుద్ధానికి బయలుదేరి యుద్ధం చేసి సొమ్మసిల్లిపోతాడు. ఆ తర్వాత సత్యభామ నరకాసురునితో యుద్ధం చేసి వధిస్తుంది. నరకాసురుడు, వరాహ స్వామికి భూదేవికి, జన్మించినవాడు. లోక కంఠకుడైన పుత్రున్ని లోక కళ్యాణం కోసం సంహరిస్తుంది సత్యభామ. చెడు నశించిన రోజు ధర్మ సంస్థానంతో జగత్తులో వెలుగులు నిండిన రోజున అందరూ సుఖ సంతోషాలతో ఉండాలని ప్రతి ఒక్కరి జీవితాల్లో వెలుగులు నింపుకోవాలి, అని దీపావళి నిర్వహించుకుంటాం. సత్యమే జయిస్తుంది. అని చెప్పడమే, దీపావళి ప్రధాన ఉద్దేశం సందేశం. ఇంకో పురాణ గాధ కూడా ప్రచారంలో ఉంది. అమృతం కోసం దేవతలు, దానవులు, పాల సముద్రాన్ని చిలుకుతుండగా లక్ష్మీదేనవి ఉద్భవించి సకల అష్టైశ్వర్యాలను ప్రసాదిస్తుంది. అందువలన లక్ష్మీదేవికి ప్రత్యేక పూజలు దీపావళి రోజున చేస్తారు. దానవులపై దేవతలు విజయం పొందిన రోజు. కావున దీపావళిని హిందువులు జైనులు, సిక్కులు, ఇలా ప్రతి ప్రాంతంలోనూ, రాష్ట్రంలోనూ అత్యంత వైభవంగా ఆరోజు జరుపుకుంటాం.ప్రకృతికి, పర్యావరణానికి, హాని పరచకుండా ఆకాంక్షించే దీపావళి పండుగను, ఆనందంగా జరుపుకుందాం. జగతిని, జాగృతం చేసే చైతన్య దీప్తుల శోభావళినీ, నింపుకుందాం. ప్రతీ ఇల్లు కోవెలగా.

- నెల్లుట్ల సునీత







## అలంకరణ అవసరం లేదిక !

దీపావళికి ఇల్లంతా రంగవల్లికలు, పూలతో అలంకరించి వాటిల్లో దీపాలను ఉంచుతాం. ఇల్లంతా తీర్చిదిద్దడం ఎంత శ్రమ! వీటిని తెచ్చేసుకోండి. దియా స్టాండ్‌లుగా దొరకే వీటిల్లో దీపాలను వెలిగిస్తే చాలు. మరే అలంకరణ అవసరం లేకుండానే అందంగా కనిపిస్తాయి. బాగున్నాయి కదూ!















## ఆనందానికి.. తినేయండి

రోజంతా ఆనందంగా, ఉత్సాహంగా గడిపేయాలి. ఇంట్లోవాళ్లకీ సంతోషాన్ని పంచాలని కోరుకోని మహిళ ఉండదు. దానికి యోగా, థెరపీలంటూ ఎన్నెన్నో చేస్తాం కదా! కొన్ని రకాల ఆహార పదార్థాలూ ఆ మ్యాజిక్ చేస్తాయట. అందుకే..

**అరటి..** దీన్ని గుడ్ మూడ్ ఫుడ్ అంటారు. సంతోషం కలగడానికి కారణం సెరటోనిన్ అనే హార్మోన్. దీని విడుదలకు అవసరమైన బి6 విటమిన్ పుష్కలంగా ఉంటుంది. రోజులో శరీరానికి అవసరమయ్యే బి6 పరిమాణంలో 25 శాతం ఒక అరటి పండు నుంచే లభిస్తుందట. అందుకే రోజుకొకటైనా తినమంటారు పోషకాహార నిపుణులు. కొబ్బరి పాలలోనూ ఆందోళనను తగ్గించే పోషకాలుంటాయి. ఒత్తిడి, ఆందోళనగా అనిపించినప్పుడు ఓ చిన్న ముక్కను తిన్నా ఫలితం ఉంటుంది.

**డార్క్ చాక్లెట్..** కోపంగా ఉన్న అమ్మాయికి ఒక్క చాక్లెట్ ఇచ్చి చూడండి. దెబ్బకు అది మటుమాయం అయిపోతుంది. చాక్లెట్లకీ మనకీ అంత దోస్తీ. తీపి అనే కాదు కానీ నిజంగానే దీనిలో భావోద్వేగాలపై ప్రభావం చూపే పదార్థాలుంటాయి. ఇందులోని అమైనో యాసిడ్‌లు సెరటోనిన్ ఉత్పత్తికి సాయపడతాయి. థియోబ్రొమైన్ భావోద్వేగాల మీద ప్రభావం చూపుతుంది.

**కాఫీ..** ప్రపంచం మొత్తంలో దీన్ని ఇష్టపడే వారి సంఖ్య వంద కోట్లకుపైనే! ఏమాత్రం చిరాకు అనిపించినా వీళ్లంతా కాఫీ తాగడానికి ఇష్టపడతారట. రోజులో మూడు సార్లు మించకుండా తీసుకుంటే డిప్రెషన్‌కీ చెక్ పెట్టోచ్చని అధ్యయనాలు నిరూపిస్తున్నాయి.

**అవకాడో..** ఈ కాయంతా పోషకాలే. దీనిలోని కోలైన్ నాడీ వ్యవస్థపై ప్రభావం చూపి మనసును తేలిక పరుస్తుంది. దీన్లోని ఆరోగ్యకర కొవ్వులు మహిళల్లో ఆందోళనను తగ్గిస్తాయని ఓ



పరిశోధన చెబుతోంది. పెద్ద మొత్తంలో ఉండే విటమిన్ బి ఒత్తిడినీ తగ్గిస్తుంది.

**పులిసిన పదార్థాలు..** ఇడ్లీ, దోశ, పెరుగు, ఆవకాయ వంటి వాటిల్లో ఆరోగ్యకరమైన బ్యాక్టీరియా ఉంటుంది. జీర్ణ వ్యస్థ ఆరోగ్యానికీ తద్వారా మనసును తేలిక పరచడానికీ ఇవి సాయపడతాయట. ❑

## దంత సమస్యలకు..

నోటిని ఎంత శుభ్రంగా ఉంచుకున్నా సరే.. కొన్నిసార్లు వివిధ దంత సంబంధిత సమస్యలు తలెత్తుతుంటాయి. మరి, వీటిని తగ్గించుకోవాలంటే ఇంట్లో లభించే కొన్ని పదార్థలను ఉపయోగిస్తే సరి.



**ఉసిరి :** దీనిలో యాంటీ ఆక్సిడెంట్లు, విటమిన్ సి సమృద్ధిగా ఉంటాయి. ఇవి నోటిలోని హానికరక బ్యాక్టీరియా, ఇన్ఫెక్షన్లతో పోరాడి చిగుల్లను కాపాడతాయి. ఉసిరి సహజ క్లెన్సర్‌లా పనిచేసి నోటి దుర్వాసనను పోగొడుతుంది. కాబట్టి రోజూ ఓ ఉసిరిని తినేయండి. లేదా పావు చెంచి ఉసిరి పొడిని అకరప్పునీటిలో కలిపి తాగినా ఫలితం ఉంటుంది.

**వేపాకు...** వేపలో ఎన్నో ఔషధ గుణాలుంటాయి. దీనిలో ఉండే యాంటీ బ్యాక్టీరియాల్ గుణాలు చిగుళ్ల సమస్యలకు కారణమయ్యే బ్యాక్టీరియాను అంతమొందిస్తాయి.



అంతేకాదు.. దంతాలకు, చిగుల్లకు బలాన్ని, ఆరోగ్యాన్ని చేకూరుస్తాయి. కొన్ని చుక్కల వేపరసాన్ని మీ పళ్లు, చిగుళ్లపై మృదువుగా రాయాలి. కాసేపాగి గోరువెచ్చటి నీటితో కడిగేయాలి. ప్రతిరోజూ ఇలా చేయడం వల్ల దంతాలు ఆరోగ్యంగా ఉంటాయి.

**లవంగం...** ఇందులోని యాంటీ ఇన్‌ఫ్లమేటరీ, యాంటీ బ్యాక్టీరియల్ గుణాలు పంటి నొప్పిని తగ్గించి ఉపశమనం కలిగిస్తాయి. చిగుళ్ల సమస్యలు పెరగకుండా నియంత్రిస్తాయి. పావు చెంచా నువ్వుల నూనెలో కొన్ని చుక్కల లవంగం నూనె కలిపి, అందులో దూది ఉండను ముంచి పంటినొప్పి ఉన్న ప్రాంతంలో పెట్టాలి. బుగ్గన రెండు లవంగ మొగ్గలు పెట్టుకున్నా ఉపశమనం లభిస్తుంది.

**వంటసోడా....** దీనిలోని ఆల్కలైన్ సమ్మేళనాలు నోటిలో ఎక్కువైన ఆమ్లాలను పీల్చుకుంటాయి. దంత క్షయానికి, చిగుళ్ల సమస్యలకు



కారణమయ్యే ఆమ్లాలను వంటసోడాలోని ఆల్కలైన్ సమ్మేళనాలు నియంత్రిస్తాయి. దాంతో నోటిలో ఆమ్లాల తీవ్రత తగ్గుతుంది. అయితే ఇది తరచూ వాడడం వల్ల పంటి ఎనామిల్‌కు హాని జరగొచ్చని మరకూడదు. ఇలాంటి చిట్కాలు ఒకట్రెండు రోజులు ప్రయత్నించి చూడొచ్చు. అప్పటికీ తగ్గకపోతే దంత వైద్యుల్ని సంప్రదించడం మంచిది. ❑

## చేనేత చిత్ర రూపం బెనారస్



చీరల గురించి చెప్పాలంటే వాటిలో ముందుగా గుర్తొచ్చేవి పట్టు చీరలే. పట్టు చీరల్లోనూ బాగా పేరుగాంచిన బెనారస్, కంచి, ధర్మవరం చీరలంటే మహిళలకు చాలా ఇష్టం.

అందులోనూ బెనారస్ చీరలు ఎక్కడో ఉత్తరప్రదేశ్‌లోని వారణాసిలో పుట్టిన ఈ చీర దేశవ్యాప్తంగా మాత్రమే కాదు ప్రపం చంలో చాలా మంది మనసులను దోచేసుకుంది.

మనదేశంలో అద్భుతమైన చేనేత కళకు చిత్ర రూపం ఈ బెనారసీ చీరలు. ప్రస్తుతం వస్తున్న బెనారసీ చీరలు ఇండో మొఘల్ సంస్కృతుల సంగమంగా తయారైన చీరలే. పురాతన కాలం నుండి కొనసాగుతున్న ఈ కళ అద్భుతమైన జరీ వర్క్‌తో పాటు



అటు సంప్రదాయాన్ని, ఇటు ఆధునికతను చాటే డిజైన్లతో ఈ చీరలు సిద్ధమవుతున్నాయి. ❑



## టి20 ప్రపంచకప్‌లో పాక్‌పై టీమిండియా

# సూపర్ విక్టరీ

### నాలుగు వికెట్ల తేడాతో దాయాది జట్టు ఓటమి

**మెల్‌బోర్న్:** నరాలు తెగే ఉత్కంఠతో సాగిన భారత్ పాకిస్తాన్ మెల్‌బోర్న్ మ్యాచ్‌లో చివరకు టీమిండియా సూపర్ విక్టరీసాధించింది. హోరాహోరీగా సాగిన ఈపోరులో 160 పరుగుల లక్ష్యాన్ని 20 ఓవర్లలోనే అందుకుంది. నాలుగు వికెట్ల తేడాతో విజయం నమోదుచేసింది. అయితే మ్యాచ్ చివరి ఓవర్‌లో హై ఓల్టేజి డ్రామా నడిచింది. కానీ చివరికి కోహ్లీ మెరుపులతో టీమిండియా విజయం అందుకుంది. విరాట్‌కోహ్లీ 53 బంతుల్లో 82 పరుగులుచేసి నాటౌట్‌గా నిలిచాడు. ఆరుఫోర్లు నాలుగు సిక్సర్లు ఉన్నాయి. సూపర్‌ఇన్నింగ్స్ ఆడి విక్టరీలో కీలకం అయ్యాడు. హార్ధిక్ పాండ్యా 37 బంతుల్లో 40 పరుగులుచేసాడు. పాక్‌బౌలర్లు నవాజ్, రౌవూఫ్ చెరో రెండు వికెట్లు తీసారు. టీమిండియా టాపార్డర్‌బ్యాటర్లు చేతులెత్తేసినాకోహ్లీ హార్ధిక్ తమ పార్టనర్‌షిప్‌తో టీమిండియా ఇన్నింగ్స్ చక్కదిద్దారు. తర్వాత చివరిలో కోహ్లీ తన విశ్వరూపం చూపించాడు. చివరి ఓవర్లలో పరుగులు వరద పారించాడు. ఇక మ్యాచ్ గెలిపించిన కోహ్లీని కెప్టెన్ రోహిత్ భుజాలపైకి ఎత్తుకుని సంతోషంతో గిరగిరాతిప్పేసాడు. మిగతా సహచర ప్లేయర్లు కూడా కోహ్లీని అభినందించారు. 160పరుగుల లక్ష్యంతో బరిలోకి దిగిన టీమిండియాకు ఆదిలోనేషాకులు తగిలాయి. ఏడుపరుగులవద్ద కెఎల్‌రాహుల్ నాలుగు పరుగులకే పెవిలియన్‌చేరాడు. పాక్‌యంగ్‌పేసర్ నసీమ్‌షా, రాహుల్‌ని క్లీన్‌బౌల్డ్‌చేసాడు. తర్వాతకాసేపటికే కెప్టెన్ రోహిత్‌శర్మ నాలుగుపరుగులు చేసి హ్యారిస్ రవూఫ్ బౌలింగ్‌లో ఔట్ అయ్యాడు. దీనంతో పది పరుగులకే రెండు కీలక వికెట్లు టీమిండియా చేజార్చుకుంది. తర్వాత రెండు బౌండరీలతో టచ్‌లోకనిపించినా సూర్యకుమార్‌యాదవ్ 15పరుగులుచేసి రవూఫ్ బౌలింగ్‌లో మహ్మద్‌రిజ్వాన్‌కి కాచౌట్ అయ్యాడు. దీనితో 26 పరుగులకే మూడు వికెట్లు నష్టపోయి కష్టాల్లో పడింది. ఇక పాక్ బౌలర్లు కూడా కట్టుదిట్టంగా బౌలింగ్ వేయడంతో టీమిండియా పవర్‌ప్లే ఆరు ఓవర్లలో మూడు వికెట్లు కోల్పోయి కేవలం 31 పరుగులుమాత్రమేచేసింది. ఆ తర్వాత అక్షర్‌పటేల్‌కూడా రనౌట్ కావడంతో 31 పరుగులకే నాలుగు వికెట్లు నష్టపోయింది. ఇక కష్టాల్లోపడిన టీమిండియా ఇన్నింగ్స్‌ను విరాట్‌కోహ్లీ హార్ధిక్ పాండ్యాలు ఆదుకున్నారు. మొదట్లో ఓనాలుగు ఓవర్లు ఈ ఇద్దరూ మరో వికెట్‌పడకుండా జాగ్రత్తపడ్డారు. ఆ తర్వాత వీలుచిక్కినపుడల్లా బౌండరీలు బాదేసారు. ఈ క్రమంలో ఇద్దరూ ఐదో వికెట్‌కు 50 పరుగులు భాగస్వామ్యంతెచ్చారు. టీమిండియా 15 ఓవర్లకు నాలుగు వికెట్లు నష్టపోయి 100 పరుగులుచేసింది. దీనితో చివరి ఐదు వోర్లలో టీమిండియాకు 60 పరుగులు అవసరం అయ్యాయి. అయితే 16,17 ఓవర్లు పాక్ కట్టుదిట్టంగా బౌలింగ్ వేయడంతో చివరి మూడు ఓవర్లలో 48 పరుగులు అవసరం అయ్యాయి. షాహీన్‌షా వేసిన 18వ ఓవర్‌లో మొదటి బంతికే ఫోర్‌కొట్టేసిన కోహ్లీ అర్ధసెంచరీపూర్తిచేసాడు. షాహీన్‌షా 18వ ఓవర్ 17 పరుగులురావడంతో చివరి రెండు ఓవర్లలో టీమిండియాకు 31పరుగులు అవసరం అయ్యాయి. హారిస్ రౌవూఫ్ వేసిన 19వ ఓవర్‌లో కోహ్లీరెండు సిక్సర్లు బాదడంతో చివరిఓవర్‌లో 16 పరుగులు అవసరం అయ్యాయి. మహ్మద్ నవాజ్‌వేసిన చివరి ఓవర్ మొదటి బంతికి హార్ధిక్ ఔట్ అయ్యాడు. హార్ధిక్ 37 బంతుల్లో 40 పరుగులుచేసాడు. అయితే తర్వాత సిక్సర్ బాదడంతో టీమిండియా స్కోరు రెండు బంతుల్లో రెండుపరుగులకు చేరింది. రెండుపరుగులుచేయాల్సిన సమయంలో దినేశ్ కార్తీక్‌ఔటవడంతో చివరి బంతికి రెండుపరుగులు అవసరం అయ్యాయి. నవాజ్‌వైడ్‌వేయడంతో స్కోరు టై అయింది. ఇక అశ్విన్ చివరి బంతికి ఫోర్‌కొట్టడంతో టీమిండియా విజయం సొంతంచేసుకుంది. అంతకుముందు టాస్ ఓడి మొదట బ్యాటింగ్‌చేసిన పాకిస్థాన్ 20 ఓవర్లలో ఎనిమిది వికెట్ల నష్టానికి 159 పరుగులుచేసింది. తొలిసారి టి20 ప్రపంచకప్ ఆడుతున్న అర్షదీప్‌సింగ్ తాను విసిరిన తొలి బంతికే పాక్‌కెప్టెన్ బాబర్ ఆజమ్‌ను గోల్డెన్‌డక్‌గా పెవిలియన్‌కు పంపించాడు. మరుసటి ఓవర్‌చివరి బంతికి రిజ్వాన్ నాలుగుపరుగులతోనే ఔట్‌చేసాడు. దీనితో 15 పరుగులకే రెండు వికెట్లు నష్టపోయిన పాక్ కష్టాల్లోపడింది ఈ దశలో షాన్‌మసూద్ 42 బంతుల్లో 52 పరుగులుచేసి నాటౌట్‌గా నిలిచాడు. ఇఫ్తికార్ అహ్మద్ 34 బంతుల్లో 51పరుగులుచేసి పాక్‌ను ఆదుకున్నారు. ఇద్దరూ కలిసిమూడో వికెట్‌కు 76 పరుగులుజోడించారు. అక్షర్‌పటేల్‌ను లక్ష్యంగాచేసుకున్న ఇఫ్తికార్ ఒకే ఓవర్‌లో మూడు సిక్స్‌లు బాదాడు. కానీ షమీ ఆతడిని ఎల్బీగా పెవిలియన్‌చేర్చాడు. హార్ధిక్ పాండ్య వరుస ఓవర్లలో మూడు వికెట్లు తీసాడు. వికెట్లు పడుతున్నప్పటికీ పాక్ బ్యాట్స్‌మాన్ దూకుడుగా ఆడారు. తొలిపది ఓవర్లలో రెండు వికెట్లనష్టానికి 60 పరుగులుచేసిన పాక్ మిగిలిన పది ఓవర్లలో ఆరు వికెట్లునష్టపోయినా 99 పరుగులుచేసింది.



## కోహ్లీ, పాండ్యాలే మ్యాచ్‌ను శాసించారు..

### ఓటమిపై పాకిస్థాన్ కెప్టెన్ బాబర్ ఆజమ్

**మెల్‌బోర్న్:** టి20 ప్రపంచకప్ 2022లో భారత్‌తో గెలిచేమ్యాచ్‌ను చేజార్చుకున్నామని పాక్ కెప్టెన్ బాబర్ అజమ్ అన్నాడు. విరాట్‌కోహ్లీ హార్ధిక్ పాండ్యా అద్భుత బ్యాటింగ్‌తో తమ పతనం శాసించారని తెలిపాడు. ఆదివారం చివరి బంతివరకూ ఉత్కంఠగా సాగిన మ్యాచ్‌లో టీమిండియా నాలుగువికెట్లతో గెలిచింది. ఓటమిపై స్పందించిన బాబర్ ఆజమ్ విరాట్‌కోహ్లీ, పాండ్యాజోడీని విడదీయకపోవడమే తమ ఓటమికి కారణం అయిందన్నాడు. ఈ జోడీని విడదీసేందుకే స్పిన్నర్ షాదాబ్‌ఖాన్‌ను చివరివరకూ ఆపాల్సి వచ్చిందని అన్నాడు. తన నిర్ణయంలో తప్పులేదన్నాడు. మా బౌలర్లు అద్భుతంగా స్పందించారు. క్రెడిట్ అంతా కోహ్లీ, హార్ధిక్ పాండ్యాలదే. అసాధారణమైన బ్యాటింగ్‌తో మా ఓటమిని శాసించారు. కొత్త బంతితో బ్యాటింగ్ అంత సులువుకాదని, మేం కూడా 10ఓవర్ల తర్వాతనే భాగస్వామ్యాలు అందుకున్నామని విజయానికి మంచి ఛాన్స్ వచ్చిందని, ప్రణాళికలకు తగ్గట్లు ఆడామని, కానీ కోహ్లీ ఒంటిచేత్తో మ్యాచ్‌ను మానుంచి లాగేసుకున్నాడన్నాడు. మిడిల్ ఓవర్లలో వికెట్ తీయాలనే స్పిన్నర్ షాదాబ్‌ను చివరి ఓవర్‌వరకూ ఆపానని, ఈమ్యాచ్‌లో ఓడినా చాలా సానుకూల అంశాలు లభించాయన్నాడు. ఇఫ్తికర్, షాహీన్‌లు అద్భుతంగా ఆడారన్నాడు.

## ఐర్లాండ్‌పై శ్రీలంక గెలుపు

**హోబర్ట్:** పసికూనగా టి20లో ప్రవేశించిన ఐర్లాండ్‌ను శ్రీలంకజట్టు చిత్తుగా ఓడించి తొమ్మిది వికెట్ల తేడాతో గెలిచింది. గ్రూప్‌వన్‌లో ఉన్న ఈ జట్లు ఆదివారం తలపడ్డాయి. మొదట బ్యాటింగ్‌చేసిన ఐర్లాండ్ నిర్ణీత 20 ఓవర్లలో ఎనిమిది వికెట్లు కోల్పోయి 128 పరుగులు మాత్రమేచేసింది. ఓపెనర్ స్టిర్లింగ్ 34, హారీ టెక్టార్ 45 పరుగులతో ఆకట్టుకున్నారు. శ్రీలంక బౌలర్లు సమిష్టిగా రాణించి మరే ఇతర బ్యాటర్‌ను రాణించకుండా కట్టడిచేసారు. తీక్షణ, హసరంగ ఫామ్‌ను కొనసాగిస్తూ తలో రెండు వికెట్లుతీసారు. ఫెర్నాండో, లాహిరుకుమార, కరుణరత్నే, ధనుంజయ డిసిల్వా ఒక్కో వికెట్ తీసారు. ఆపై లంక బ్యాటర్లు స్వల్పలక్ష్యం అలవోకగా ఛేదించారు. కేవలం ఒకే వికెట్ నష్టపోయి 15 ఓవర్లలో పనిపూర్తిచేసారు. డిసిల్వా 31 పరుగులుచేసి ఔట్‌కాగా చరిత్ అసలంక 31 పరుగులు, తోడుగా కుశాల్‌మెండిస్ 68 దంచికొట్టాడు. సిక్స్‌తో మెండిస్ ఇన్నింగ్స్‌ను ముగించడం విశేసం. శ్రీలంక తన తర్వాతి మ్యాచ్‌లో ఆతిథ్యజట్టు ఆస్ట్రేలియాను ఢీకొట్టనుంది.

# విరాట్‌కోహ్లీ విశ్వరూపం

### 82 పరుగులతో జట్టును ఆదుకున్న మాజీ కెప్టెన్



**మెల్‌బోర్న్:** ఓటమి తప్పదనుకున్నటి20 ప్రపంచకప్ మ్యాచ్‌లో భారత్ 4 వికెట్ల తేడాతో అద్భుత విజయం నమోదుచేయడం వెనుక మాజీ కెప్టెన్ విరాట్‌కోహ్లీ పాత్ర కీలకంగా మారింది. కోహ్లీ క్రీజులో కుదురుకుని క్రమేపీ చెలరేగి తన విశ్వరూపం చూపించాడు. 53 బంతుల్లో 82 పరుగులు చేసి నాటౌట్‌గా నిలిచాడు. ఆతని అద్భుత పోరాటానికి హార్ధిక్ పాండ్య 40 పరుగులుచేసి సహకరించాడు. దీనితో భారత్ థ్రిల్లింగ్ విక్టరీని అందుకుంది. ఒకదశలో భారత్11 ఓవర్లలోకేవలం 54పరుగులుమాత్రమే చేసింది. కానీ కోహ్లీ, పాండ్యాల పవర్ హిట్టింగ్‌తో చివరి 9 ఓవర్లలో 106 పరుగులుచేసి చిరస్మరణీయ విజయం సాధించింది. ఈదశలోనే కోహ్లీ పాండ్యాలు జాగ్రత్తగా ఆడారు. 11 ఓవర్లలో నాలుగు వికెట్లనష్టానికి 54పరుగులే ఉన్న తరుణంలో నెట్‌రన్ రేట్‌పెరుగుతుండటంతో కోహ్లీ, హార్ధిక్‌లు దూకుడుపెంచారు. నవాజ్ బౌలింగ్‌లో పాండ్య రెండుసిక్స్‌లు, కోహ్లీ ఒక సిక్స్ బాదాడు. దీనితో స్కోరుబోర్డు ముందుకు కదిలింది. 19వ ఓవర్‌లో హారిస్‌రౌవూఫ్ తొలి నాలుగు బంతులకు మూడు పరుగులు మాత్రమే ఇస్తే చివరి రెండు బంతులను కోహ్లీ సిక్స్‌లుగా మార్చాడు. దీనితో చివరి ఓవర్‌లో భారత్ విజయానికి 16 పరుగులు అవసరం అయ్యాయి. ఇక చివరి ఓవర్ అంతా సస్పెన్స్‌గా మారింది. చివరి ఓవర్ తొలిబంతికే పాండ్యా ఔట్ అయ్యాడు. దీనితో క్రీజ్‌లోకి వచ్చిన దినేశ్ కార్తీక్ సింగిల్‌తీయడంతో భారత్ విజయానికి 4 బంతుల్లో 15పరుగులు కావాల్సివచ్చింది. తర్వాతి బంతికి రెండుపరుగులే వచ్చాయి. మరోబంతికి కోహ్లీ సిక్స్ బాదగా బంతి ఎత్తుగా రావడంతో అంపైర్‌నోబాల్ ఇచ్చాడు. దీనితో చివరిమూడు బంతుల్లో భారత్ విజయానికి ఆరుపరుగులు అవసరం అయ్యాయి. తర్వాతి బంతినినవాజ్‌వైడ్‌వేసాడు. కోహ్లీని నవాజ్ బౌల్డ్‌చేద్దామనుకున్నా అది ఫ్రీ హిట్‌కాడంతో కోహ్లీ, డీకేలు మూడుపరుగులుతీసారు. చివరి రెండుబంతులకుభారత్ విజయానికి రెండు పరుగులు అవసరం అయ్యాయి. దినేష్ కార్తీక్ స్టంపౌట్‌గా వెనుదిరిగాడు. చివరిబంతికి రెండుపరుగులు అవసరమవుతుంటే క్రీజ్‌లోకి వచ్చిన అశ్విన్‌కు నవాజ్ వైడ్‌వేసాడు. చివరిబంతికి అశ్విన్ సింగిల్‌తీయడంతో ఓటమి తప్పదనుకున్న మ్యాచ్‌లో భారత్‌థ్రిల్లింగ్ విక్టరీ నమోదుచేసింది.

రోహిత్ ఇప్పటివరకూ టి20ల్లో 3741 పరుగులుచేస్తే విరాట్‌కోహ్లీ 110 ఇన్నింగ్స్‌లోనే 3794 పరుగులుచేసి టి20ల్లో టాప్‌రన్‌స్కోరర్‌గా నిలిచాడు. ఈ జాబితాలో విరాట్ తర్వాతరోహిత్ ఆ తర్వాత మార్టిన్ గప్టిల్ బాబర్ ఆజామ్‌లున్నారు. అలాగే ఈమ్యాచ్‌లో 43 బంతుల్లో అర్ధసెంచరీపూర్తిచేసిన కోహ్లీ 24 ఐసిసి టోర్నీల్లో అత్యధికఅర్ధసెంచరీలునమోదుచేసిన ఆటగాడిగా సచిన్‌రికార్డును అధిగమించాడు.

## జాతీయ గీతంతో రోహిత్ ఉద్వేగం



**మెల్‌బోర్న్:** దాయాది దేశంతోమ్యాచ్ అందులోనూ ప్రపంచ పోరు. ఆదివారం ఆస్ట్రేలియాలోనిమెల్‌బోర్న్ క్రికెట్‌మైదానం మొత్తం ఉద్విగ్నక్షణాలకు లోనయింది. రెండుదేశాలక్రికెట్ అభిమానులకు ఎంతోకీలకమైన టోర్నీ టీమిండియా కెప్టెన్‌ను భావోద్వేగానికి గురిచేసింది పాకిస్థాన్‌తో మ్యాచ్ సందర్భంగా భారత జాతీయ గీతాన్ని ఆలపిస్తున్న సమయంలో రోహిత్‌శర్మ తన్మయత్వంతో ఉప్పొంగిపోయాడు. జనగణమణ ముగించిన అనంతరం గుండెల నిండా ఊపిరితీసుకున్నాడు. ఈసమయంలో ఆతడి కళ్లు చెమర్చడం కనిపించింది. ఈ విడియో అభిమానులనుసైతం కదిలించింది. ఈ భావోద్వేగాలు స్వచ్ఛమైనవని ఐసిసి ఈ విడియో ఇన్‌స్టాగ్రామ్‌లో పోస్టుచేసింది.

## క్రెడిట్ కార్డు బిల్లుపై

# ఆర్‌బిఐ రూల్స్!

**న్యూఢిల్లీ, అక్టోబరు 23:** వేతన జీవులతో పాటు చాలా మంది నేటి రోజుల్లో క్రెడిట్ కార్డు వాడడం సర్వసాధారణమైంది. ఆర్థిక అవసరాలు తీర్చుకోవడానికి అత్యవసర సమయాల్లో క్రెడిట్ కార్డు కొంతమందికి ఎంతో ఉపయోగపడుతుంది. అయితే క్రెడిట్ కార్డు ఉంది కదా అని అవసరం లేకపోయినా మనకున్న లిమిట్ ఉపయోగించు కుంటే, నెల అయ్యే సరికి వాయిదా కట్టే సమయంలో ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొంటూ ఉంటారు కొంతమంది. నెలసరి వాయిదాలు సక్రమంగా చెల్లించకపోతే సదరు బ్యాంకులు లేదా సంస్థలు జరిమానా విధిస్తారు. కొన్ని సందర్భాల్లో భారీ పెనాల్టీలు చూసి అవి చెల్లించ లేక క్రెడిట్ కార్డు వినియోగదారులు ఇబ్బందులు పడుతుంటారు. ఒక్కోసారి కట్టేందుకు



డబ్బులు న్నా క్రెడిట్ కార్డు బిల్లు కట్టాల్సిన తేదీని మర్చి పోతుంటారు. దాని వల్ల కూడా వారి క్రెడిట్ స్కోర్ దెబ్బతినంతో పాటు, జరిమానాలు కట్టాల్సి ఉంటుంది. ఒకవేళ ఎవరైనా క్రెడిట్ కార్డు బిల్లు నిర్ణీత గడువులో కట్టడం మర్చిపోతే జరిమానాలు ఎలా ఉంటాయి. రిజర్వ్ బ్యాంకు నిబంధనలు ఇలా ఉన్నాయి. నెలాఖరులో నగదు కొరత ఏర్పడడం, ఏదైనా అత్యవసర పరిస్థితుల కారణంగా లేదా బిల్లు కట్టే తేదీ మర్చిపోవడం వంటి వాటి వల్ల సకాలంలో క్రెడిట్ కార్డు వాయిదాలు చెల్లించలేక పోతారు. రిజర్వ్ బ్యాంకు నిబంధనల ప్రకారం వాయిదా చెల్లించడం మూడు రోజుల కంటే ఆలస్యమైతేనే సదరు బ్యాంకులు లేదా సంస్థలు ఆలస్య రుసుమును విధిస్తాయి. క్రెడిట్ కార్డు స్టేట్‌మెంట్‌లో పేర్కొన్న విధంగా, చెల్లింపు గడువు దాటినతర్వాత నుంచి మాత్రమే అపరాధ రుసుము విధించా లని రిజర్వ్ బ్యాంకు నిబంధనలు చెబుతు న్నాయి. అయితే చాలా మందిలో ఓ అనుమానం ఉంటుంది. క్రెడిట్ కార్డుకు సంబంధిం చిన వాయిదా ఏదైనా ఒక నెల కట్టకపోతే మనం తీసుకున్న రుణం మొత్తానికి ఫెనాల్టీ పడుతుందా అని, రిజర్వ్ బ్యాంకు నిబంధనల ప్రకారం క్రెడిట్ కార్డు వినియోగదారుడు ఆనెలలో కట్టాల్సిన వాయిదామొత్తం ఎంతఅయితే ఉంటుందో దానికి మాత్రమే అపరాధ రుసుము లేదా లేట్ ఫీజు విధించాల్సి ఉంటుంది. రిజర్వ్ బ్యాంకు మార్గదర్శకాల ప్రకారం నిబంధనలు పాటించే బ్యాంకులు, సంస్థలు ఓ వ్యక్తి చెల్లించకపోయిన నెలవాయిదా మొత్తంమీద మాత్రమే అపరాధ రుసుమును విధిస్తాయి.లేట్‌ఫీజు విషయంలోనూ కొన్నినిబంధనలు ఉన్నాయి. క్రెడిట్ కార్డు జారీచేసిన సమయంలోనే వాయిదా కట్ట డంలో విఫలమైతేఎంత ఆలస్య రుసుము విధిస్తార నేది స్పష్టం చేస్తారు.




## పోస్టాఫీస్ నుంచి ప్రమాద బీమా పాలసీ

**ముంబై, అక్టోబరు 23:** ప్రస్తుత రోజుల్లో ప్రతి ఒక్కరికీ బీమా పాలసీ అనేది చాలా అవసరం. ఇప్పుడున్న పరిస్థితుల్లో ఎంత జాగ్రత్తగా వెళ్లినా, ఏదో ఒక రూపంలో ప్రమాదం బారినపడుతూనే ఉన్నారు. మరి కొంత మంది అయితే రోడ్ యాక్సిడెంట్‌లో ఏకంగా ప్రాణాలే కోల్పోతున్నారు. అయితే ఒక వ్యక్తి ఉద్యోగం చేస్తున్నాడంటే అతనిపైనే ఆ కుటుంబం మొత్తం ఆధారపడి ఉంటుం ది. అలాంటి వ్యక్తే ప్రాణాలు కోల్పో తే, ఆ ఇంటి సభ్యుల పరిస్థితి ఏంటి? అందుకోసమే, మనం పోయినా మన అనుకునే వారికి భరోసానివ్వడానికి తప్పనిసరిగా ప్రమాద బీమా చేయించు కోవాలి. ఈ క్రమంలో తపాలా శాఖ కొత్త పథకానికి శ్రీకారం చుట్టింది. టాటా ఏఐజి తో కలిసి తమ కస్టమర్ల కోసం ప్రమాద బీమా పాలసీని తీసుకొచ్చింది. తపాల శాఖ తీసుకొచ్చిన ఈ ప్రమాద బీమాలో కస్టమర్ యేడాదికి రూ.399లు చెల్లించాలి. దీంతో రూ.10లక్షల వరకు ప్రమాద బీమా సౌక ర్యాన్ని కల్పిస్తుంది. అయితే కస్టమర్ రోడ్డు ప్రమాదంలో మరణించినా, అంగ వైకల్యం, పక్షవాతం వచ్చినా రూ.10 లక్షల వరకు చెల్లిస్తారు. ఒకవేళ కస్టమర్ ప్రమాదం బారినపడి ఆసుపత్రిలో చేరితో ఐపిడి ద్వారా రూ.60వేలు అందించి మిగతాది క్లెయిమ్ చేస్తారు. ఔట్ పేషెంట్‌కు రూ.30 వేల చెల్లించి మిగతాది క్లెయిమ్ చేస్తారు. చాలా మంది తల్లిదండ్రులు తమ పిల్లలను ఉన్నత చదువులు చదివించాలని ఆశపడుతుంటారు. అయితే పిల్లల చదువుకునే సమయంలో అత్యవసర సమయంలో ఫీజు చెల్లించాల్సి వచ్చినా దిగులు పడాల్సిన అవసరం లేదు. ఎందుకంటే ఈ బీమా పాలసీ తమ పాలసీదారునికి అదనపు ప్రయోజనాలను కూడా కల్పిస్తుంది. విద్యా ప్రయో జనం కింద గరిష్టంగా ఇద్దరు పిల్లలకు రుసు ములో 10శాతం అంటే లక్ష రూపాయల వరకు నగదు అంది స్తుంది.

## రూ.75 వేల కోట్లకు చేరుకున్న సెక్యూరిటైజేషన్



**ముంబై, అక్టోబరు 23:** సెక్యూరిటైజేషన్ పరిమాణం ప్రస్తుత ఆర్థికసంవత్సరం తొలి ఆరు నెలల కాలంలో 48శాతం పెరిగి రూ.75 వేల కోట్లకు చేరుకున్నట్లు క్రిసిల్ రేటింగ్స్ తెలి పింది. ఇన్వెస్టర్లు రిటైల్ రుణాల పట్ల నమ్మకం చూపించడం ఈ వృద్ధికి కారణమని పేర్కొంది. సెక్యూరిటైజేషన్ అంటే ఒక రుణదాత ఒక రుణంపై భవిష్యత్తులో తనకు వసూలు కావాల్సిన మొత్తాలను కొంత తక్కువకు వేరే రుణదాతకు విక్రయించడం. క్రితం ఆర్థిక సంవత్సరం తొలి ఆరు నెలల కాలంలో కరోనా రెండు విడత వల్ల సెక్యూరిటైజేషన్ మార్కెట్ ప్రతికూలతలను చూసినట్లు క్రిసిల్ నివేదిక తెలిపింది. అయితే ఇన్వెస్టర్లు తాజా పెట్టుబడులకు కొంత వెనకాడడం వల్ల కొన్ని డీల్స్ ప్రస్తుత ఆర్థిక సంవత్సరం తొలి అర్ధభాగంలో పూర్తికాలేదని వెల్లడించింది. మార్ట్‌గేజ్ ఆధారిత సెక్యూరిటైజేషన్ రుణాలు అతిపెద్ద వాటా కలిగి ఉన్నాయి. మార్కెట్ పరిమాణంలో 49శాతంగా ఉన్నాయి. దీని తర్వాత వాణిజ్య వాహన రుణాలు 30 శాతం, సూక్ష్మ రుణాల వాటా 13శాతం చొప్పున ఉంది. మార్ట్‌గేజ్, బంగారం సూక్ష్మ రుణాలవాటా కలిపి 62శాతంగాఉంది. పాస్‌త్రూ సర్టిఫికెట్ల వాటా యేడాది క్రితం ఇదేకాలంలో ఉన్న 44 శాతం నుంచి 38 శాతానికి తగ్గింది.

## హైబ్రిడ్ వర్క్ మోడల్‌కే 70% కంపెనీల మొగ్గు

**న్యూఢిల్లీ, అక్టోబరు 23:** కరోనా మహమ్మారి తర్వాత చాలా వరకు కంపెనీల పని విధా నంలో అనేక మార్పులు వచ్చాయి. ముఖ్యంగా వర్క్ ఫ్రమ్ హోం విధానంలో అనేక సవాళ్లు ఎదురైన తర్వాత ప్రస్తుతం భారత్‌లోని చాలా కంపెనీలు హైబ్రిడ్ మోడల్‌కు అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నాయని ఓ సర్వేలో తేలింది. దేశంలోని మొత్తం 700 కంపెనీల నుంచి సేకరించిన వివరాల ప్రకారం, ఈయేడాది జనవరిలో 47శాతం కంపెనీలు హైబ్రిడ్ వర్క్ మోడల్‌ను కొనసాగి స్తుండగా, ఆగస్టు నాటికి ఇది 70శాతానికి పెరిగింది. మరోవైపు జనవరిలో 38శాతంతో పోలిస్తే ఆగస్టు నాటికి 9శాతం కంపెనీలు మాత్రమే రిమోట్ విధానంలో పనిచేస్తున్నాయి. ప్రముఖ హెచ్‌ఆర్ సొల్యూషన్స్ కంపెనీ అయాన్ నిర్వహించిన ఈ సర్వేలో, ఇటీవల క్రమంగా ఉద్యోగులు తిరిగి ఆఫీసులకు వెళ్లే అవకాశాలు పెరుగుతున్నాయని తేలింది. ఇదే సమయంలో రానున్న నెలల్లో వర్క్ ఫ్రమ్ ఆఫీస్ విధానాన్ని కంపెనీలు ప్రకటించడంతో పరిశ్రమలో అట్రిషన్ రేటు పెరుగుతోందని సర్వేలో బయటపడింది. అలాగే వర్క్ ఫ్రమ్ ఆఫీస్ ప్రకటించిన కంపెనీల అట్రిషన్ రేటు ఆగస్టులో 29శాతంగా ఉందిన అయాన్ నివేదిక పేర్కొంది. పెప్సికో, ఆర్‌పిజి గ్రూప్, మెర్సిడెస్ బెంజ్ ఇండియా, టెక్ మహీంద్రా, మారుతి సుజుకి సహా పలు కంపెనీలు పని విధానాన్ని ఫ్లెక్సిబుల్‌గా ఉండేలా కొనసాగిస్తున్నాయి. ఉద్యోగులకు ఇంటి నుంచి పనిచేసే అవకాశం ఉన్నప్పటికీ, చాలా మంది మార్పు కోసం తిరిగి ఆఫీసులకు రావాలని కోరుకుంటున్నారని పెప్సికో ఇండియా పేర్కొంది.




Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.: No.HSD/337/21-22 **Air Surcharge:** Delhi : 40 Ps.